20-04Pg1exHMNWJQEBPRCKLT.qxd:20-04Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 10:00 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 16 వెల: 8.00



20-04pg2exHMNWJQEBPRCKLT.qxd:20-04pg2exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 9:58 AM Page 1





20-04Pg3exHMNWJQEBPRCKLT.qxd:20-04Pg3exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 9:07 AM Page 1

JEE MAIN 2025లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు 31 ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha Digital

JEE MAIN 2025లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు 95 ర్యాంకులు

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 16 వెల: 8.00




20-4pg6exHMNWJQE.qxd:20-4pg6exHMNWJQE.qxd 1/1/02 8:35 AM Page 1





వైకాంగ్రెస్ పార్టీ బీసీ సదస్సులో జ్యోతిరావు పూలే,రాజశేఖరరెడ్డి విగ్రహాలకు అంజలి ఘటిస్తున్న ఆ పార్టీ నేతలు

# సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన పార్టీ వైఎస్సార్సీ

## రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి,

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన ఏకైక పార్టీ వైయస్ఆర్‌సీపీ అని ఆ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త(కోఆర్డినేటర్) సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.వైయస్ఆర్‌సీపీ బిసి విభాగం కీలక సమావేశం పార్టీ కేంద్రకార్యాలయంలో శనివారం జరిగింది.ఈ సభలో పార్టీ బీసీ నేతలతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే.వైఎస్ రాజశేఖరరెడ్డికి పూలమాలలు వేసి నివాళిని అర్పించారు సజ్జల రామకృష్ణారెడ్డి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సమన్యాయం అందించి ప్రగతికి బాటలు వేయాలని అన్ని రాజకీయ పార్టీలు చెబుతాయి, కానీ మాటల్లో కాదు చేతల్లో చూపించింది ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమే. ఇది ప్రజలకు కూడా తెలుసు. ఐదేళ్ళలో వైఎస్సార్‌సీపీ వారు ఎవరైనా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా వైయస్ జగన్ గారు పాలించారు. సామాజిక న్యాయం విషయంలో అతి పెద్ద ముందడుగు వేశాం. తండ్రి వైఎస్సార్ ఆశయాలను సాధించేందుకు అగ్నిపరిక్షలన్నీ ఎదుర్కొని జగన్ తను నమ్మిన సామాజిక న్యాయం కోసం కృషి చేశారు. సమాజంలో అణగారిన వర్గాలు ఏ మేరకు వాటా ఉంటే అన్ని చోట్లా నిర్ణయాధికారం వారికి దక్కుతుందో ఆలోచించి వారికి ఆమేరకు అవకాశం కల్పించారు. చంద్రబాబుది అవకాశవాద రాజకీయం, అధికారంలోకి రాగానే దోచుకోవడం. చంద్రబాబు ఈ సారి గతంలోలాగా కూడా చెప్పడం లేదు, ఓపెన్ గానే నేను చేయనంటున్నాడు, బరితెగించి మాట్లాడుతున్నాడు. జగన్ ాంక్షేమం విషయంలో చెప్పనివి కూడా చేసి ఆ తర్వాత ప్రజల వద్దకు వెళ్ళారు. పేదల గుండెల్లో మనం సంపాదించుకున్న స్థిరమైన స్థానం చెక్కు చెదరలేదు. చంద్రబాబు ఈ పదినెలల పాలన చూసి జనానికి అర్ధమవుతుంది. చంద్రబాబు దుర్మార్గపు పాలనను మనం ప్రజల్లోకి తీసుకెళదాం. మనం ప్రజల పక్షాన ఉన్నామనే విషయం కూడా వారికి తెలియజేద్దాం. మనం వ్యవస్థాగతంగా బలోపేతం అవుదాం, మన బీసీలంతా ఒక్కటై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. కూటమి ప్రభుత్వ అరాచకాలను ఎదిరించాల్సిన సమయం వచ్చింది. విశాఖ మేయర్ గా ఒక బీసీ మహిళను జగన్ నియమిస్తే ఆమె పదవీ కాలం ముగియకముందే అక్రమంగా దింపేశారు. పూలే ఆశయాలను జగనన్న కొనసాగించారని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళదాం. బీసీలు అత్యంత బలమైన వర్గం, మనం ఏదైనా సాధించగలం. తుదిశ్వాస వరకూ బీసీలు జగనన్నకే అండగా ఉంటారు.

# తెలుగు విద్యార్థుల హవా

>> రాత్రి పొద్దుపోయాక విడుదల చేసింది. జేఈఈ మెయిన్ పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహించిన సంగతి తెలిసిందే. తుది విడత జేఈఈ మెయిన్‌కి సంబంధించిన ఫైనల్ కీని శుక్రవారం విడుదల చేయగా.. ఫలితాలను రాత్రిపొద్దుపోయాక విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 24 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో తెలంగాణకు చెందిన వారు ముగ్గురు ఉండగా.. ఏపీకి చెందిన వారు ఒకరున్నారు. **9.92 లక్షల మంది హాజరయ్యారు:** జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరిలో నిర్వహించగా.. జేఈఈ మెయిన్ రెండోవిడత పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 8 వరకు జరిగాయి. పరీక్షలకు 10,61,840మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9,92,,350 మంది హాజరయ్యారు. తుది విడత పరీక్షకు బాలురు 7,26,205మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 6,81,871 మంది హాజరయ్యారు. బాలికలు 3,35,635 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,10,479 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడత పరీక్షలు ముగిసిన నేపథ్యంలో రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌టీఏ ఫైనల్ స్కోర్‌ను ప్రకటించింది. రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరయ్యారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకున్నారు. 100 పర్సంటైల్ సాధించిన తెలుగు విద్యార్థులు..తెలంగాణకు చెందిన వంగాల అజయ్ రెడ్డి,బన్ని బ్రత మజ్జే, హర్ష్ గుప్త తోపాటు ఏపీకి చెందిన సాయి మనోజ్ఞ గుత్తికొండ 100 పర్సంటైల్ సాధించారు. **మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష.. 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ:** మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌కి మెయిన్‌లో కటాఫ్ మార్కులను ప్రకటించారు. జనరల్ కేటగిరి 93.10, ఈడబ్ల్యూఎస్ కేటగిరి 80.38, ఓబీసీ కేటగిరి 79.43, ఎస్సీ కేటగిరి 61.15, ఎస్టీ కేటగిరి 47.90గా నిర్ణయించారు. ఈ కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2.50 లక్షల మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం కలగనుంది. అడ్వాన్స్‌డ్ పరీక్షకి అర్హత సాధించిన వారి నుంచి ఈ నెల 23 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ సారి జేఈఈ అడ్వాన్స్‌డ్‌ని ఐఐటీ కాన్పూర్ నిర్వహించనున్న విషయం తెలిసిందే. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను మే 18న నిర్వహించనున్నారు. ఈ నెల 23 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 18న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను జూన్ 2న ప్రకటించనున్నారు.

# కంచె గచ్చిబౌలి ఘటనలో పోలీసులకు స్మిత సబర్వాల్ సమాధానం

## ఫోటోలు రీట్వీట్ చేసిన రెండు వేల మందిపై చర్యలు తీసుకుంటారా...? అని ప్రశ్న

## ఆ మర్మం ఏమిటో...? స్మిత సబర్వాల్‌కు సిఎం సిపిఆర్‌ఓ కౌంటర్ ట్విట్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కంచె గచ్చిబౌలి ఘటనపై నకిలీ ఫోటో రీట్వీట్ చేసినందుకు పోలీసులు ఇచ్చిన నోటీసులకు సీనియర్ ఐఎఎస్ అధికారి, పర్యాట క శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ సమాధానం ఇచ్చారు. అయితే ఇదే సమయంలో ఆమె పోలీసులకు అడిగిన ప్రశ్నలు సంచలనంతో పాటు దుమారం రేపాయి. గచ్చి బౌలిలో సెంట్రల్ యూనివర్శిటీలో జరిగిన ఘటనలపై ఆర్టిఫిషియల్ ఫోటోను ఆమె రీట్వీట్ చేయడం తెలిసిందే. స్మిత సబర్వాల్‌తో పాటు పలువురు రాజకీయ నేత లు, సెలబ్రిటీలు ఈ ఫోటోను రీ ట్విట్ చేయడం విదితమే. మొదట ఈ ఫోటో అసలైనదిగా ప్రచారం జరిగినా దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఇది నకిలీదని తే ల్చడంతో ఈ ఫోటోను అందరు తొలగించారు. ఇలా తొలగించిన వారికి పోలీసులు నోటీసులు ఇవ్వగా అందులో స్మిత సబర్వాల్ కూడా వున్నారు. కాగా పోలీసుల నో టీసులకు సమాధానం ఇచ్చిన స్మిత సబర్వాల్ తాను ఒక్కదానినే ఈ ఫోటోను రీట్విట్ చేయలేదని, రెండు వేల మంది దీనిని షేర్ చేశారని వారందరిపైనా చర్యలు తీ సుకుంటారా...? అని స్మిత సబర్వాల్ పోలీసులను ప్రశ్నించినట్లు తెలిసింది. ఇలా చేయకుంటే తనను మాత్రమే టార్గెట్ చేసినట్లవుతుందని, ఇది సహజ న్యాయసూ త్రాలకు విరుద్ధంగా వ్యవహరించినట్లవుతుందని ఆమె పోలీసులకు వెల్లడించారు.

### స్మిత సబర్వాల్‌కు సిఎం సిపిఆర్‌ఓ కౌంటర్ ట్విట్

కాగా కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గచ్చిబౌలి పోలీసుల నోటీసులకు సమాధానం ఇచ్చే క్రమంలో పోలీసులను ఉద్దేశించి స్మిత సబర్వాల్ చేసిన ట్విట్‌కు సి ఎం రేవంత్ రెడ్డి సిపిఆర్‌ఓ కౌంటర్ ట్విట్ చేశారు. ఆ ఐఎఎస్ అధకారిణి దృష్టి కోణంలో మార్పు ఎందుకు వచ్చింది...? అధికార మార్పిడి జరిగితే అభిప్రాయాలు మా రొచ్చా...? అంటూ సిపిఆర్‌ఓ ఘాటుగా ప్రశ్నించారు. అప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా అడవులను నరికేయించిన, వన్య ప్రాణులను తరిమిన (సిఎంఓలో ఇరిగేషన్ బాధ్యతలు నిర్వహించిన) వీరే అప్పుడు కపిపించని తప్పు...ఇప్పుడు తప్పు పట్టడంలో మర్మం ఏందో...? అసలు ఏడుపు వన్య ప్రాణుల కోసమా...? అధికారం కోల్పోయిన వారి కోసమా...? అంటు సిఎం సిపిఆర్‌ఓ ట్విట్ చేశారు.

# మహిళలకు ఉద్యోగ,ఉపాధి

>> తీసుకుని వస్తాం.ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని "ఎక్స్" ఖాతాల్లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు ప్రజలకు నాణ్యమైన సేవలు, సమర్ధ పాలన అందించేలా అన్ని ప్రభుత్వశాఖలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశం చామన్నారు. అన్నిశాఖల్లో రియల్‌టైమ్ సమాచారాన్ని సేకరించి ఆర్టీజీఎస్ ద్వారా సమీకృతం చేస్తున్నామన్నారు. ఆధార్ సంబంధింత సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేలా మరో 1000 ఆధార్ కిట్ల కొనుగోలు కోసం రూ.20 కోట్ల నిధులను సీఎం మంజూరు చేశారు. అలాగే రాష్ట్రంలో 100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్ట్‌ల పర్యవేక్షణకు ఒకే పోర్టల్ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. రాష్ట్రంలో జనన-మరణ ధృవపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని సీఎం నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.అమరావతి, పోలవరంతో పాటు అనేక వ్యవస్థలను జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు గత 6 నెలలుగా శ్రమిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కోలుకునేలా చేయటంతో పాటు సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలు కూడా పెరిగాయన్న చంద్రబాబు అన్ని రాత్రికి రాత్రే జరిగిపోవాలి అంటే సాధ్యం కాదు అనేది అందరూ గ్రహించాలన్నారు. ఆర్థిక పరిస్థితిని గాడిని పెట్టి అందరి సమస్యలూ పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అన్నీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## దాడిని ఖండించిన ఎపి బార్ కౌన్సిల్ చైర్మన్ సభ్యులు

>> ఖండించారు. సదాశివరెడ్డి తన ఛాంబర్‌లో తన విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి అక్రమంగా ప్రవేశించడమే కాక ఆయన్ను ఐరన్ రాడ్లతో పలుమార్లు దాడిచేశాడని, ఈ దారుణమైన చర్య వ్యక్తిగతమైన దాడి మాత్రమే కాకుండా న్యాయవృత్తి యొక్క గౌరవం,గాయపరిచే ఘోరమైన చర్యని వారు ఉద్ఘాటించారు. ఈ దాడి న్యాయవాదుల వ్యక్తిగత భద్రతకు ముప్పు మాత్రమే కాకుండా, న్యాయవృత్తి స్వాతంత్రాన్ని,దేశ ప్రజాస్వామ్య విలువలను కూడ గాయపర్చే చర్యగా భావించాలన్నారు. న్యాయవ్యవస్థను కాపాడుతున్న న్యాయవాదుల రక్షణకు తక్షణం ధృఢమైన చర్యలు అవసరమని ఈ సంఘటన స్పష్టం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉందని బార్ కౌన్సిల్ పునరుద్ఘాటిస్తోందన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గతంలోనే న్యాయవాదుల రక్షణ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వారు గట్టిగా కోరుతున్నట్లు ప్రకటించారు. బెంగుళూరు పోలీసు అధికారులు,చట్ట మలు సంస్థలు నేరస్థుడిని వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని,ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వైఆర్ సదాశివరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తుందని వారుస్పష్టంచేశారు. దేశవ్యాప్తంగా న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడేవిషయంలో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సంపూర్ణ మద్దతును తాము తెలుపుతు న్నామన్నారు.న్యాయవాదులు భయపడకుండా,తమ విధులను నిర్విరామంగా కొనసాగించాలని పేర్కొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య

>>లోనే ప్రణీత్ కి ఇవ్వాల్సిన ఓఎంఆర్ షీట్ ను ఇన్విజిలేటర్ తీసుకోవడం జరిగిందని విద్యార్థులు కుటుంబ సభ్యులు చెప్పున్నారు. సుమారు మూడు గంటలసేపు ఇన్విజిలేటర్ని ప్రాధాయ పడినప్పటికీ యాజమాన్యం కనికరించలేదని వారు తెలిపారు. పరీక్ష సమయం ముగియడంతో మనస్థాపన చెందిన ప్రణీత్ అందరూ చూస్తుండగానే నాలుగో అంతస్తు నుండి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు ఆరోపించారు. ప్రణీత్ మృతికి యాజమాన్యం వేధింపులే కారణమని బంధువులు, మిత్రులు ఆరోపించారు. వేధించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అక్కడ విద్యార్థులు నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: అమిత్ షా

>> రెండు గంటల వ్యాయామం. మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెబుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా ఇలాంటి సూచనలు చేసిన గతంలో చేశారు. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు.అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా,వంట నూనెల వినియోగాన్ని 10శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరగించాలని ప్రజలకు సూచించారు.

# మేయర్ పీఠం కూటమిదే

>> జారీ చేసినట్టు ఇన్చార్జ్ కమిషనర్ కు తెలియజేసిన వైసిపి విప్ తైనాల విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైసిపి గుర్తుపై గెలిచి విప్ దిక్కరించినట్టు 27 మంది పేర్లు గుర్తించామని ఆయన అన్నారు. విప్ కాపీని ఇన్చార్జి కమిషనర్ కు అందజేశామని చెప్పారు. రూల్ 9(డి) ఆఫ్ జీవీఎంసీ మోషన్ ఆఫ్ నో కాన్ఫిడెన్స్ ఇన్ మేయర్ రూల్స్ 2008 ప్రకారం ఇన్చార్జ్ కమిషనర్ ప్రొసీడింగ్ ఆఫీసర్కు వివరించామన్నారు.

# టిటిడిలో అన్యమత ఉద్యోగులకు షాక్ !

>> ఉద్యోగులపై చర్యలకు టిటిడి సిద్దమైంది. ఇప్పటికే 18మంది అన్యమత ఉద్యోగులైన అధికారులపై తొలి విడతగా గుర్తించి బదిలీ చేయడం, ఇతర శాఖలకు పంపడం చేయాలని నిర్ణయించినా అమలుకాలేదు. దీనిపై వారం రోజుల క్రిందట "వార్త"ప్రత్యేక కథనం వెలువడించింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్పందించారు. ఎట్టకేలకు ఆ 18మందిని తొలగించాలని నిర్ణయించారు. తిరుమల పుణ్యక్షేత్రం హిందువుల మనోభావాలతో ముడిపడి ఉండటం, అన్యమత ఉద్యోగులు వారివారి మతాలను ఆచారాలను పాటిస్తూ టిటిడిలో కొలువుచేసుకోవడం వల్ల హిందువులకు ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో టిటిడి పరిధిలో అన్యమత ఉద్యోగులు లేకుండా చూస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. టిటిడి పరిధిలోని తిరుపతి పరిపాలన భవనం, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న అన్యమతస్థుల్ని తొలగించే,బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. శనివారం టిటిడి పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి,అసుంతను చంద్రగిరి నరసింగాపురంలోని ఆయుర్వేద పార్మశీకి బదిలీ చేస్తూ టిటిడి ఇఒ శ్యామలరావు ఉత్తర్వులు జారీచేశారు. హిందూ మతంకాకుండా అన్యమతాల సాంప్రదాయాలు పాటిస్తూ ఆ ప్రార్ధనామందిరాలకువెళ్ళడం, ఇళ్లలో మతాలకు చెందిన ఫోటోలు ఉండటంతో ఈ చర్యలు తప్పనిసరిగా మారింది. అంతేగాక టిటిడిలో పనిచేస్తూ దేవుని లడ్డూ,ఇతర ప్రసాదాలు కూడా తీసుకోని ఆమెపై ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను బదిలీచేశారు. అంతేగాక ఆమెపై ఇప్పటికే ల్యాబ్ పరికరాలమాయం ఇతర ఆరోపణలు ఉన్నట్లు టిటిడి తెలిపింది. ఇంకా మిగిలిన అన్యమతస్థులపై వేటు తప్పదన్న సంకేతాలను టిటిడి వెల్లడించింది.

# 22న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

## మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి

## ఈ నెల 10తో ముగిసిన మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఈ నెల 22న మధ్యాహ్నం 12 గంటలకు నాపంల్లిలోని ఇంటర్ బోర్డులో ఫలితాలను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నారు. ఈ నెల 10తో మూల్యాంకనం ముగిసింది. దీంతో మూల్యాంకనం తరువాత పనులను పూర్తి చేసుకొన్న ఇంటర్ బోర్డు ఈ నెల 22న ఇంటర్ ఫలితాలను విడుదల చేయడానికి సిద్ధమైంది. మార్చి 21 నుంచే మూల్యాంకనాన్ని ప్రారంభించగా.. అంతకంటే ముందుగానే మార్చి 10 నుంచే సంస్కృతం మూల్యాంకనాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని కొనసాగించారు. మూల్యాంక కేంద్రాల్లో సిబ్బందికి మొదటిసారి ఈ ఏడాది నుంచి ఆధార్ బయోమెట్రిక్‌ను అటెండెన్స్‌ను అమలు చేశారు. గత ఏడాది 17 కేంద్రాల్లో మూల్యాంకనం జరగగా ఈ ఏడాది అదనంగా వరంగల్, మెదక్‌లోనూ మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో నాలుగు విడతల్లో మూల్యాంకనం కొనసాగింది. ఇంటర్ పరీక్షలకు 9,96,971 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వారిలో పరీక్షలకు 97 శాతానికిపైగా విద్యార్థులు హాజరైనట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.



ఢిల్లీలో కూలిన భనాల శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

# మిథున్‌రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన సిట్

>> ఏర్పడ్డాక నూతన మద్యం విధానానికి సంబంధించిన తొలి రెండు సమావేశాలు హైదరాబాద్, తాడేపల్లిలోని తన నివాసాల్లోనే జరిగాయని విజయసాయిరెడ్డి అంగీకరించారు. వ్యాపారం చేసుకునేందుకు అరబిందో కంపెనీ నుంచి 100 కోట్లు అప్పు ఇప్పించండని మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, ఎస్‌పీవై డిస్టలరీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి కలిసొచ్చి తనను అడగ్గా శరత్‌చంద్రారెడ్డితో రుణం ఇప్పించానని విజయసాయి వెల్లడించారు. ఒక మిథున్‌రెడ్డి విచారణ దాదాపు ఈ రోజు రాత్రి వరకు జరిగింది. విచారణ అనంతరం మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ విచారణంశాలను ప్రస్తావించడం పట్ల విముఖత చూపించారు.ఈ వ్యవహారంలో తాను వేసిన పిటిషన్ న్యాయస్దానం విచారణలో ఉందని,ఇప్పటికి ఏమీ మాట్లాడలేనని ఆయన తెలిపారు.

# మద్యం కుంభకోణంతో సంబంధం లేదు

>> ఎలాంటి సంబంధం లేదని ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తేల్చి చెప్పారు. తనపై ఆరోపణలు చేసిన విజయసాయి రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత.. విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటించారు. మీడియా ప్రతినిధులందరినీ పిలిచి బట్టేబాజ్ విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం బయటపెడతానని చెప్పారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు. రాజ్ కసిరెడ్డి శనివారం ఒక ఆడియో మెసేజ్ రిలీజ్ చేశాడు. తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇచ్చారు.. అంతేకాదు.. తనపై ఆరోపణలు చేసిన వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బృందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. తనకు రెండుసార్లు నోటీసులు ఇచ్చారని ఆడియో మెసేజ్‌లో పేర్కొన్నారు. దీనిపై తాను కోర్టుకు వెళ్లగా.. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారని కసిరెడ్డి పేర్కొన్నారు.

# చక్రం తిప్పింది విజయసాయే

>> ఆరోపించారు. లిక్కర్ కేసు విచారణ సందర్భంగా రాజ్యసభ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వైఎస్సార్‌సీపీ కోటరీ వ్యాఖ్యలపై సుబ్బారెడ్డి తీవ్ర స్దాయిలో ధ్వజమెత్తారు. వైకాంగ్రెస్‌లో కోటరి ఎంటో విజయసాయి చెప్పాలన్నారు. అసలు అలాంటి కోటరీ ఒకటి ఉందో లేదో ఆయనకే తెలియాలి అంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విజయసాయికి వ్యాఖ్యానించారు.శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి పార్టీ నుంచి వెళ్లిపోయాక ఏదోరకంగా అభియోగాలు మోపాలని చూస్తున్నారు. ఆయన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆయనే కదా ప్రధానంగా చక్రం తిప్పింది. అలాంటప్పుడు పార్టీలో కోటరీ ఉందో? లేదో? కోటరీ నడిపించెదవరో ఆయనకు తెలియదా? ఇప్పుడేమో నెంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయానని ఆయనే చెప్పుకుంటున్నాడు. మేం అధికారంలో ఉన్నప్పుడు మా అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకులతో అధికారులతో చర్చించాకే నిర్ణయాలు తీసుకునేవారు. మా పార్టీలో నెంబర్ 2 స్థానం అనేది ఎప్పుడూ లేదు. రాబోయే రోజుల్లో కూడా ఉండదు. మా పార్టీలో నెంబర్ వన్ నుంచి 100 వరకూ అన్నీ జగన్ మోహన్‌రెడ్డే అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఏం ఆశించి విజయసాయిరెడ్డి పార్టీ నుంచి బయటకు వెళ్ళారో.ఆయన ఆలోచనలు ఎంటో ఆయనకే తెలియాలన్నారు.పార్టీలో ఉండి ఒక మాదిరిగా,బయటకు వెళ్ళి మరోలా మాట్లాడే విజయసాయి ఏ స్వార్ధంతో ఇలా వ్యవహరిస్తున్నారో ఎప్పటికైనా బయటపడుతుందన్నారు.

# కళాశాల భవనం పై నుండి దూకి విద్యార్ధిని ఆత్మహత్య

**కోదాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** చదువులో రాణించలేకపోవడం, పలు సబ్జెక్టులలో ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలుకూరు మండల పరిధిలోని గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిలుకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన గంగాధర కృష్ణవేణి (21) గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుందన్నారు. ఉగాది పండుగకు సెలవులు ఇవ్వడంతో ఇంటికి వెళ్లిన కృష్ణవేణి శుక్రవారం తల్లి లక్షి ్మతో కలిసి రాత్రి తొమ్మిది గంటలకు కళాశాలకు చేరుకున్నట్లు తెలిపారు. తల్లితో కలిసి రూమ్ లో ఉన్న కృష్ణవేణి తెల్లవారుజామున గదిలో నుండి బయటకు వచ్చి కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు విద్యార్థిని మృత దేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలి తల్లిదండ్రులు తమ అమ్మాయి చదువులో రాణించ లేకపోవడంతో మనస్థాపంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. మృతురాలి తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

# మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగార్థుల ఎదురు చూస్తున్న మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదలైంది. గతంలో ప్రకటించినట్లే మొత్తం 16,437 ఉపాధ్యాయ పోస్టు భర్తీకి ఏపీ పాఠశాల విద్యాశాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఆదివారం నుంచి అంటే ఏప్రిల్ 20 నుంచి మే15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు.జూన్ 6నుంచి జూలై వరకు సీబీటీ విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.సప్తమి సా.6.56
పూర్వాషాఢ ఉ.11.45
వర్జ్యం రా.8.01-9.40
దు.సా.4.40-5.30
శుభసమయం : ఉ.6.40-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం** :బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృషభం** : ప్రయాణాలలో తొందర పాటు వద్దు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. వస్తు సేకరణ.

**మిథునం:** పట్టుదల పెరుగుతుంది. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం** :మీ శక్తి సామర్ధ్యాలకు పరీక్షాకాలం. శ్రమ తప్ప ఫలితం ఉండదు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:**వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సన్నిహితుల నుండి విలువైన సమాచారం.

**కన్య** : ఊహించని విధంగా అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. వస్తులాభం.

**తుల** : రెండు, మూడు విధాలుగా ఆర్ధికలాభాలు పొందుతారు. క్రయ విక్రయాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:**ముఖ్యమైన విషయాలలో ఓటమి తప్పదు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:**అనుకోని అతిధుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వస్తు సేకరణ.

**మీనం** : కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ధనవ్యయం. వాహనయోగం.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

20-4Pg5exHMNWJQE.qxd:20-4Pg5exHMNWJQE.qxd 1/1/02 8:49 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 16 వెల: 8.00

మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల 4లో
ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయం
హోంమంత్రి వంగలపూడి అనిత 14లో

# మహిళలకు ఉద్యోగ,ఉపాధి



## వర్క్‌ఫ్రం హోం ద్వారా ఇతర ఆర్థిక అర్జనావకశాలు

## కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటు, డిసెంబర్ 2025 నాటి లక్షన్నర సీట్లు

## మరింత చేరువగా ఆధార్ సంబంధిత సేవలు

మరో 1000 ఆధార్ కిట్లు కొనుగోలుకు రూ.20కోట్లు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి విద్యార్హతలున్న మహిళలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఎంతో మంది చదువుకున్న స్త్రీలు ఇంటికే పరిమతమవుతున్నారన్నారు. వారు గృహిణులుగా ఇళ్లలో మిగిలిపోకూడదని,వారికి వర్క్ ఫ్రం హోం ద్వారా మంచి ఆర్థిక అర్జన అవకాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోవర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోంతో మానవవనరుల సమర్థ వినియోగం జరుగుతుందన్నారు. వీటి ద్వారా మహిళలకు ఉపాధి మార్గాలు అన్వేషించి అన్ని అవకాశాలు కల్పించాలను కుంటున్నట్లు "ఎక్స్" ఖాతాల్లో సీఎం చంద్రబాబు మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు.రాష్ట్రంలో కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్‌ల అభివృద్ధి గ్రామాలు, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సూచించారు. వర్క్ ఫ్రం హోమ్, కోవర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్ లైన్ విధానంలో పని చేసి ఉపాధి పొందుతారన్నారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని కుటుంబ వ్యవహారాలు, బాధ్యతల వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారని వారికి అవకాశాలు కల్పిస్తే ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని సీఎం అన్నారు. కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి లక్షన్నర సీట్లు అందు బాటులోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరిం చారు. ఒక్కో సీటుకు 50నుంచి 60 చదరపు అడుగుల విస్తీర్ణం అవస రమని ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంత మంది వర్క్ ఫ్రం హోమ్‌లో పని చేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని సీఎం సూచించారు.రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని అధికా రులను సీఎం ఆదేశించామన్నారు. ఆప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. ఏపీ మిషన్ కర్మయోగి కార్యక్రమంపై కీలక సమాచారం వెల్లడించారు. కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో ప్రభుత్వం అక్టోబర్ నెలలో ఒప్పందం చేసుకుంది. ఏపీ కెపాసిటీ బిల్డింగ్ పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల నైపుణ్యాభివృద్ధిపై ప్రభు త్వం దృష్టి సారించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేది మా ఆకాంక్ష. ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు, విద్యుత్ ఉండాలి. యువతకు మెరుగైన శిక్షణ ఇవ్వాలనేది మా విధానం. పీ4 విధానం ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం.రాష్ట్రంలో పేదరికం నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సరికొత్త విధానాలు తెచ్చాం. బంగారు కుటుంబాలు, మార్గదర్శులు మంచిఫలితాన్ని ఇస్తోంది. ఆగస్టునాటికి 5లక్షల బంగారు కుటుంబాలను పీ4 పరిధిలోకి >>4



సాయి మనోజ్ఞ



అజయ్ రెడ్డి

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో

# తెలుగు విద్యార్థుల హవా

ఎపి నుంచి ఒకరు, తెలంగాణ నుంచి ముగ్గురుకి100 పర్సంటైల్

24 మందికి 100 పర్సంటైల్

ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టీఏ

మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్

ఈ నెల 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలతోపాటు ట్రిపుల్ ఐటీల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2025 తుదివిడత పరీక్షల ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 24 మంది 100 పర్సంటైల్ సాధిస్తే రెండు తెలుగు రాష్ట్రాలనుంచి నలుగురు 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో ముగ్గురు తెలంగాణ విద్యారులుండగా.. ఒకరు ఆంధ్రప్రదేశ్ వారున్నారు. జేఈఈ మెయిన్-2025 తుదివిడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ఏజెన్సీ(ఎన్‌టీఏ) శుక్రవారం >>4



# జివిఎంసి మేయర్ పీఠం కూటమిదే

## నెగ్గిన అవిశ్వాస తీర్మానం

తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

**విశాఖపట్నం ఏప్రిల్ 19;** అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. మేయర్ పీఠాన్ని ఏ విధంగానైనా దక్కించుకోవాలనే పంతాన్ని నెగ్గినందుకు ఆ పార్టీ నాయకులు జీవీఎంసీ గేటు వద్ద ఆనందంతో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు.ముందుగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో నగర మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.నగర మేయర్‌పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారు . ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజంయ్యారు.ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడమైనది, 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారు. ఎవరు కూడా ప్రతిపాదనకు వ్యతిరేకంగా గాని, తటస్థంగాగానీ లేరు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదించడమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రిసైడింగ్ ఆఫీసర్‌ని కలిసిన వైసీపీ నేతలు 27 మంది సభ్యులకు విప్ >>4

## ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య

యాజమాన్యం వేధింపులే కారణమంటున్న బంధువులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 19ప్రభాతవార్త:** ఎన్ఆర్ఐ వైద్య కళాశాలకు చెందిన వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకాలం రేపింది. ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న శ్రీరామ్ దత్త ప్రణీత్ (24) అనే విద్యార్థి సంగివలస లో గల ఎన్.ఆర్.ఐ వైద్య కళాశాలలో చదువుతున్నాడు. అయితే కళాశాల నాలుగో అంతస్తు నుండి శనివారం దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థులు బంధువులు తెలిపినవివరాల ప్రకారం కళాశాలలో సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని పరీక్ష ప్రారంభం >> 4

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్‌పై దాడి

ఖండించిన ఎపి బార్ కౌన్సిల్ చైర్మన్ సభ్యులు

బెంగళూరు పోలీసులు నేరస్తుడిని వెంటనే పట్టుకోవాలని డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** బెంగళూరులో కర్ణాటక బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్‌పై ఆయన ఛాంబర్‌లో ఓ వ్యక్తి అక్రమంగా ప్రవేశించి పలుమార్లు రాడ్డుతో దాడి చేయడాన్ని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి,వైస్ చైర్మన్ సిరిపురపు కృష్ణమోహన్,సభ్యులు తీవ్రంగా >>4



శనివారం మీడియాతో మాట్లాడుతున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

# గోశాల గోవులను ఒంగోలులో అమ్మేశారు

## గత ఐదేళ్లపాలనలో అవినీతిపై ఎసిబి విచారణ కోరతాం

## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తల్లితో సమానంగా టిటిడి ఆదీనంలోని తిరుపతి ఎస్వీ గోశాలలో గోవుల సంరక్షణ చేస్తున్నామని, గోశాలపై కోర్టులో పిల్ దాఖలుచేస్తామని కొందరు ఫోన్‌లు చేస్తున్నారని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. టిటిడి గోశాలపై కేసులు నమోదు చేయాలని భావిస్తున్న వారికి తాను ఒకే సూచనచేస్తున్నానన్నారు. టిటిడిలో గత ఐదేళ్ళ పాలనలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తిసహకారం అందిస్తామని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. గతంలో గులాబీరంగు వజ్రంపై కోర్టులో కేసు వేస్తే ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత టిటిడిలో ఎలాంటి అవినీతి జరగలేదని తాను హామీఇస్తున్నానని ఛైర్మన్ వెల్లడించారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోశాలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, శాంతారామ్, నరేశ్‌కుమార్, అఖిల భారత గోసంరక్షణ ప్రధాన కార్యదర్శి కోటి శ్రీధర్‌తో కలసి పరిశీలించారు. ప్రస్తుతం గోవులకు అందుతున్న దాణా, మంచినీరు. పరిశుభ్రత, అవసరమైన వైద్యం, గోశాలలో గోవులు, పేయదూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించారు. సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ టిటిడి గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని కూడా గత పాలకులు వదలలేదని సంచలనం వెల్లడించారు. గత పదినెలల్లో గోశాలలో ఏమి జరుగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా గ్లోబల్ ప్రచారం,డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదన్నారు. 2023-24లో టిటిడి గోశాల గోవులను కూడా ఒంగోలులో అమ్ముకున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. గత గోశాల సంచాలకుడు డాక్టర్ హరినాధరెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్‌లాగా భావించి భారీ అక్రమాలకు పాల్పడినట్లు తెలు స్తోందన్నారు. ఎవరినీ గోశాలలోకి రానీయకుండా నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. వైద్యు లను, ఇతరులను గోశాలకు రానివ్వకుండా వేధించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. టిటిడిలో జరిగిన అవకతవకలపై ఏసిబి విచారణ కోరుతామని ఛైర్మన్ నాయుడు తెలిపారు.బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ గోశాలలో గోవుల సహజమరణాలపై అసత్య ప్రచారంపై టిటిడి ప్రతిష్టను పలుచనచేయడం మంచిదికాదన్నారు. హరినాధరెడ్డి దుర్మార్గుడని, పలు అక్రమాలకు పాల్పడ్డారని గతంలో గోశాల సంరక్షణ సభ్యుడుగా పనిచేసిన కోటి శ్రీధర్ ఆరోపించారు. మందులు,గడ్డి ఇతర రాష్ట్రాల నుండి గోవుల కోనుగోలులో భారీగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గోవులు ప్రసవమయ్యాక గోవులు ఏమయ్యాయో టిటిడిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. గోశాలను వివాదం చేయొద్దని ఆయన కోరారు.

# టిటిడిలో అన్యమత ఉద్యోగులకు షాక్ !

తొలివేటు మహిళ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌పైనే




**తిరుమల,ఏప్రిల్ 19 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకానుకల ద్వారా వేతనాలు అందు కుంటూ,సౌకర్యాలు పొందుతున్న అన్యమత >>4

# దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సూచించారు. దాని వల్ల మరో 40-50 ఏళ్లు జీవించి,దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి, నీరు, శరీరానికి



సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను అని చెప్పారు.'నేను ఎలాంటి అల్లోపతి మందులు ఇన్సులిన్ తీసుకోవడం లేదు' అని పేర్కొన్నారు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహావెయిట్ లాస్ జర్నీలో నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం, వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం >>4

# ఢిల్లీలో కూలిన భవనం: 11 మంది మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** దేశ రాజధాని ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది.

శనివారం తెల్లవారుజామున శక్తివిహార్ ప్రాంతంలో భవనం కూలిన విషయం తెలిసిందే. జాతీయ విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక సిబ్బంది, ఢిల్లీ పోలీసులు, వలంటీర్లు దాదాపు 12 గంటల పాటు శ్రమించి శిథిలాల కింద ఉన్న వారిని బయటకు తీసుకొచ్చారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దుర్ఘనలో భవనం యజమాని తెహ్‌సీన్ (60) మృతి చెందారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. శిథిలాల కింద చిక్కుకుని గాయపడిన 11 మంది ఆసుపత్రిలో చికిత్స అందించగా వారిలో ఆరుగురు అదే రోజు డిశ్చార్జ్ అయ్యారు.

మిగతా వారికి చికిత్స కొనసాగుతోంది. భవనం కూలడంతో మొత్తం 22 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్టు పోలీసులు తెలిపారు.

## మద్యం కుంభకోణంలో

# మిథున్‌రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన సిట్



**విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కేసులో వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డిపై సిట్ అధికారుల విచారణ ముగిసింది. శనివారం ఉదయం విజయవాడలోని సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ని గత8 గంటలుపాటు అధికారుల బృందం ప్రశ్నించింది. మాజీ ఎంపీవిజయసాయిరెడ్డి ఇంట్లో రెండు దఫాలుగా జరిగిన చర్చలపై ఆయన్ని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం స్వల్ప భోజన విరామం అనంతరం అధికారులు మళ్లీ విచారణ కొనసాగిస్తున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయవాది సమక్షంలో మిథున్‌రెడ్డిని సిట్ చీఫ్ రాజశేఖర్‌బాబు నేతృత్వంలోని బృందం ప్రశ్నిస్తోంది. రాజ్ కసిరెడ్డి, అవినాష్ , చాణక్యరాజ్‌లతో సంభాషణలపై అతడిని ఆరా తీసినిట్లు సమాచారం మద్యం పాలసీపై జరిగిన సంభాషణలపైనా ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఆదాన్ డిస్టిలరీ, డీకార్ట్‌కు రై.100 కోట్ల రుణం ఇప్పించడంలో మిథున్‌రెడ్డి పాత్రపై సిట్ ఆరా తీసింది. మద్యం పాలసీపై ప్రైవేటు వ్యక్తులతో ఎందుకు చర్చించారని అడిగింది. అంతేకాకుండా శుక్రవారం విజయసాయిరెడ్డి వెల్లడించిన వివరాల ఆధారంగా మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.వైఎస్సార్సీపీ పాలనలో జరిగిన వేలకోట్ల విలువైన మద్యం కుంభకోణంలో రాజ్‌కసిరెడ్డితో పాటు, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి ఉన్నారని విజయసాయిరెడ్డి బహిర్గతం చేశారు. నిన్న సిట్ విచారణకు హాజరైన వైఎస్సార్సీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి, విచారణ ముగిశాక మీడియాకు కీలక వివరాలు వెల్లడించారు. జగన్ జమానాలో మద్యం కుంభకోణం ద్వారా భారీగా అనుచిత లబ్ధి పొందిన కంపెనీల్లో ఒకటైన అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వెనుక రాజ్ కసిరెడ్డితోపాటు మిథున్‌రెడ్డితఉన్నారని విజయసాయిరెడ్డి తేల్చి చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం >>4



# చక్రం తిప్పింది విజయసాయే

## వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డే చక్రం తిప్పారని రాజ్యసభ సభ్యులు, వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు వైవి సుబ్బారెడ్డి >>4

# మద్యం కుంభకోణంతో సంబంధం లేదు



చరిత్ర బయటపెడతా

## రాజ్ కసిరెడ్డి

**విజయవాడ.ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంతో తనకు >>4

# ఈ గెలుపు కూటమి పార్టీల ఐక్యతకు నిదర్శనం

### కీలకపాత్ర పోషించిన అందరికీ ధన్యవాదాలు
### అనకాపల్లి ఎం.పీ .సిఎం రమేష్

**అనకాపల్లి, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :**

జీవీఎంసీ మేయర్ పై ఎన్డీయే కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడం కూటమి పార్టీల ఐక్యతకు నిదర్శనం అని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ఆయన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తో కలిసి మాట్లాడుతూ 74 మంది కూటమి నేతలు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారని, న్యాయం ధర్మం గెలిచాయని అన్నారు. విశాఖ నగరవాసుల ఆకాంక్షలు నెరవేరాయని, రేపు కూటమి మేయర్ అభ్యర్థిని అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. కూటమి పాలనలో విశాఖ నగరం ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని ప్రెసైడింగ్ అధికారి అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదించారు అని తెలిపారు. నాలుగేళ్లుగా నగరంలో అభివృద్ధి కుంటుపడిందని ఈరోజు మేయర్ పీఠం మీద కూటమి అభ్యర్థి విజయంతో విశాఖ నగరవాసుల ఆకాంక్షలు నెరవేరాయి అని పేర్కొన్నారు. అవిశ్వాసం నెగ్గి నగరాభివృద్ధి పాటుపడేందుకు కృషి చేసి ప్రతి కార్పొరేటర్లు కు అభినందనలు తెలియజేశారు. ఏకతాటిపై నిలిచి అవిశ్వాస తీర్మానాన్ని గెలిపించిన కూటమి ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్‌ని కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :**

ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ ని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈరోజు ఫోటో స్టేడియం లో జరిగే సంగీత విభావరి అద్భుతంగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సంగీత కార్యక్రమాల పట్ల విశాఖ ప్రజలు ఎంతో మక్కువ చూపుతారని, మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ డైరెక్టర్ మెహర్ రమేష్, జనసేన నేతలు సునీల్, రఘు, సతీష్, శ్రీధర్, ఈశ్వర రావు , రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కళా వేదిక ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :**

వైశ్యరాజు జ్యూయలర్స్ సహకారంతో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన కళావేదికను, హ్యాండ్ వాష్ బేసిన్ల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. జైల్ రోడ్ వద్ద గల విశాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) లో శ్రీ వైశ్యరాజు జ్యూయలర్స్ వారి సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించబడిన కళావిధిగా మరియు హ్యాండ్ వాష్ బేసిన్ల ప్రారంభత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, శ్రీ వైశ్యరాజు జ్యూయలర్స్ స్థాపకులు మరియు చైర్మన్ వైశ్యరాజు పాల్గుణ రాజు, వారి కుమారులైన శ్రీ వైశ్యరాజు గిరి, నరేష్ వారి కుటుంబ సభ్యులు మరియు నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ వైశ్యరాజు జ్యూయలర్స్ సేవా దృక్పథంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం హర్షించ దగ్గ విషయం అని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తు దృష్ట్యా వారికి కావలసినటువంటి కనీస సదుపాయాలు తో పాటు కళాశాల మెరుగైన సౌకర్యాలు కల్పించుటకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దక్షిణ నియోజకవర్గంలో మరిన్ని పనులకు సిఎస్ఆర్ ద్వారా శ్రీకారంకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు పాల్గొనగా, కళాశాల ప్రిన్సిపాల్ విజయ సబాధ్యక్షత వహించగా, ఇంటర్ విద్యా జిల్లా అధికారి రాధ తో పాటు నిర్వహణ బాధ్యతలను డాక్టర్ మ్రరివేముల శ్రీనివాస్ చేపట్టారు. అనంతరం ఇంటర్ ఫలితాలు అద్భుత ఉత్తమ మార్కులు సాధించిన టాపర్ లకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా సన్మానించారు.

# వైసీపీ హయాంలో అభివృద్ధి జీరో

### జీవీఎంసీ ఖజానా ను లూటీ చేశారు
### ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :**

వైసీపీ నాలుగేళ్ల పాలనలో జీవీఎంసీ లో అభివృద్ధి జీరో అని విశాఖ దక్షిణ నియోజక వర్గ శాసన సభ్యులు, విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. జీవీఎంసీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఇది కూటమి సమిష్టి విజయమని, కూటమి పాలన పై ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్లు ఇచ్చిన విజయమని అన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలన లో జీవీఎంసీ నలిగి పోయిందని, అవినీతి తో ఖజానా లూటీ చేశారని అన్నారు. కనీసం ఒక్క కార్పొరేటర్ కూడా వార్డ్ లో ఒక్క వీధి దీపాన్ని వెలగనివ్వలేదని అన్నారు. ప్రజలు తమను ఎందుకు ఎన్నుకున్నారో వైసీపీ కార్పోరేటర్లు మరిచిపోయారని అన్నారు. కార్పోరేటర్ గా గెలిపించిన ప్రజలకు ఏమీ చేయలేకపోతున్నామనే ఆవేదనతో కొంతమంది తమతో కలిసి వచ్చారని అన్నారు. ఇదే చోట నాలుగేళ్ల క్రితం నన్ను బాధ పెట్టారని, ఇప్పుడు ఇదే చోట మేము గెలిచి చూపించామని అన్నారు. కాలం ఏదీ చూస్తూ ఊరుకోదని మరోసారి రుజువైందని అన్నారు. ఇక కూటమి పాలన లో విశాఖ అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య..

### యాజమాన్యం వేధింపులే కారణం అంటున్న బంధువులు

**భీమునిపట్నం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

ఎన్ఆర్ఐ వైద్య కళాశాలకు చెందిన వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకాలం రేపింది. ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న శ్రీరామ్ దత్త ప్రణీత్ (24) అనే విద్యార్థి సంగివలస లో గల ఎన్.ఆర్.ఐ వైద్య కళాశాలలో చదువుతున్నాడు. అయితే కళాశాల నాలుగో అంతస్తు నుండి శనివారం దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కళాశాలలో సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని పరీక్ష ప్రారంభంలోనే ప్రణీత్ కి ఇవ్వాల్సిన ఓఎంఆర్ షీట్ ను ఇన్విజిలేటర్ తీసుకోవడం జరిగిందని విద్యార్థులు కుటుంబ సభ్యులు చెప్తున్నారు. సుమారు మూడు గంటలసేపు ఇన్విజిలేటర్ని ప్రాధాయ పడినప్పటికీ యాజమాన్యం కనికరించలేదని వారు తెలిపారు. పరీక్ష సమయం ముగియడంతో మనస్థాపన చెందిన ప్రణీత్ అందరూ చూస్తుండగానే నాలుగో అంతస్తు నుండి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు ఆరోపించారు. ప్రణీత్ మృతికి యాజమాన్యం వేధింపులే కారణమని బంధువులు, మిత్రులు ఆరోపించారు. వేధించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అక్కడ విద్యార్థులు నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వాసవీ వనిత క్లబ్ సేవా కార్యక్రమాలు భేష్..







**అనకాపల్లి, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :**

అనకాపల్లి వాసవీ వనిత క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, డైమండ్ స్టార్ కే సి.జి.ఎఫ్ ఎరుకుల రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన అనకాపల్లి విచ్చేసి వాసవీ క్లబ్ చేపట్టిన పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా చేసిన సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇచ్చా ఫౌండేషన్ లో మానసిక దివ్యాంగులకు(కొండకర్ల ఆవ) అవసరమైన 15,000/- రూపాయలు విలువ చేసే రేషన్ ఇవ్వడం జరిగింది. అలాగే ఓంపోలు గ్రామంలో ఉన్న ఈశ్వరుని ఆలయంలో 7,500 రూపాయలు విలువ చేసే1000 లీటర్లు వాటర్ ట్యాంక్ ఆలయానికి ఇవ్వడం జరిగింది. అలాగే పేద విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పున అయిదుగురు బాలికలకు స్కాలర్షిప్లు ఇవ్వడం జరిగింది. అలాగే డాక్టర్ శేషుకుమార్ ఆధ్వర్యంలో క్లబ్ మెంబర్స్ అందరికీ డయాబెటిస్ క్యాంపు పెట్టి మెంబర్స్ అందరికీ ఉచితంగా షుగర్ టెస్ట్ లు చేసి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కొల్లూరు పార్వతి ( పూర్ణిమ), క్యాబినెట్ సెక్రటరీ కే.వీ.సత్యనారాయణ క్యాబినెట్ సెక్రటరీ సత్యనారాయణ, క్యాబినెట్ ట్రెజరర్ వెలగా రత్నావతి, క్యాబినెట్ వైస్ గవర్నర్ వసుమర్తి మల్లికార్జున రావు, క్యాబినెట్ వైస్ గవర్నర్ కంచర్ల రమేష్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ శ్రీను, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ -ఊడా త్రినాధ రావు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ వై. నర్సింగరావు, రీజనల్ చైర్పర్సన్ జంగాల ఫణి, రీజినల్ సెక్రటరీ మండవిల్లి రామచంద్ర నాగేశ్వరరావు, జోన్ చైర్ పర్సన్ కొల్లూరు సాయి కిషోర్, తమ్మన ధనలక్ష్మి(లత) ఉప్పల లక్ష్మితాయారు, ఉద్దగిరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ పీఠం కూటమిదే..





(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ నగర మేయర్ పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారని, ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారన్నారు ,ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడమైనదని , 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారన్నారు. ఎవరు కూడా ప్రతిపాదనకు వ్యతిరేకంగా గాని, తటస్థంగా గానీ లేరన్నారు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదిండమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

## ఐదేళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ చేయని అరాచకం లేదు

### వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :**

గత ఐదేళ్లుగా అధికారం అడ్డం పెట్టుకొని జగన్ చేయని నేరం లేదని, నేడు అధికారం పోయాక ప్రజాస్వామ్య పితామహుడిలా నీతులు చెప్పడం సిగ్గుచేటని వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో ఏ ఒక్క కార్పోరేటర్ నైనా మేం ప్రలోభ పెట్టినట్టు జగన్ నిరూపించగలరా ? అవిశ్వాసంలో ధర్మబద్ధంగా, న్యాయంగా నెగ్గామని, ఎన్నికల్లో ప్రలోభాలు, దౌర్జన్యాలు,బెదిరింపులు జగన్ తన తాత రాజారెడ్డి నుంచి పునికి పుచ్చుకున్నారని అన్నారు. గత 5 ఏళ్ళు బీసీలను ఊచకోత కోసిన జగన్ రెడ్డికి బీసీల గురించి మాట్లాడే అర్హత ఉందా ? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో జీవీఎంసీ లో జరిగిన అభివృద్ధి ఏంటి ? నేటి నుంచి జీవీఎంసీని ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తామని అన్నారు. జగన్ తీరు మారకపోతే వైసీపీకి ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా రాదని అన్నారు.

## అనకాపల్లి పోలీస్ స్టేషన్ కు హాజరైన సినీ నటి శ్రీరెడ్డి




**అనకాపల్లి, ఏప్రిల్ 19, ప్రభాత వార్త**

సోషల్ మీడియాలో అసభ్యకర వీడియోలు పెట్టిన శ్రీరెడ్డి అనకాపల్లి పోలీస్ స్టేషన్ మెట్లెక్కింది. పోలీస్ స్టేషన్‌లో శనివారం రాత్రి విచారణకు హాజరైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పై అసభ్యకర పోస్టులు పెట్టిందన్న శ్రీ రెడ్డిపై జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో శ్రీరెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. శ్రీరెడ్డిని సిఐ విజయ్ కుమార్ లాయర్ సమక్షంలో విచారించారు. అనంతరం 41 నోటీసులు ఇచ్చి తిరిగి ఎపుడు విచారణకు రావాలని ఆదేశించినా రావాలని చెప్పారు. తప్పకుండా విచారణకు సహకరిస్తానని శ్రీరెడ్డి తెలిపారు. మీడియా %శ%, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి శ్రీ రెడ్డి ఖాతాల్లో పోస్టుల ఆధారాలు సేకరించి పోలీసులకు ఆధారాలు అందజేశారు. దీంతో పోలీసులు శ్రీ రెడ్డిపై పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. అయితే తనపై అన్యాయంగా కేసు నమోదు చేశారంటూ శ్రీ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ జరిపిన హైకోర్టు శ్రీ రెడ్డి పట్ల ఇబ్బందికరంగా వ్యవహరించవద్దని, విచారణ జరిపి ఏడు సంవత్సరాల లోపు శిక్ష పడే అవకాశం ఉన్న సెక్షన్లు నమోదయ్యాయి కాబట్టి 41ఏ నోటీసులు ఇవ్వాలని పోలీసులను ఆదేశించినట్లు సమాచారం. అంతే కాకుండా పోలీసుల విచారణకు సహకరించాలని శ్రీరెడ్డికి కూడా సూచించింది. అయితే శ్రీ రెడ్డి పై రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన నేపథ్యంలో శనివారం విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ కు విచారణకు హాజరైన అనంతరం అనకాపల్లి శ్రీ రెడ్డి వచ్చారు.

## వంశీకృష్ణ 'స్వీట్ రివేంజ్'

(7వ పేజీ నుంచి తరువాయి)

పార్టీల నాయకుల అందరి కృషి ఉంది. తమ తమ పార్టీ అధినాయకుల సూచనల మేరకు అంతా ఐక్యంగా కష్టపడ్డారు. అయితే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాత్రం కసితో కష్టపడి పని చేసారు. తనకు గతంలో వైసీపీ లో జరిగిన అవమానానికి స్వీట్ రివేంజ్ తీర్చుకున్నారని చెప్పవచ్చు. మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కూటమి పార్టీలు నిర్ణయించుకున్న వెంటనే వంశీకృష్ణ తన పని తాను మొదలుపెట్టారు. కీలకమైన బెహరా భాస్కరరావు భార్య, కోడలు ను పార్టీలోకి తీసుకురావడం ద్వారా వైసీపీ కి ఝలక్ ఇచ్చారు. గాజువాక వంశీ రెడ్డితో పాటు పలువురు వైసీపీ కార్పోరేటర్లతో మంతనాలు జరిపి వైసీపీలో గుబులు పుట్టించారు. పక్కాగా మేయర్ పీఠం కూటమిదేనని చెప్పి మరీ సాధించారు.

# మేయర్ పదవి సంతృప్తినిచ్చింది

(7వ పేజీ నుంచి తరువాయి)

పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, పార్టీలకు అతీతంగా ప్రతి కార్పొరేటర్ కు సమదృష్టితో మనస్ఫూర్తిగా నిధులు కేటాయిస్తూ విశాఖ అభివృద్ధికి కృషి చేశానని, ఈ 4 సంవత్సరాలలో ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కరించామని , కరోనా వ్యాప్తి సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపామన్నారు.ముఖ్యంగా అడివి వరం నుండి గోశాల రోడ్డు, జగదాంబ నుండి పూర్ణ మార్కెట్ పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లు, "బస్ బే" లు, జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి చేపట్టడం జరిగిందని. నేడు నాకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి కార్పొరేటర్ కు తెలుసని వారికి నిధులు కేటాయింపులో ఎటువంటి వివక్షతను చూపలేదని అలాగే నాలుగు సంవత్సరాల ఒక నెలపాటు మేయర్ క్యాంప్ కార్యాలయం నా సొంత భవనాన్ని వినియోగించుకున్నందున కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని , అలాగే విశాఖ నగరం మరో ఢిల్లీ కాకూడదని ఉద్దేశంతో విశాఖ నగరం కాలుష్యానికి గురికాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావిస్తూ ప్రతి సోమవారం తమ సొంత వాహనాన్ని వదిలి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ కి రావడంతో పాటు జీవీఎంసీ ఉద్యోగులను కూడా వారి వాహనాలను వదిలి వచ్చేలా అవగాహన కల్పించామన్నారు. జీవీఎంసీ మేయర్ గా తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన ప్రతి వస్తువును తిరిగి జీవీఎంసీకి అప్పజెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు. విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తూ,నగర ప్రజలకు ఎన్నో సేవలను అందించిన సంతృప్తిని ఆశ్వాదించే భాగ్యానికి నోచుకోకుండా , అన్ని వార్డుల్లో కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి పనులను మేయర్ గా మంజూరు చేసిన నాకు నేడు మేయరు పై అవిశ్వాస తీర్మానం పెట్టిన తీరు ఎంతో కలచి వేసిందని, ఆవేదనకు లోనయ్యానని ఆమె విషాదాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యాదవ కులానికి చెందిన బీసీ మహిళనైన నేను విశాఖ నగర మేయర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు నాలుగు వసంతాల కాలంలో విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యమై నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశానని, దేశంలోనే విశాఖ నగరం గర్వించేలా స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎన్నో ర్యాంకులు సాధించామని అందుకు ఇప్పటివరకు సహకరించిన నగర ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు పార్టీ పెద్దలకు మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వారికి, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వారికి,మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ వారికి, కురసాల కన్నబాబు వారికి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, రిపోర్టర్లకు, కెమెరామెన్లకు, మరీ ముఖ్యంగా నా విశాఖ నగర ప్రజలుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ మేయర్ గా సెలవు తీసు కుంటున్నాని నగర మేయర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## దోబూచులాడిన 'మహా మేయర్'

(7వ పేజీ నుంచి తరువాయి)

ఎన్నికల్లో వైసీపీ 58 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం అంటే చిన్న విషయం కాదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కార్పోరేటర్లలో కూడా కదలికలు కనిపించాయి. కొంతమంది కూటమి పార్టీల తీర్థం పుచ్చుకున్నారు. దీంతో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కూటమి పార్టీలలో ఉన్న కార్పోరేటర్లను కట్టడి లో ఉంచడం, నూతనంగా పార్టీలలోకి వచ్చిన వారి గొంతెమ్మ కోరికలు తీర్చడం ఒక ఎత్తు అయితే మేజిక్ ఫిగర్ సంపాదించడం మరొక ఎత్తు. ఇరుపార్టీల వారు క్యాంపు రాజకీయాలకు తెర తీయడంతో విశాఖ వాతావరణం హీటెక్కింది. వైసీపీ లో ఎంతమంది కార్పోరేటర్లు జంప్ అవుతారో అని ఆ పార్టీ నాయకుల్లో గుబులు మొదలైంది. ధీమాగా ఉన్న కూటమి పార్టీలకు భూపతిరాజు సుజాత ఝలక్ ఇవ్వడంతో టెన్షన్ చోటుచేసుకుంది. ఆమెను రప్పించేందుకు కూటమి నాయకులు చాలా శ్రమపడ్డారు. ఆఖరి నిమిషంలో వైసీపీకి చెందిన 6వ వార్డు ప్రియాంక ఓటు వేయడంతో కూటమి నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే తిప్పల వంశీరెడ్డి ఓటింగ్ కు రాగానే ప్రచారం మరోవైపు ఉత్కంఠ రేపింది. సర్వత్రా ఉత్కంఠ నెలకొన్న తరుణంలో ఫలానా వార్డు కార్పొరేటర్ దుమ్మా కొట్టారట అనే పుకార్లు షికారు చేయడంతో ఎక్కడ చూసినా ఇదే చర్చ. ఎట్టకేలకు ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి మేజిక్ ఫిగర్ 74 కు చేరడంతో కోరం సరిపోయిందని ఎన్నిక నిర్వహించారు. టీడీపీ నుంచి 47, జనసేన నుంచి 14, బీజేపీ నుంచి 2, ఎక్స్ అఫిషియో 11 మంది చేతులెత్తడంతో వైసీపీ పాలనకు తెరపడింది. అవిశ్వాస తీర్మానం సందర్భంగా కూటమి పార్టీలలో విభేదాలు పొడచూపుతాయని చాలామంది భావించారు. కానీ వారంతా ఐక్యతగా కసితో పనిచేయడం కొసమెరుపు.

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

### ఎన్.ఆర్.ఐ. మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థి ఆత్మహత్యపై గంటా

**తగరపువలస, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :**

ఎన్.ఆర్.ఐ. మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం విద్యార్థి శ్రీ రామ్ దత్త ప్రణీత్ ఆత్మహత్యపై దర్యాప్తు చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. శనివారం మెడికల్ కాలేజీ మార్చురీలో విద్యార్థి మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సమాజంలో అత్యున్నతమైన వైద్య వృత్తిని అభ్యసిస్తున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. పరీక్ష జరుగుతున్న సమయంలో ఇన్విజిలేటర్ ఓ.ఎం.ఆర్. షీట్ తీసుకున్నారని, విద్యార్థి ప్రాధేయపడినా వినలేదని తోటి విద్యార్థులు చెబుతున్నారన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి దూకినప్పుడు ఆపడానికి ప్రయత్నించినా రక్షించలేకపోయామని చెప్పారని వివరించారు. మొత్తం సంఘటన సీసీ ఫుటేజ్ లో నిక్షిప్తమై ఉన్నందున పూర్తి స్థాయి దర్యాప్తు చేయిస్తామని చెప్పారు. గతంలో కూడా ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారని తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇంత జరిగినా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేస్తున్నారని, కారణాలు వెల్లడైన తర్వాత చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు ప్రతి ఒక్కరూ ఖండించాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.



# ఈ గెలుపు కూటమి పార్టీల ఐక్యతకు నిదర్శనం

కీలకపాత్ర పోషించిన అందరికీ ధన్యవాదాలు

అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్

వివరాలు 6లో..

# మేయర్ పదవి సంతృప్తినిచ్చింది

- ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగింది.
- సహకరించిన విశాఖ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు.
- విశాఖ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం నా అదృష్టం.
- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం ఏప్రిల్ 19, ప్రభాత వార్త

మహా విశాఖ నగరపాలక సంస్థకు నాలుగు వసంతాలపాటు మేయర్ గా పదవిని బాధ్యతతో నిర్వర్తించినందుకు, విశాఖ నగర ప్రజలకు సేవలను, సంక్షేమ పథకాలను అందించినందుకు, మౌలిక సదుపాయాలను కల్పించినందుకు చాలా సంతృప్తినిచ్చిందని , సహకరించిన విశాఖ నగర ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలును విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

తరువాయి 6లో..







# జివిఎంసి పీఠం కూటమిదే..

జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాసం తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

విశాఖ జిల్లా కలెక్టర్, ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్.

విశాఖపట్నం ఏప్రిల్ 19బీ

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో నగర మేయర్ పై

తరువాయి 6లో..

## వంశీకృష్ణ ' స్వీట్ రివేంజ్'

### కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే వంశీ



విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :

రాజకీయాలలో స్వీట్ రివేంజ్ అరుదుగా చూస్తుంటాం. అటువంటి అరుదైన సంఘటన మహా నగరపాలక సంస్థ మేయర్ అవిశ్వాస ఘటనలో చోటుచేసుకుంది. వాస్తవానికి మేయర్ స్థానం కూటమి హస్తగతం కావడం వెనుక ఆయా

6లో..

## అరాచక పాలన నుంచి విశాఖకు విముక్తి



విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :

మేయర్ పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో 4 ఏళ్ల వైసీపీ అవినీతి, అరాచక పాలన నుంచి విశాఖకు విముక్తి లభించిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అధికార మదంతో జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ సాగించిన దౌర్జన్యాన్ని, దారుణాలను ప్రజలెవరూ మర్చిపోలేదని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నగరాన్ని అభివృద్ధి బాట పట్టిస్తామని అన్నారు. ప్రజారంజక పాలన అందించి జీవీఎంసీని రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని, వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా, ఏకతాటిపై నిలిచి అవిశ్వాస తీర్మానాన్ని గెలిపించిన కూటమి కార్పొరేటర్లకు, నాయకులకు అభినందనలు తెలిపారు.

## విశాఖ అభివృద్ధి కోసమే మేయర్ పై అవిశ్వాసం

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా



విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :

విశాఖ అభివృద్ధి కోసమే మేయర్ పై అవిశ్వాసం పెట్టడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం విశాఖ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, బడా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు విశాఖ తరలివస్తున్నారని అన్నారు. విశాఖ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కార్పొరేటర్లు కూడా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. విశాఖ అభివృద్ధికి వైసీపీ అడ్డంకులు సృష్టిస్తుందని, అభివృద్ధి కోసమే అవిశ్వాసం పెట్టామని, ఇందులో రాజకీయాలు ఏమీలేవని అన్నారు. గత ప్రభుత్వం వలే తాము వ్యవహరించలేదని, వారిలా వ్యవహరిస్తే ఆ పార్టీ లో ఎవరూ ఉండరని తాము ప్రజాస్వామ్య బద్ధంగానే నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. మేం ఎవరిపైనా వత్తిడి చేయడం, ప్రలోభాలకు గురి చేయలేదని వైసీపీ నాయకుల మాటలు ప్రజలు నమ్మే రోజులు పోయాయని అన్నారు.

# వైసీపీ హయాంలో అభివృద్ధి జీరో

జీవీఎంసీ ఖజానాను లూటీ చేశారు ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్





తరువాయి 6లో..



# దోబూచులాడిన 'మహా మేయర్'

- సస్పెన్స్ థ్రిల్లర్‌ను మరిపించిన జీవీఎంసీ చిత్రం
- అడుగడుగునా ట్విస్ట్ లే
- కసిగా పనిచేసిన కూటమి నేతలు

విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :

మహా నగర పాలక సంస్థ మేయర్ పై అవిశ్వాస తీర్మానం సస్పెన్స్ థ్రిల్లర్ ను మరిపించిలే ఉద్విగ్న పరిస్థితులలో జరిగింది. కూటమి పార్టీలలో లుకలుకలు ఉన్నప్పటికీ ఈ విషయంలో మాత్రం అంతా కలిసి కట్టుగా కసిగా పనిచేయడం విశేషం. ఇటు ప్రజల్లోనూ అటు కూటమి పార్టీలలో సైతం మేజిక్ ఫిగర్ ను అందుకుంటారా అనే టెన్షన్ ప్రతి ఒక్కరిలో కనిపించింది. జీవీఎంసీ లో మొత్తం 98 కార్పోరేట్ సీట్లకు గానూ జరిగిన

6లో..





## ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య..

యాజమాన్యం వేధింపులే కారణం అంటున్న బంధువులు

వివరాలు 6లో..



## సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్‌ని కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- వార్త 6లో..



## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

ఎన్.ఆర్.ఐ. మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థి ఆత్మహత్యపై గంటా

వివరాలు 6లో..

## ఐదేళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ చేయని అరాచకం లేదు

వివరాలు 6లో..



## సీతం ఇంజినీరింగ్ కళాశాలలో ఈ -వ్యర్థాలతో కలిగే సమస్యలపై అవగాహన




**మాధవధార :ఏప్రిల్ 19ప్రభాతవార్త**

స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ ఎస్ ) యూనిట్ ఆధ్వర్యంలో శనివారం "పెరుగుతున్న ఈ-వ్యర్థాల సమస్య మరియు ఆరోగ్యం మరియు పర్యావరణంపై దాని ప్రభావంపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ,ఆరోగ్య ప్రమాదాల గురించి విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ-వ్యర్థాల సేకరణ మరియు పునర్వినియోగంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. ఈ-వ్యర్థాలను సేకరించి దానిని రీసైకిల్ చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతా కలిసి బ్యాటరీలు,ఎలక్ట్రానిక్ ఫ్యాన్లు,ఎయిర్ కండిషనర్లు మరియు కంప్యూటర్ మానిటర్లు వంటి వస్తువులు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీతం డైరెక్టర్ శశిభూషణరావు హాజరై ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల కృషికి తన ప్రశంసలను వ్యక్తం చేశారు. దీనిని అత్యంత ప్రభావవంతమైన మరియు సామాజికంగా బాధ్యతాయుతమైన కార్యకలాపంగా అభివర్ణించారు. విద్యార్థులు ప్రదర్శించిన సేవా స్ఫూర్తిని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి,డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ ప్రసూన,డీన్ అకడమిక్స్ డాక్టర్ నరేంద్రకుమార్,జిల్లా నోడల్ ఆఫీసర్ ఎన్. సతీష్ కుమార్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.వి.ఎస్.రాజు,ఎన్ సి సి ఆఫీసర్ ఎస్.ప్రశాంత్ ఉన్నారు.

## పద్మనాభం మండలంలో ఘనంగా స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమం





**పద్మనాభం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ఉన్న ఇరవై రెండు గ్రామ పంచాయతీలలో శనివారం స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమను అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన పద్మనాభంలో ఎండిఒ విజయకుమార్,ఇ.ఒ.ఆర్.డి.మీనాకుమారి,ఎఎంసి చైర్మన్ కురిమిన రామస్వామినాయుడు, మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు, కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంపై ప్రజలలో అవగాహన కల్పించడానికి ర్యాలీలు, మానవహారం చేపట్టారు. అలాగే గ్రామాలలో పారిశుధ్యం కార్యక్రమాలను నిర్వహించారు. ప్లాస్టిక్ పరికరాలు వేయడానికి ప్రతి దుకాణం వద్ద చెత్తబుట్టను ఉంచాలని దుకాణాల యజమానులకు సూచించారు.

## విమ్స్‌లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర



**ఆరిలోవ ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు. ఈ నెల థీమ్ అయిన ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలను విమ్స్ పరిసర ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు ఆస్పత్రి లో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు అయినా కంప్యూటర్లు, ఫ్యాన్లు, సర్జరీలు చేసే యంత్రాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో విష పదార్థాలు కలిగి ఉంటాయని కాబట్టి పనికిరాని విద్యుత్ పరికరాలను ఎక్కడపడితే అక్కడ పడి వేయడం ద్వారా మానవాళికి ప్రమాదం జరిగే అవకాశం ఉందని, పైగా మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ముఖ్యంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉంటే రోగం వేగంగా తగ్గటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ పరికరాలు వలన కలిగే అనర్థాలుపై వీడియో ప్రదర్శన చేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని సిబ్బంది చేత డైరెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్లకు మరింత ఉత్సాహంగా ఉండాలి



**విశాఖపట్నం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

సీనియర్ సిటిజెన్ లకు ఉత్సాహాన్ని,ఉల్లాసాన్ని కలిగించే కార్యక్రమాన్ని ఎమ్ జీ టీ 2 పేరిట నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ పీకె జోస్ తెలిపారు. విశాఖలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సహచర నిర్వాహకులు డాక్టర్ కే రమాప్రభ,ఎస్ వీరభద్రరావు లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 న విశాఖపట్నం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం ఆరుగంటల వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆటపాటలతో సీనియర్ సిటిజెన్ ల ఆనందోత్సాహాల నడుమ మీట్,గ్రీట్ అండ్ ట్రీట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్,వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం షడ్రసోపేతమైన శాకాహార భోజనం,సాయంత్రం టీ / కాఫీ అందచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత ఆటలు,గ్రూపు ఆటలు, నృత్యాలు పాటలు, మిమిక్రీ, పజిల్స్ ,మెదడుకు పదును పెట్టే వ్యాయామాలు,కండరాలను మరింత సులభంగా, సమర్ధవంతంగా కదలడానికి సహాయపడే వ్యాయామాలు,జ్ఞాపకశక్తి పెంపొందించే వ్యాయామాలు తదితర అంశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ అరగంటకు లక్కీ డిప్ నిర్వహిస్తామని,ఆశ్చర్యకర బహుమతులు,పోటీలలో గెలుపొందినవారికి వివిధ బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు రెండువందలమంది వివరాలు నమోదు చేసుకున్నారని,సుమారు నాలుగువందలమంది సీనియర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేసున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9440156638,9492348428,9393949345 నంబర్లలో సంప్రదించాలని డాక్టర్ పీకె జోస్ కోరారు.

## జేఈఈ సెషన్ 2 లో విజయం సాధించిన విద్యార్థులకు ఆకాష్ అభినందనలు

**విశాఖపట్నం, 19 ఏప్రిల్ ప్రభాతవార్త**



జాతీయ టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్‌లో విజయం సాధించిన విద్యార్థులను ఆకాష్ అభినందించారు. జేఈఈ లో విద్యార్థులు ఎంతో ప్రతిభ సాధించారని కొనియాడారు. నగరం నుండి కోతపల్లి నిఖిల్ సాయి , గట్టు శ్రవణ్ సాయి వరుసగా 99.59 ,99.31 శాతం సాధించారు. ఈ ఫలితాలు రావాలంటే విద్యార్థుల అంకితభావం విద్యా ప్రావీణ్యతను ప్రతిబింబిస్తాయి అని చెప్పారు. జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ఈ రోజు ఫలితాలను ప్రకటించింది, ఇది ఈ సంవత్సరానికి గాను రెండవ , చివరి జై సెషన్ ముగిసినట్లు ప్రకటించింది.

## అయ్యరకలకు నామినేటెడ్ పదవులు కల్పించాలి

### అయ్యారక సమన్వయకర్త లెంక శ్రీరామ్



**ఆరిలోవ, ఏప్రిల్ 19,ప్రభాతవార్త**

స్థానిక 12వ వార్డు పెదగదిలి అయ్యరక సమన్వయకర్త లెంక శ్రీరామ్ ఆధ్వర్యంలో అయ్యరక సంక్షేమ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లెంక శ్రీరామ్ బృందం అయ్యరక వెనుకబడిన సామాజిక వర్గానికి రాజకీయ నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించేలా కూటమి ప్రభుత్వంతో సంప్రదింపులు చేయాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల రాజశేఖర్ మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ఎటువంటి ఎదుగు బొదుగు లేకుండా అణగారిపోతున్న అయ్యరక సామాజిక వర్గాన్ని ప్రభుత్వం ఆదుకోనే లాగా ప్రయత్నం చేయాలి అని ఈ సామాజిక వర్గానికి రాజకీయ చెప్పుకోదగ్గ వారు ఇన్ని దశాబ్దాలు గడిచిన నేటికీ లేరు అనిరాజకీయపరమైన పదవులలోనూ మరియు నామినేటెడ్ పదవుల లోను ఈ యొక్క సామాజిక వర్గానికి నియోజకవర్గ మొదలుకోని నుండి రాష్ట్రస్థాయి వరకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అయ్యరక కులస్తులు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో చెప్పుకోదగ్గ మార్పు ఎన్ని దశాబ్దాలు గడిచిన లేకపోవడంతో సమాజంలో అయ్యరక సామాజిక వర్గంలో ఎదగాలంటె ఇంకా ఎంత కాలం పడుతుందో కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి అయ్యరక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీతో కూడిన కమిటీని ప్రకటించాలని, నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నామినేటెడ్ పదవులలో అయ్యరక సామాజిక వర్గానికి ప్రాధాన్యత నివ్వాలని జాతీయ ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లెంక అర్జున్ , లెంక మహాలక్ష్మి పాత్రుడు, లెంక సోమన్న పాత్రుడు, లెంక వెంకట రమణ, లెంక నారాయణ రావు ప్రాంతీయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ యాదవులకు కేటాయించాలి

### యాదవుల సంఘం డిమాండ్



**విశాఖపట్నం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

డిప్యూటీ మేయర్ గా యాదవులకి కేటాయించాలని మధురవాడ యాదవ సంఘం డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లగా నగరానికి దూరంగా ఉండే అభివృద్ధి నోచుకోని మధురవాడలో యాదవ కులస్తులకు కేటాయిస్తే అభివృద్ధి చెందని వారు ఆశ భవాని వ్యక్తం చేశారు. జీవీఎంసీ పరిధి 5వ వార్డు కు చెందిన కార్పొరేటర్ మొల్లి హేమలత విద్యావంతురాలు యాదవ్ కులానికి చెందిన వ్యక్తిగా ఆమె ఉన్నారని తెలిపారు. వార్డులో ఆమె చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఈ అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించాలని వారు కోరారు.

## పాదచారులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు

### ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించిన జీవీఎంసీ



**ఆరిలోవ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

పాదచారులు నడిచేందుకు వీలుగా లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం ఫుట్పాతులు ఏర్పాటు చేస్తుంటే.. కొందరు మాత్రం వీటికి విరుద్ధంగా ఫుట్ పాతులను ఆక్రమించి దర్జాగా వ్యాపారులు కొనసాగిస్తున్నారని, ఎవరైనా ఫుట్పాతులను ఆక్రమించి పాదచారులను ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని జీవీఎంసీ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక 9వ వార్డు సంజయ్ గాంధీ లో ఫుడ్ పాతులను ఆక్రమించి దర్జాగా వ్యాపారాలు చేస్తూ ప్రజలు నడిచేందుకు వీలు లేకుండా వెల్డింగ్ షాపులు నడుపుతున్నారని ఫిర్యాదు మేరకు శనివారం సచివాలయం కార్యదర్శి వీరేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నాజీ రావు స్పందించి జీవీఎంసీ సిబ్బందితో కలిసి అక్కడ ఉన్న ఇనుప గేట్లు, ఇనుప రాడ్లు వెల్డింగ్ మిషన్లు ను అక్కడి నుంచి తొలగించారు. ఫుట్ పాతుల పై షాపులు నడుపుతున్న వారితోనే శుభ్రం చేయించారు. పాదచారులకు ఇబ్బంది కలిగించేలా ఫుట్పాతులపై వెల్డింగ్ షాపులు ఏర్పాటు చేసినట్లయితే ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి షాపు మూసివేస్తామని హెచ్చరించారు.

## ఖాళీగా ఉన్న భూములలో పండ్ల తోటలు పెంచడానికి రైతులను ఒప్పించాలి.





**పద్మనాభం,ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

మండలంలో పలు గ్రామాలలో ఖాళీగా ఉన్న భూములలో పండ్లతోటలను పెంచడానికి రైతులను ఒప్పించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్యనారాయణరెడ్డి పలు కార్యాలయాల సిబ్బందికి సూచించారు. శనివారం వెలుగు కార్యాలయంలో ఉపాది,వ్యవసాయ,రెవిన్యూ శాఖ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖర్చులు భరించలేక గ్రామాలలో ఖాళీగా ఉంచిన భూములలో పూర్తి సబ్సిడీతో పండ్లతోటలను పెంచడానికి రైతులలో అవగాహన కల్పించాలని అన్నారు. దీంతో రైతులకు ఆదాయం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఇ జి ఎస్ పి డి ఆంజనేయులు, ఎపిఒ గౌరి, ఎ ఒ చలం, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విడిఎ విద్యార్థిని మరీష పూజిత

**గాజువాక,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :**



నేపాల్ లో నిర్వహించిన ఎస్ బి కె ఎఫ్ అంతర్జాతీయ క్రీడలు 2025 పోటీలలో విశాఖ డిఫెన్స్ అకాడమీ డిగ్రీ విద్యార్థిని మరీష పూజిత అత్యుత్తమ ప్రతిభను చూపింది. బి ఎస్సీ మూడవ సంత్సరం చదువుతున్న ఆమె పవర్ లిఫ్టింగ్ 52కేజీ ల విభాగంలో ప్రధమ స్థానం,అథ్లెటిక్స్ లో 100మీటర్స్, 200మీటర్స్, 400మీటర్స్ పరుగు పోటీలలో ప్రధమ స్థానం కైవసం చేసుకొని కళాశాల ప్రతిష్ట ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిందని సంస్థ యాజమాన్యం బండి శ్రీనివాసరావు,డి ఎస్ ఎస్ కృష్ణకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ కె సీతమహాలక్ష్మి , సిబ్బంది ఆమెకు అభినందనలు తెలియజేసారు. మరింత ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులుకు, కళాశాలకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## జీ మెయిన్స్ - 2025 ఫలితాలలో శ్రీ విశ్వవిద్యార్థుల విజయభేరి



**విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

జీ మెయిన్స్ 2025 ఫలితాలలో శ్రీ విశ్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయభేరీ మెఉగ్రించారు. ఉత్తరాంధ్రలోనే అత్యధిక ర్యాంక్స్ సాధించి విజయకేతనం ఎగుర వేశారు. విశాఖ విద్యాసంస్థ శ్రీ విశ్వవిద్యార్థులు వివిధ కేటగిరిలలో టి చరణ్ కార్తిక్ 311 ర్యాంక్, ఏ తారకరామ 407 ర్యాంక్ , సిహెచ్ వెంకటహేమ వర్తణ్ 586 ర్యాంక్ , బి షణ్ముకనాయుడు 648ర్యాంక్, వై రాజశేఖర్ 688 ర్యాంక్స్ సాధించారు. సాధారణ విద్యార్థులతో శ్రీ విశ్వ కాలేజీ అసాధారణ ఫలితాలను సాధించింది. . వేయి ర్యాంక్ లోపు 5మంది, 5వేలు ర్యాంక్‌లోపు 29మంది, వేయి ర్యాంక్ లోపు 47మంది విద్యార్థులు ఈ ఘనత సాధించారు. దాదాపు 247 మందికి పైగా విద్యార్థులు ప్రముఖ ఎన్ఐటి అండ్ ఐఐఐటి లలో సీటు పొందే ర్యాంక్స్ తెచ్చుకోవడం విశేషం అని ఈసందర్భంగా విశ్వవిద్యాసంస్థల చైర్మన్ కె ధర్మరాజు పాల్గొని ఈ ఘనత సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక , అధ్యపకేతర్ సిబ్బందిని అభినందించారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు అవసరం



**గాజువాక,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:**

ఎలక్ట్రానిక్ వ్యర్థాలైన పాడైపోయిన కంప్యూటర్లు, ఫోన్లు, బ్యాటరీలు, ప్రింటర్లు, వాషింగ్ మెషిన్లు మొదలైనవి పర్యావరణానికి ఎంతో హానికరం అని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురంలోని ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల సీసం, పాదరసం మొదలైన ప్రమాదకర పదార్థాలు భూమిలో కలిసి నేల, నీరు కలుషితం అవుతున్నాయని, ఇవి మానవ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఈ పదార్థాల వల్ల నరాలకు సంబంధించిన, మూత్రపిండాలకు సంబంధించిన అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని, ఇవి చివరకు క్యాన్సర్ కు కూడా దారి తీస్తున్నాయని అన్నారు. వీటిని తొలగించడానికి ప్రజలంతా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ- ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తీసుకునే కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రీసైక్లింగ్ యూనిట్ లను ప్రారంభించాలని అన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం వాలంటీర్లు స్థానిక పెద్దలు గ్రంథాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను భాగ్యలక్ష్మి అందరిచే చేయించారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో అధ్యాపకులు డి. మను ఎలక్ట్రానిక్ వ్యర్థాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి విద్యార్థినులను చైతన్యపరిచారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి,ఇతర ప్రోగ్రాం అధికారులు అంజలీదేవి, నదియా , సంధ్య , సిస్టర్ సుగంది ఇతర అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అక్రమాలు బయటపడతాయానే గోశాలపై రాజకీయాలు...

### . టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం ఏప్రిల్ 19 ప్రభాత వార్త :**



స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా. నూకరాజు మాట్లాడుతూ వైసిపీ ఐదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలతో పందికొక్కులా మేసి, ఎక్కడ వారు చేసిన పాపాలు బయట పడతాయోననివైకాపా నాయకులు నటవిశ్వరూపం చూపిస్తున్నారని గంటా. నూకరాజు విమర్శించారు. టిటిడిలో గోశాలపై జరుగుతున్న వైకాపా ఆరోపణలపై అక్కడ, ఇక్కడ అని తేడా లేకుండా సర్వం దోచుకొని గత ఐదేళ్లలో ఎన్నో పాపాలను మూటకట్టుకున్న వైసీపీ ప్రభుత్వం కూటమి ప్రభుత్వంపై, పవిత్ర టిటిడి పాలకమండలిపై విమర్శలు చేయడం మానుకోవాలని, రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో గోశాలలు లేకుండానే దాణా కొనుగోలు చేసామని కోట్ల రూపాయలు మెక్కిన విషయం బయటకు వస్తుందనే భయంతోనే ఈ రాద్దాంతం చేస్తున్నారని , పశువులకు నాశిరకం దాణా, నాశిరకం మందులు వాడిన ఘనత వారికే చెల్లుతుందని, నాశిరకం దాణా, మందులు వాడిన పాపానికి పదుల సంఖ్యలో గోవులు మరణిస్తే కనీసం విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారిని కూడా లోపలికి రాకుండా అడ్డుకున్న నాటి టిటిడి చైర్మన్ భూమన.కరుణాకర్ రెడ్డి దీనికి సమాధానం చెప్పలేదని, ఈ విషయాలు ఎక్కడ బయటపడతాయోనని ముందుగా చేసిన ప్లాన్ ప్రకారమే నటవిశ్వరూపం చూపిస్తున్న మీకు ఎటువంటి అవార్డులు ఇవ్వాలో తెలియడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. వయసు పైబడిన గోవులు మరణిస్తే వాటిపై రాద్దాంతం చేస్తున్నారని అన్నారు. సాక్ష్యాత్తు దేవుని ప్రీతిపరమైన లడ్డూలో కలిపిన నెయ్యి విషయంలో కూడా అక్రమాలు చేసిన ఘనత వైకాపా వారికే చెల్లిందని, కూటమి ప్రభుత్వంలో అన్ని దేవాలయాలకూ పూర్వవైభవం తీసుకొచ్చే పనిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని, మీరెన్ని నాటకాలు ఆడినా, తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదని, ఎంతటి వారికైనా శిక్ష తప్పదని ఈ సందర్భంగా గంటా.నూకరాజు హెచ్చరించారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు

### ఏఈ-వ్యర్థాలను తొలగించిన అధికారులు, ఉద్యోగులు

### ఏ67వ వార్డు పరిధిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 19 : ఈవేళ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో అధికారులు, ఉద్యోగులు మూడో శనివారం సందర్భంగా తమ కార్యాలయాల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు అంశం కావటంతో అన్ని కార్యాలయాల్లో వృథాగా వున్న ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను సేకరించి ఒక చోట పెట్టారు. ఈ-వ్యర్థాలను సేకరిస్తున్న జీవీఎంసీకి అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా కార్యాలయాల్లో పనిచేయకుండా వున్న కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఒకచోటకు చేర్చి అందజేసేందుకు చర్యలు చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో ఈ-వ్యర్థాల తొలగింపు ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి, ఏవో ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని పలు శాఖల అధికారులు, ఉద్యోగులు చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో డి.ఆర్.ఓ. ఇ-వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామంటూ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని ఈ-వ్యర్థాలను తొలగించి, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

**ఈ-వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయాలి : కలెక్టర్**

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా గాజువాక 67వ వార్డు పరిధిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ భాగస్వామ్యమయ్యారు. ఈ-వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని, కార్పొరేషన్ పరిధిలో ఈ-వ్యర్థాలను సేకరించే కేంద్రాలు నిరంతరం పని చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ఉత్సాహంగా భాగస్వామ్యం కావాలని, నిరంతరం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జీవీఎంసీ సీఎంవో నరేశ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అవంతి లో పారిశ్రామిక సంస్థల హెచ్.ఆర్ ల సదస్సు ...





**తగరపువలస ఏప్రిల్ 19 ప్రభాత వార్త :**

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ పారిశ్రామిక సంస్థల హెచ్.ఆర్ ల సదస్సును శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి.శ్రీనివాసరావు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు . అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీరు ఏ రంగములోనైనా రాణించాలంటే ముందస్తు ప్రణాళిక వేసుకొని ముందుకు సాగాలనీ, అప్పుడే ఏదైనా మీకు సాధ్యం అవుతుందనీ, మీ ఆలోచన విధానం పైన, అలాగే శక్తి సామర్థ్యముల మీదే మీ విజయం ఆధారపడి ఉంటుందనీ, మీలో ఎవరైతే భయాన్ని విడిచి ధైర్యముగా ముందుకు వెళతారో వాళ్ళు మాత్రమే విజయం సాధిస్తారని హితవు పలికారు. స్వామి వివేకానందను అందరూ ఆదర్శముగా తీసుకొని ముందుకు నడవాలని విద్యార్థులకు ఉపదేశించారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధన కోసము ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమైనదని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం డా" టి. స్వామి నాయుడు డైరెక్టర్ జే.ఎన్.టి.యూ మాట్లాడుతూ మీరు ముందుగా లక్ష్యాన్ని కలిగిఉండాలని, దాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలనీ, ఇండస్ట్రియల్ విజిట్స్, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్స్, వర్కుషాప్స్, ప్రాజెక్ట్ వర్క్స్ వలన సృజనాత్మకత మెరుగుపడుతుందని ఆయన తెలియచేసారు. కష్టపడి చదువుకొని మంచి ఉద్యోగం సాధించాలని, సులువుగా ఏదీ సాధ్యం కాదనీ, ప్రస్తుత ప్రపంచంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పైన ఎక్కువ ఉపాధి అవకాశములు కలిగి ఉన్నాయని మీరు వాటిని అంది పుచ్చుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. తదుపరి కోడి సునీల్ అసోసియేట్ డైరెక్టర్ - కస్టమర్ సక్సెస్ పార్ట్నర్ ఎంగేజ్మెంట్ అండ్ ప్రీ సేల్స్, అమజుర్ టెక్నాలజీస్ విశాఖపట్నం మాట్లాడుతూ ప్రస్తుతము వున్న పరిస్థితిలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అనేక రంగాలలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తుందనీ, ప్రతి ఒక్కరూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పైన నైపుణ్యత కలిగి ఉండాలని వారు చెప్పారు. అపోహలు వీడితేనే మీలో అజ్ఞానము తొలిగిపోతుందని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అవంతి రీసెర్చ్ ప్రిన్సిపాల్ గోవిందరావు, ప్లేసెమెంట్ అధికారులు డా. టి. శ్రీనివాసరావు, రూప్ సుందర్, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రామకృష్ణ మరియు వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో 160 మంది బాలికలకు సైకిల్స్ పంపిణీ ...

**భీమునిపట్నం ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**





దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం సుమారు 11 లక్షల రూపాయలు విలువగల 160 సైకిళ్ళను చిప్పాడ ,అన్నవరం పెద్దనాగమయ్యపాలెం, మూలకుద్దు, తూడెం పంచాయతీలలో 7, 8, 9 తరగతులలో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు దివిస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ వి. రమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ సైకిల్ సౌకర్యాన్ని చక్కగా వినియోగించుకొని ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని, ఉత్తీర్ణశాతం పెంపొంది ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సైకిళ్లను జాగ్రత్తగా నడపాలని బాలికలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాస్, సిఎస్ఆర్ మేనేజర్ సురేష్, మేనేజర్ ఆర్.ప్రసాద్, సిఎస్ఆర్ ప్రతినిధులు ఏ.శ్రీనివాస్ ,కే.నరసింహా, శేఖర్ బాబు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా కనిపించాలి: డిఆర్‌డిఏ పీడి 'శశిదేవి'



నక్కపల్లి,ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా తయారవ్వాలని అందుకు వారిని చైతన్య పరచాలని డిఆర్డిఏ పిడి శశిదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న వెలుగు కార్యాలయంలో శచీదేవి వెలుగు సిబ్బంది పనితీరు పై ముందుగా సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం కి సంబంధించిన జీవనోపాధి కొరకు వార్షిక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా జీవనోపాధికి రుణం తీసుకోవాలని అలా చేయడం వలన సభ్యురాలు ఆర్ధికంగా అభివృద్ధి చెందటం జరుగు తుందన్నారు. ప్రతీ మహిళ ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలని పిలుపునిచ్చారు. జీవనోపాధి మార్గాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఏరియా కో-ఆర్డినేటర్ సత్యవేణి, ఏపీఎం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలకు సర్వం సిద్ధం

నక్కపల్లి,ఏప్రిల్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను పాయకరావుపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు కోసం ఏర్పాట్లు చేసామని, ముందుగా శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం క్యాంప్ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ పేదలకు అందించే పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## డిఎల్ పురంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్

నక్కపల్లి,ఏప్రిల్ 19, ప్రభాతవార్త



మండలం లోనిదోనివాని లక్ష్మీపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపంలో శనివారం నిర్వహించారు. హై స్కూల్ రోడ్డు మీద ఉన్న చెత్తకుప్పలను పూర్తిగా తొలగించారు. ప్రహరీ చుట్టూ ఉన్న తుప్పలను కూడా తొలగించి పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఎంపీటీసీ సభ్యులు కొండ్ర కనకారావు, మాజీ సర్పంచ్ గింజాల లక్ష్మణరావు,గింజాల శ్రీను, బిజెపి నాయకురాలు నాగమణి, స్కూల్ కమిటీ చైర్మన్ ధూళి హరి ప్రసాద్ , మార్కెట్ కమిటీ మెంబర్ ఏడిద.సత్యనారాయణ, వాడపేట గరికిన సింహాద్రి, మెరుగు గోవింద, ధూళి పద్మ, దశరథ రాజు సూర్యనారాయణ రాజు పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ప్రమాదం.. నక్కపల్లిలో భారీ ర్యాలీ.!

నక్కపల్లి,ఏప్రిల్ 19, ప్రభాతవార్త



ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉందని డిఆర్‌డిఏ పిడి పాయకరావు పేట నియోజకవర్గం ప్రత్యేక అధికారి శచి దేవి, మండల స్థాయి ప్రత్యేక అధికారి ప్రసాద్‌లు అన్నారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నక్కపల్లి పట్టణంలో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఈవో పీఆర్డి మజ్జి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆవరణలో నిర్వహించిన స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర ఈ-వ్యర్థల కార్యక్రమంలో సిబ్బందితో కలిసి అయన పాల్గొన్నారు. ముందుగా ఎండిఓ, తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేసి సేకరించిన ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ పరికరాలను చెత్త బుట్టలో వేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మనం నివశిస్తున్న పనిచేస్తున్న పరిసరాలలో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ఇ-వ్యర్థాల సేకరణ, వాటి పునర్వినియోగం (రీసైక్లింగ్) పై ప్రజల్లో తగిన అవగాహన కలిగించడంతో పాటు వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేయనట్లయితే వాటి వల్ల వాతావరణానికి, మానవాళి ఆరోగ్యానికి వాటిల్లే ముప్పుపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతోందని వారు తెలిపారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినం వంటి లోహాలను వెలికితీయవచ్చన్నారు. ప్రతి ఉద్యోగి స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను ప్రతి ఉద్యోగి నిషేధించాలన్నారు. ఇ-వ్యర్థాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. సిబ్బంది తో కలిసి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో నక్కపల్లి సర్పంచ్ నేతల జయ రత్నకుమారి ఉప సర్పంచ్ వీసం రాజు తదితరుల సమక్షంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ఇ-వ్యర్థాలపై ప్రతిజ్ఞ చెయించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి పలు షాపు యజమానులకు అవగాహన కల్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చెత్త బుట్టలో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలను వాటిలో జిల్లా అధికారులతో పాటు మండల మండల స్థాయి అధికారులు సేకరించిన పరికరాలను అందులో వేశారు. అనంతరం మండలంలోని కాగిత సచివాలయాన్ని ప్రత్యేక అధికారి ప్రసాద్ పరిశీలించారు పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు, మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు మూర్తి, సిహెచ్. జయప్రకాష్, పివిపి రాజశేఖర్, నర్సింగరావు ,సచివాలయ, సిబ్బంది, అంగన్వాడీ, కార్యకర్తలు దుర్గారాణి, ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.





## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ





పాయకరావుపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

నేడు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ ప్రకాష్ తెలిపారు. కే సత్యసాయి శ్రీనివాస్ భగవాన్ 77వ ర్యాంకు సాధించాడని తెలియజేయడం జరిగింది. జేఈఈ అడ్వాన్స్‌కు 23 మంది అర్హత సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్ వి కె నరసింహారావు, ప్రిన్సిపాల్ వివిఎస్ఎస్ భానుమూర్తి, అకాడమిక్ ఇన్చార్జి డి శ్రీలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.

## కాగిత గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

నక్కపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త





మండలంలోని మండలంలోని కాగిత గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చివరి శనివారం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామం చుట్టూ తిరిగి చెత్తను సేకరించి సంపద కేంద్రానికి తరలించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించారు. ప్లాస్టిక్ వస్తువులు నిషేధం పైన పలు సూచనలు చేశారు. మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ పాల్గొని గ్రామస్తులకు పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తో పాటు సచివాల సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఏఎల్ పురంలో రన్ ఫర్ జీసస్

గొలుగొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏ ఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత ప్రారంభించారు. ఎల్ పురం నుండి పాత కృష్ణా దేవి పేట వరకు నిర్వహించిన కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ అంతోని రాజ్, పాస్టర్ నతానియాల్, పాస్టర్ టైటస్,పాస్టర్ యోహాను, అన్ని సంఘాల పాస్టర్ల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఏ ఎల్ పురం గ్రామం నుంచి పాత కే.డీ.పేట గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పాస్టర్స్ ఫెలోషిప్ తెలుగు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు వారు తెలియపరచినట్లు ప్రజలందరూ శాంతి సమాధానం, క్షమాపణ గుణం కలిగి ఉండాలని అన్నారు. గొలుగొండ మండలంలోని సంఘాల కాపరులు, సంఘస్తులు హాజరై ర్యాలీని విజయవంతం చేశారు. పాత కే.డి పేట చర్చిలో ప్రేమ విందును ఏర్పాటు చేయడం చేశారు.

## వాహనదారులూ.... పారాహుషార్

### అధికారిక వెబ్ సైటు ద్వారానే ఈ చలాన్ల చెల్లింపులు -అనధికార సైట్ల చెల్లింపులతో సైబర్ నేరాలు



అనకాపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

అధికారిక వెబ్ సైటు ద్వారానే ఈ-చలాన్లు చెల్లించా లని జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 2024 నుండి వాహన్ వెబ్‌సైట్ ద్వారా ఈ-చలాన్లు అమలులోకి వచ్చాయన్నారు. అప్పటి నుండి గత 6 నెలల్లో 9,000కి పైగా ఈ-చలాన్లు జారీ చేయబడ్డాయన్నారు. అయితే అందులో కేవలం 4,000 మంది మాత్రమే చెల్లించారని, మిగిలిన చెల్లించని ఈ-చలాన్ల కోసం అనకాపల్లి రవాణా శాఖ కార్యాలయం నుంచి ఫోన్ కాల్స్ చేయడం, షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు జారీ చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం కూడా ఈ ఛలాన్ల వసూళ్లపై దృష్టి సారించిందని, వాహనదారులు బాధ్యతాయుతంగా బకాయిలు చెల్లించాలని కోరారు. వాహన చలాన్లను చెల్లించేటప్పుడు అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్ అయిన ఈచాలన్ డాట్ పరివాహన్ డాట్ జీఓవీ డాట్ ఇన్ ద్వారా మాత్రమే చెల్లించగలరన్నారు. తమ వాహనాల మీద ఎన్ని ఈ-చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయో, సంబంధిత వివరాలను పరివాహన్ వెబ్బైట్‌లో ఓటీపీ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. అయితే కొంతమంది కార్స్ 24 వంటి మూడవ పక్ష యాప్స్ ద్వారా చెల్లించడం వల్ల సైబర్ మోసాలకు లోనయ్యే ప్రమాదం ఉందని, జాగ్రత్త వహించాలని కోరారు. చెల్లింపులు సకాలంలో చేయని పక్షంలో, సంబంధిత వాహనాలను బ్లాక్‌లిస్ట్ చేయబడతాయని, అందువల్ల దయచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా మీ చలాన్లు వాహనదారులు చెల్లింకాలని అనకాపల్లి జిల్లా రవాణాశాఖ అధికారి మనోహర్ గోపిశెట్టి కోరారు.

## గర్భిణులకు సీమంతం ఎంపీపీ భోకం సూర్యకుమారి

సబ్బవరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త



సబ్బవరం మండల ప్రజా పరిషత్ ఆవరణలో గల సమావేశ మందిరంలో ఏడవ పౌష్టిక ఆహార పక్షోత్సవం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంత కార్యక్రమం నిర్వహించారు, శనివారం గర్భిణులకు ఏడవ పౌష్టిక ఆహార పక్షోత్సవంకార్యక్రమాలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోకుం సూర్య కుమారి రామినాయుడు హాజరు కాగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో డబ్బులు వెచ్చించి గర్భిణీ స్త్రీలకు మొదటి దశ నుండి రెండు సంవత్సరాల వరకు అంటే వెయ్యి రోజుల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించటం లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషణ ట్రాకర్‌లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయటం కమ్యూనిటీ అథారిటీ నిర్వహించి కార్యక్రమం సి.ఎం.ఏ.ఎం అమలు చేయడం ద్వారా పిల్లలలో పోష కాహార లోపంనినివారించడం ,పిల్లలలో ఉబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకో నేల చేయడం వంటి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుందని అంతేకాక గర్భం దాల్చిన స్త్రీలు మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని ఎటువంటి ఒత్తులకు లోన్ అవ్వకూడదని తెలిపారు. గర్భిణీ స్త్రీలకుసీమంతకార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిడి లక్ష్మి కొండా జి, తాసిల్దార్ పీ చిన్ని కృష్ణ ,ఎంపీడీవో పి పద్మజ, ఐసిడిసి పిఓ పి లలిత కుమారి ,ఎంఈఓ2 రాజేంద్ర బాబు ,సర్పంచులు పడాల వెంకటరమణ, బండారు శ్రీను, బలిరెడ్డి కనకరాజు, ఐసిడిఎస్ సభ్యులు పీహెచ్ఈ స్వర్ణలత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్య ముద్దు- ఆత్మహత్య వద్దు



సబ్బవరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

సబ్బవరంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం, మొదటి సంవత్సరం బిఏ చదువుతున్న కర్రి అప్పలనాయుడు శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మరణానికి శాంతి చేకూర్చే విధంగా, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, రెండు నిమిషాల మౌనాన్నివహించి, ఆవిద్యార్థితో ఉన్న జ్ఞాపకాలనిఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆత్మహత్యల పరివ్యసానాలు గురించి ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్దేశించి ప్రిన్సిపల్ డా. బి సీతాలక్ష్మి తెలియజేస్తూ, యుక్త వయసులో విద్యార్థులకు కలిగే వ్యామోహం, ప్రేమ ఒకటి కాదని, చదువే అన్నిటికీ చక్కనిపరిష్కారాన్ని ఇస్తుందని, కాబట్టి విద్య పట్ల జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా కోరారు. ఒక మరణం వెనక కుటుంబం శోకం, ఒక మిత్రుని బాధ, సమాజానికి తీరని లోటు ఉంటుందని, దయచేసి విద్యార్థులు ఎవరుఇటువంటి మరణాలకులోనుకాకూడదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, డా.వివి గోపాలకృష్ణ, డాక్టర్ ఎం రత్న ప్రకాష్, ఎం గోవిందరావు కె ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం- ఈ- వేస్ట్‌పై అవగాహన ర్యాలీ

గొలుగొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ బెస్ట్ పై అవగాహన ర్యాలీ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మేజర్ పంచాయతీ ఏల్ పురంలో ఈ వేస్ట్ సేకరణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు డిఎల్‌డి ఓ సత్యనారాయణ తెలిపారు. ప్రతి నెల మూడో శనివారం జరుగు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో నిర్వహిస్తూ వస్తున్నామని, నూతనంగా ఈ - వేస్ట్ మేనేజ్మెంట్ ఈ కార్యక్రమంలో ఈ- వేస్ట్ నిర్వహించు విధానంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు ప్రభుత్వ కార్యాలయాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్వాడి ఆశ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞను చేయించారు. వాడి పారేసిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల అనర్థాలను వివరిస్తూ కాలుష్య నివారణకు- వ్యర్థాలను బయట పార వేయకుండావద్ద క్లాప్ మిత్రులకు ఈ వేస్ట్ కలెక్షన్స్ సెంటర్ కు అందించాలని కోరారు. అదేవిధంగా తడి చెత్త ,పొడి చెత్తను వేరు చేసి అందించాలని, ప్లాస్టిక్ నిషేధం పై వివరించారు. ఎల్ పురంలో ఈ వేస్ట్ సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఈ ఓ పి ఆర్ డి కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ రకాలు , వాటి నిర్వహణపై ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఎల్ పురం మేజర్ పంచాయతీ పాకలపాడు తో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ రోజ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది క్లబ్ మిత్రాలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా నూతన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా బాధ్యతలు చేపట్టిన చిన్నం శెట్టి రాజు ని, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను బహుకరిస్తూ, నూతన పదవిలో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం విశాఖపట్నం జిల్లా జడ్జి కార్యాలయంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది. న్యాయ వ్యవస్థలో విశిష్ట స్థానాన్ని అధిరోహించిన చిన్నం శెట్టి రాజు నియామకం, విశాఖపట్నం జిల్లా పరిపాలనకు గౌరవ సూచికగా భావిస్తున్నామని ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ పరస్పర సమన్వయంతో సమాజానికి మెరుగైన న్యాయం అందించగలమని తెలిపారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత

### మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు

పాయకరావుపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో జయ ప్రకాశరావు,ఈఓపిఆర్డి సిహెచ్ శేఖర్, పంచాయతీ ఈవో శివరాంల ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ,దుర్గ కాలనీలలో శనివారం ఆయన టిడిపి నాయకులతో కలిసి వీధులలో స్వచ్ఛంద పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ నివాసిత ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం మనందరిపై వున్నదని మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూటూరు శ్రీనివాసరావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విలియం కేరి ఎంపీటీసీలు కసింకోట సత్తిబాబు, వేములపూడి అప్పారావు, ఆ పార్టీ నాయకులు జూరెడ్డి ప్రసాద్,గంపల చినరాజు, అంజురి దుర్గాప్రసాద్,సురా సుబ్రహ్మణ్యం,ఎల్లపు అప్పారావు, వార్డ్ సభ్యులు పల్లా ప్రసాద్, పంచాయతీ సిబ్బంది కుమార్ స్వామి సహా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ విద్యతోనే సాంకేతికత వృద్ధి



మాకవరపాలెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో పాలిటెక్నిక్-2025 నమూనా పరీక్షలు నిర్వహించారు. పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అవంతి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ మేరకు శనివారం అవంతి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వి.ప్రసాద్‌రావు అధ్యక్షతన పాలిటెక్నిక్ నమూనా పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అవంతి కళాశాల ప్రిన్సిపల్ సి మోహన్ రావు చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు. ప్రిన్సిపాల్ మోహన్ రావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విజయవాడ అనే సాంకేతికత వృద్ధి చేసుకునేందుకు ఎంతో అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ప్రసాద్ రావు మాట్లాడుతూ అవంతి పాలిటెక్నిక్ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఏప్రిల్ 30వ తేదీన జరిగే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షలలో ప్రతి విద్యార్థులు ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు. నమూనా పాలిటెక్నిక్ పరీక్షలలో ప్రథమ బహుమతి సాధించిన 96 మార్కులు సాధించి జి.వైష్ణవి(బూరుగుపాలెం), రూ.2000, ద్వితీయ బహుమతిగా 93 మార్కులతో సాయి తేజస్విని (మాకవర పాలెం) రూ.1500 మూడవ బహుమతిగా 88 మార్కులు సాధిస్తూ జి.రాజేష్ (రావికమతం) రూ.1000 నగదు బహుమతి గెలుపొందారు. పాలిటెక్నిక్ నమూనా పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపల్ మోహన్ రావు చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. నమూనా పాలిటెక్నిక్ పరీక్షల్లో వివిధ మండలాలకు చెందిన 186 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అవంతికలశాల పరిపాలనాధికారి డానియల్ రాజు పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

మాకవరపాలెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల పట్ల కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు (సర్వం) అన్నారు. ఈ మేరకు శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరోజ రమణమ్మ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఎంపీపీ సర్వేశ్వరరావు (సర్వం) కలిసి అభినందనలు తెలియజేశారు. మాకవరపాలెం మండల పరిషత్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సర్వేశ్వరరావును అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి తమ అభినందనలు తెలియజేశారు. తనను కలిసేందుకు వచ్చిన అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి ఎంపీపీ సర్వం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచి, ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని తు.చా తప్పకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. తను కలిసి అభినందనలు తెలియజేసిన అంగన్వాడీ కార్యకర్తలకు ఎంపీపీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అంగన్వాడీ కార్యకర్తల సంఘం అధ్యక్షులు ధనమ్మ, మండలంలోని అంగన్వాడి కేంద్రాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పురంలో పౌష్టికాహార పక్షోత్సవం



గొలుగొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

గొలుగొండ సెక్టార్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాన్ని ఏ ఎల్ పురంలో సూపర్ వైజర్ శ్రీ సత్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణీలు బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టికి ఆహారం అందించే విధానాన్ని వివరించారు. వెయ్యి రోజుల ప్రణాళిక నువ్వు పాటించాలని అప్పుడే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు. పౌష్టికాహార లోపంతో తలెత్తే అనర్థాలపై అవగాహన పెంచుకోవాలని అంగన్వాడీల ద్వారా అందించే సూచనలు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా పాటించాలని అన్నారు గర్భిణీలు బాలింతలు, కిషోర్ బాలికలు ఈ విషయాన్ని పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఆరోగ్యంవంతమైన జీవన శైలిని అలవర్చుకోవాలన్నారు. తద్వారా జీవన శైలిలో ఆవశ్యకతను పెంపొందించుకోవాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది పిల్లలు గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## పోలీసుల శ్రమదానంతో 'స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్'

అనకాపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి స్వచ్ఛత కీలకమైన అంశం అన్న భావనతో, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా విశేష శ్రమదానం నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ పరిశుభ్రత కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో జరిగింది. ఎస్పీ నాయకత్వంలో జిల్లా పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల నిలుపు ప్రాంతాలు, రికార్డు గదులు మొదలైనవి శుభ్రపరచడం జరిగింది. సిబ్బంది చెత్త తొలగించి, మొక్కల చుట్టూ ఉన్న కలుపును, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "స్వచ్ఛతే ఆరోగ్యానికి నాంది. ప్రజలలో ఈ భావనను బలపరచడం పోలీసుల సహజమైన సామాజిక బాధ్యత," అని పేర్కొన్నారు. "పోలీసులు కేవలం న్యాయాన్ని కాపాడే వారే కాదు, సమాజ మేలు కోసం ముందుండే నాయకులు కూడా," అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో, కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలని, తమ చుట్టూ వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణంలో చెత్త నిర్వహణకు ప్రత్యేక డస్ట్ బిన్లను ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటడం వంటి చర్యలపై దృష్టి పెట్టారు. అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ వి.విష్ణు స్వరూప్, ఏ.ఓ రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మీ, ఎస్.రమేష్, ఎస్సైలు రమణయ్య, సురేష్ బాబు, విశ్వనాథం, గిరి తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట

### జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్



పాయకరావుపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీటు వేస్తున్నట్లు జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ అన్నారు. రాష్ట్ర హెూం వ్యవహారాలు, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు అధ్యక్షతన మండలంలోని సత్యవరం గ్రామంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలతో కలిసి ఆయన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి ల చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, కంకిపాటి వెంకటేష్,బొంది కాశీ విశ్వనాథ్,చిక్కాల శ్రీను, వేముల పూడి అప్పారావు,దువ్వ శ్రీనివాస్, ఆ పార్టీ శ్రేణులు ఏనుగుల చిన్న, కీర్తి సీతారాం, వడ్డాది వాసు, ఆచంటి దొరబాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంకల్ప్ క్లీన్ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగస్వాములు కావాలి

మాకవరపాలెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంకల్ప లో భాగంగా ఈ- వేస్ట్ మేనేజ్మెంట్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అవంతి ప్రిన్సిపాల్ సి మోహన్ రావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ ఈ-వేస్ట్ మేనేజ్మెంట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవంతి ఎన్ఎస్ఎస్ ఎన్సిసి యూత్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. ప్రతి నెల మూడో శనివారం ఎన్సిసి ఎన్ఎస్ఎస్ విభాగ సభ్యులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం పట్ల అభినందన వ్యక్తపరిచారు. ఈ-వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమం లో భాగంగా ఎలక్ట్రానిక్ ప్రయోగశాలలో ఎలక్ట్రానిక్ వేస్ట్ లను సహకరించి స్టోరేజ్ గదిలో భద్రపరచడం శుభ పరిణామం అన్నారు. వేస్ట్ వస్తువుల నుండి పునరుత్పాదనగా తిరిగి వస్తువులుగా అరచి ఉపయోగించాలో ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ విభాగాధిపతి గణేష్, ఎన్సిసి విభాగాధిపతి హరి కిరణ్ రెడ్ క్రాస్ సమన్వయకర్త రామకృష్ణ, ఎన్ ఎస్ ఎస్ నోడల్ అధికారి టి. గోపి అధిక సంఖ్యలో విద్యార్థులు అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యం : సర్పంచ్ శారద



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

పరిశుభ్రంతోనే ఆరోగ్యం ఉంటుందని అరకు సర్పంచ్ శారద అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అరకు సంత గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ నివారణ అందరి భాగ్యసభ తోనే నివారణ సాధ్యపడుతుందని ఆమె అన్నారు. అరకు సంత బయలు గ్రామంలో ప్లాస్టిక్ నివారణకు అందరూ సహకరించాలని ర్యాలీతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ,విఓపిఆర్డి విజయ్, పంచాయతీ కార్యదర్శులు వలీ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న క్రైస్తవులు

### పాడేరులో ఘనంగా రన్ ఫర్ జీసస్సమాజంలో శాంతి స్థాపనే లక్ష్యం

పాడేరు,ఏప్రిల్19,ప్రభాతవార్త



సమాజంలో ప్రేమ, శాంతిస్థాపనే లక్ష్యంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు లో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆరాధన టీవీ యాజమాన్యం పిలుపుతో గత 14 సంవత్సరాలుగా చేస్తున్న ఈ కార్యక్రమం బిషప్ సిహెచ్.దైవకృప పర్యవేక్షణలో పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్, యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జరిగింది. పాస్టర్ శామ్యూల్ జాన్ ప్రార్థన చేయగా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవిప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. గీతాలాపనలు, ప్రసంగాలు, ప్రార్థనలు చేస్తూ ఆర్ టిసి కాంప్లెక్స్ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ మీదుగా సుంద్రుపుట్టు జంక్షన్ చర్చి వరకు సాగింది. యుసివైఏ ఫౌండర్, చీఫ్ ఆర్.జాన్, పాస్టర్స్ వి.మోసెస్, ఎం.బాబురావు, పి.ఫ్రెడ్రిక్, జి.తిమోతి, వైవై రత్నం, పి.డేవిడ్, ఎస్.అబ్రహం, కెవి సుధాకర్, పాల్ బిల్లీ గ్రేహం, బ్రదర్ జె.సైమన్ సింహా చలం, తదితరులు యేసు పునరుత్థానమును గూర్చి ప్రసంగించారు. కార్యక్రమంలో పాస్టర్స్ సిహెచ్. బుచ్చయ్య, ప్రేమ్ కుమార్, ఎం.డానియల్, వి.మత్స్యరాజు, వి.జాషువా, యోబు, యుసివైఏ ప్రతినిధులు బి.ఎలీషారావు, కె.భాస్కరరావు, కె.సత్యారావు, ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, గ్లోరియస్, సంజీవ్, ఆయా సంఘాల పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

## గత వైసిపి ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి శూన్యం

### మాజీమంత్రి, టీడీపీ అరకు పార్లమెంటరీ అధ్యక్షులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, ఏప్రిల్19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి శూన్యమని కనీసం అభివృద్ధికి నిధులు కేటాయించలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉండేదని వైసీపీపై మాజీ మంత్రి అరకు పార్లమెంటు అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కేవలం భూములు దోచుకోవటం దొంగలు ఊర్లు ఊర్లు పంచుకున్నట్టు దోచుకొనే పనిలోనే వైసిపి ప్రభుత్వం ఉండేదని ఇష్ట రాజ్య పరిపాలన చేసే వారిని కనీసం ఆరోజు ఎమ్మెల్యేగా కూడా మంత్రులకు గౌరవం ఇవ్వలేని పరిస్థితుల్లో గత జగన్ ప్రభుత్వం ఉండేదని ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయడంలో పూర్తిగా గత జగన్ ప్రభుత్వం విఫలమైందని కనీసం రాష్ట్రంలో ఒక్కరి కంటే ఒకరికి ఇల్లు ఇవ్వలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉండేదాన్ని ఒక్కరికి కూడా ఒక పెన్షన్ గాని రేషన్ కార్డు గాని ఇవ్వలేని దుస్థితి గత వైసిపి ప్రభుత్వంలో అందరూ చూసామని అందుకే ప్రజా ప్రభుత్వాన్ని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని ప్రజలు మెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమంతో పాటు నిధులు కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని వైసీపీ గత పాలనలో కార్మికులందరూ రోడ్డు మీద పడ్డారని నిరుద్యోగులకు కనీసం ఉద్యోగం ఇచ్చిన పరిస్థితి లేదని త్వరలో కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంపెనీలు పెట్టి తద్వారా 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏ మారుమూల గ్రామంలో వెళ్లిన సిమెంట్ ఇల్లులు కట్టుకుంటున్నారని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేస్తున్నారని ప్రభుత్వము అంటే కూటమి ప్రభుత్వాన్ని చూసే ఎవరైనా నేర్చుకోవాలని ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించే బాధ్యత నారా చంద్రబాబు నాయుడు తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దశ దిశ చూపించేది ఒక్క చంద్రబాబు నాయుడునని ఈ సందర్భంగా మాజీ మంత్రి టిడిపి అరకు పార్లమెంటరీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, ఎంపీటీసీ కొమ్మరమ, మహిళా నాయకులు మహేశ్వరి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, క్లస్టర్ ఇన్చార్జి త్రినాథ్, పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులకు రామాయణ మహాకావ్యం నుంచి ఉత్తరకాండంపై అవగాహన శిక్షణ

పాడేరు,ఏప్రిల్19,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రంపాడేరులో ప్రసిద్ధ గిరి కైలాస క్షేత్రం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద వేసవి సెలవుల్లో రామాయణ మహాకావ్యం నుంచి ఉత్తరకాండంలో కొంత భాగం విద్యార్థులకు అవగాహన, అవగాహన పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఇస్కాన్ గురువు శ్రీ మధుర శ్యామ్ దాసు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా వచ్చేవారికి రామాయణం విశిష్టతను భారతీయ సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని వివరించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టడంసిందిగా, సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యాత్మిక సేవా బృందం సభ్యులు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు మేజర్ పంచాయితీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ అవాస్.. ఈ వేస్టేజ్ సేకరణ



పాడేరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ అవాస్ కార్యక్రమంలో భాగంగా పాడేరు మేజర్ పంచాయతీ కేంద్రంలో ఈ వేస్టేజ్ సేకరించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాడేరు పట్టణం అంతా ఈ వేస్టేజ్ సేకరణలో పాల్గొని అనంతరం ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి ఉప సంచాలకులు ఎల్.రజని, జిల్లా పంచాయితీ అధికారి లవరాజు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.విశ్వామిత్ర, ఈఓపీఆర్ అండ్‌ఆర్డీ ఆర్.వి.ఎస్.రమేష్, పంచాయితీ సిబ్బంది, విద్యార్థులు, వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

### పశ్చిమ బెంగాల్లో హిందువులపై జరుగుతున్న

## దాడుల నుంచి విముక్తి కల్పించాలి : విశ్వ హిందూ పరిషత్

పాడేరు, ఏప్రిల్19, ప్రభాతవార్త



బెంగాల్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ అల్లూరి జిల్లా పాడేరులో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రతినిధులు కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేసి జిల్లా కలెక్టర్ కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వీహెచ్పీ ప్రతినిధులు మాట్లాడుతూ బెంగాల్లో హిందువుల పై జరుగుతున్న దాడులను అరికట్టలేని లేని పక్షంలో హిందువులు అందరూ ఏకమై తిరగబడే రోజు వస్తుందని వారు హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్లో తక్షణమే రాష్ట్రపతి పాలన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి జిల్లా అధ్యక్షులు కూడా రామకృష్ణ పరమహంస, జిల్లా సంఘటన కార్యదర్శి ఈరే మల్లిబాబు, జిల్లా ధర్మ ప్రచార ప్రముఖ్, రేమెల అప్పలరాజు, వర్తన లక్ష్మయ్య, బి.రామమూర్తి. కె.రాంబాబు విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రం చేసిన ఐటిడిఏ అధికారులు

పాడేరు,ఏప్రిల్19, ప్రభాతవార్త



స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం.వేంకటేశ్వర్లు, ఐటిడిఏ సిబ్బంది కార్యాలయం పరిసరాలను శనివారం శుభ్రం చేసారు. ఐటిడిఏ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్ధాలను తొలగించారు. సిబ్బంది కంపోస్టుగుంట శుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, ఏపిఓ పిడబ్ల్యుసిటీ పి.రాములు, పి ఐయు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, ట్రైకార్ సహాయకులు సీతా రామయ్య, వెలుగు ఏపి ఎం ఏ. ఎస్.ప్రసాద్ ఏ ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పొంచి ఉన్న ప్రమాదం..

### స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం అందరూ కృషి చేద్దాం.. చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్




చింతూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో ప్రమాదం పొంచి ఉందని, ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వ్యర్థాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు వాటిని ఇళ్ల వద్దనే ఉంచు కోకుండా గ్రామపంచాయతీకి అప్పగించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చింతూరు ఐటీడీఏ నుంచి చింతూరు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఎలక్ట్రికల్ వ్యర్థాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించడంతోపాటు ప్లాస్టిక్ వ్యర్థలు, ఎలక్ట్రికల్ వ్యర్థల వల్ల ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయో ప్రజలకు సూచించారు. ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ వ్యర్థాల్లో ఉండే వివిధ రకాల లోహాలు ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపెడతాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ర్యాలీ అనంతరం చింతూరు సెంటర్లో మానవహారం నిర్వహించి స్వర్ణాంధ్రప్రదేశ్ -స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞను ప్రతి ఒక్కరి చేత చేపించారు.చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వభరతతో పాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య, ఏపీవో జనార్దన్ రావు, ఏవో రాజ్ కుమార్, ఐటిడిఏ ఈఈ మురళి, సిడిపిఓ విజయ గౌరీ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన 'ఈ వ్యర్థాలపై' అవగాహన..!

### మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించిన సర్పంచ్, సచివాలయ సిబ్బంది

కొయ్యూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని 23 గ్రామ సచివాలయాల పరిధిలో స్థానిక సర్పంచులు, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, వెలుగు, అంగన్వాడి, ఎన్ఆర్ఈజీ ఎస్ సిబ్బంది నేతృత్వంలో ఈ వ్యర్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వ్యర్థాల సేకరణ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రత్యేక ర్యాలీలు నిర్వహించి,ఈ వ్యర్థాలను సేకరించారు. ఈ వ్యర్థాల వలన కలిగే అనర్థాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో స్థానిక సర్పంచ్ పీటా సింహాచలం, పారిశుధ్య కార్మికులు,సచివాలయ సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, వెలుగు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొని ప్రత్యేక అవగాహన ర్యాలీ చేపట్టి, ఈ వ్యర్థాలను సేకరించారు.

## 'పోషణ పక్వాడ' పై ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయి కార్యక్రమం




కొయ్యూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

శనివారం కొయ్యూరు సిడిపిఓ విజయ కుమారి నేతృత్వంలో స్వచంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంతో పాటు పోషణ పక్వాడా పై కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ స్థాయి కార్యక్రమం నిర్వహించారు. పోషణ పక్వాడాలో 1000 రోజుల ప్రత్యేకత గురించి గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రతలు గూర్చి అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ తెలియచేసారు. ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు కనకమహాలక్ష్మి,బాలామణి,సునీత,కొండమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

## జేఈ మెయిన్స్‌లో సత్తాచాటిన పాడేరు యువకుడు

పాడేరు,ఏప్రిల్19,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా పాడేరు పట్టణం నీలకంఠ నగర్ చెందిన సమర్ధి నందవర్ధన్ నిహాల్ అనే యువకుడు జేఈ మెయిన్స్‌లో సత్తా చాటి 98.4 పర్సంటైల్ సాధించాడు. దేశవ్యాప్త ఎస్టి కేటగిరీలో 137 ర్యాంక్ వచ్చింది. సమర్ధి రఘు ఊర్వసి దంపతుల పెద్ద కుమారుడు. మన్యం జిల్లాపార్వతీపురం జోగంపేట ఏపీ ట్రైబల్ గురుకుల కళాశాలలో ఇంటర్ చదువుతూ ఆన్లైన్ కోచింగ్ లో జేఈ మెయిన్స్ లో మంచి ర్యాంకు సాధించాడు. ఇంటర్ ఎంపీసీలో 959 మార్కులు వచ్చాయి.పార్వతీపురంలో జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి విద్యార్థి,అయన తండ్రి మర్యాదపూర్వకంగా కలవగా మంత్రి విద్యార్థికి శాలువా కప్పి అభినందించారు.

## ఈ వ్యర్థాల సేకరణ రీసైక్లింగ్ స్వచ్ఛతాంధ్ర థీమ్పైపై విద్యార్థులకు అవగాహన



పాడేరు,ఏప్రిల్19,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం, కళాశాల విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛత ఆంధ్రలో భాగంగా ఈ వ్యర్థాల సేకరణ రీసైక్లింగ్ స్వచ్ఛతాంధ్ర థీమ్పై పాడేరు ప్రభుత్వ డిగ్రీ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డా.వనము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ ఈ వ్యర్థాల సేకరణ వాటిని సురక్షిత పద్ధతులలో రీసైక్లింగ్ చేయడం అనే థీమును ఈ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమానికి ఎంచుకున్నట్లు తెలిపారు. ఐక్య సి కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ రెడ్యూస్ రీ యూస్ రీసైకిల్ ఈ వ్యర్థ సేకరణ యువత సేకరించాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించడము ద్వారా సర్కులర్ ఎకానమీ సాధ్యమవుతుందని, ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఈ వేస్ట్ సేకరణ కేంద్రం కళాశాలలో ఏర్పాటు చేశామని ఇందులో లైబ్రరీ కళాశాల ఆఫీసులో కంప్యూటర్ ల్యాబ్‌లో ఉన్న ఈ వేస్ట్‌ను సేకరించి నిల్వచేసామని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్.రసూల్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున యువత ఎన్జీవోలు కార్పొరేట్ సంస్థలు ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి.రమేష్ బాబు, డాక్టర్ జానకిరామ్,సిహెచ్ అచ్యుతరావు, కళాశాల సిబ్బంది, అధ్యాపకేత్ర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యం. ఎల్. ఎస్ గోడౌన్లు పర్యవేక్షణ రెవిన్యూ అధికారులకే : డి.యం.పార్వతీశం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 19, ప్రభాత వార్త



మండల స్థాయి సివిల్ సప్లైస్ గోడౌన్ ల పర్యవేక్షణ రెవిన్యూ శాఖ అధికారులు చూడటానికి అధికారిక ఆదేశాలు ఇప్పటికే వచ్చాయని రంపచోడవరం జి. సి. సి. డివిజనల్ మేనేజర్ పార్వతీశం అన్నారు. శనివారం జడ్డంగి గ్రామంలో ఉన్న యం. ఎల్. ఎస్ గోడౌన్ ను ఆయన తనిఖీ చేసి రికార్డులు ప్రకారం స్టాకు ను చూసారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం మండలం దేవరపల్లి సమీపంలో బఫర్ గోడౌన్ ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఒకేసారి 30వేల టన్నుల నిత్యావసర వస్తువులు నిల్వ చేసుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ గోడౌన్లు వినియోగం లోకి వస్తే రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గల జి. సి. సి. డిపోలకు సరుకులు సకాలంలో చేరే అవకాశం ఉంటుందని అన్నారు. రంపచోడవరం, మారేడుమిల్లి గోడౌన్లు అవసరం ఉండదని తెలిపారు. జడ్డంగి గ్రామ శివారున జి. సి. సి. పెట్రోలు బంకు నిర్మాణ జాప్యంపై సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, పెద్దలు సింగిరెడ్డి రామకృష్ణ గణజాల తాతారావు లు డి. యం ను అడుగగా జాతీయ రహదారి ఎత్తుగా ఉండటంతో బాటు బంకు నిర్మాణ స్థలం మట్టితో నింపాల్సి ఉందని అన్నారు. ఈవిషయం పై జడ్డంగి సచివాలయంలో ఉన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ కు డి. యం తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ కాంట్రాక్టర్ సహకారం అవసరం ఉందని ప్రజాప్రతినిధులు, పెద్దలకు డి. యం వివరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ డి. యం పార్వతీశం, తహసీల్దారు ఏ సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, గోడౌన్ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జడ్డంగిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 19, ప్రభాత వార్త




శనివారం జడ్డంగి గ్రామంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పాస్టర్లు విలియం రాజు, దావీదు, పాస్టర్స్ పెలోషిప్ రీజినల్ ఎగ్జిగ్యూటివ్ మెంబర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం ఏడు గంటలు నుండి తొమ్మిది గంటలు వరకూ జడ్డంగి మూడు రోడ్లు సెంటర్ నుండి ప్రధాన రహదా రులపై బైక్ ర్యాలీగా కార్యక్రమం సాగింది. ఈసందర్భంగా పాస్టర్ దావీదు మాట్లాడుతూ జీవితంలో అనేక అనవసర విషయాలు కోసం పరుగులు తీస్తామని, దేవుని కొరకు చేసే పరుగు రన్ ఫర్ జీసస్ అని అన్నారు. యేసుక్రీస్తు సర్వలోక రక్షకుడని పాస్టర్లు జోషఫ్, వెంకటరమణ లు అన్నారు. మూడు రోడ్లు జంక్షన్ నుండి వాల్మీకి నగర్, రైసు మిల్లు ఏరియా, చైతన్యనగర్, ప్రధాన రహదారులు మీదుగా ర్యాలీ జరిగింది. ఈకార్యక్రమంలో విలియం రాజు, దావీదు, నవీన్ కుమార్, రెవ రెండ్ డా. బొల్లెం వెంకటరమణ, సి. హెచ్. జోషఫ్, జీవన్, శ్యామ్, సంతోష్ కుమార్, రాజ్ కుమార్, రూబెన్, విక్టర్ బాబు, విజయ్ బాబు, రాజ్ కుమార్, చిరంజీవి (జీవన్ కుమార్ ), పొన్నాలు, బారీగా దైవజనులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం డిగ్రీ కళాశాలలో 'ఈ వేస్ట్ మేనేజ్మెంట్' పై సదస్సు



కొయ్యూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "ఈ వేస్ట్ మేనేజ్మెంట్"అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డా. కర్రి సుధ అధ్యక్షతన శనివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మూలపేట పంచాయితీ సర్పంచ్ ఆర్.వెంకట లక్ష్మి, పంచాయతీ సెక్రటరీ రవీంద్ర హాజరై, ఈ వేస్ట్ వల్ల వచ్చే దుష్ఫలితాలను వివరించారు. ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ- భూమి మీద పెరిగిపోతున్న 'ఈ వేస్ట్' జీవరాశి మనుగడకు ప్రమాదమని, 'ఈ వేస్ట్'ని జాగ్రత్తగా భద్రపరిచి రీసైక్లింగ్ చేసి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో విద్యార్థులంతా భాగస్వాములు కావాలని కోరారు. మనమంతా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ ను సాధించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో మాథ్స్ లెక్చరర్ పి.మంగమ్మ, జువాలజీ లెక్చరర్ డా. బి.కృష్ణ, కెమిస్ట్రీ లెక్చరర్ డా. ఎం. శ్రీవిద్య, ఫిజిక్స్ లెక్చరర్ డా. డి సి హెచ్ రాజబాబు (స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ఆఫీసర్), ఇంగ్లీషు లెక్చరర్ పుష్ప, ఎకనామిక్స్ లెక్చరర్ డా. శ్రీనివాస్, కామర్స్ లెక్చరర్ శేఖర్, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ రమణ, పలువురు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదాం..

హుకుంపేట, ఎప్రిల్ 19, ప్రభాతవార్త



ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ వెంకట పూర్ణిమ కోరారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ప్లాస్టిక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన పంటలు నాశనమై, నీరు కలుషితమై అనేక రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతుందని, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు వలన పంటలు పండక రైతులు సైతం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన కలిగే నష్టాలపై గ్రామాలలో అవగాహన తప్పనిసరి అవసరమని అన్నారు. వ్యాపారులందరూ ప్లాస్టిక్ నిషేధించడానికి అందరు సహకరించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ప్లాస్టిక్ పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వం విధించిన ప్లాస్టిక్ నిషేధాన్ని అతిక్రమించి వాడినట్లు అధికారులు దృష్టికి వచ్చినట్లయితే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందరూ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ ఈశ్వర్ రావు, కార్యదర్శి సత్యనారాయణ, ఏవో సన్యాసిరావు, అంగన్వాడి సూపర్వైజర్ అప్పల నరస ,వీఆర్పీ రామయ్య ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించాలి...!

### దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి - అవగాహన కార్యక్రమంలో అధికారుల స్పష్టీకరణ

కూనవరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా కూనవరం మండలంలో పలు శాఖల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నివారించేందుకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలను, అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అధికారులు మాట్లాడారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు అంటే విస్మరించబడిన ఎలక్ట్రానిక్, విద్యుత్ పరికరాలు, రసాయనాలు వేడెక్కినప్పుడు వాతావరణం లో సీస%శీ%, జింక్, బేరియా వంటి రసాయనాలు విడుదలై భూతాపాన్ని పెంచడమే కాక మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయన్నారు. భూజల కాలుష్యానికి కూడా దారితీస్తుందన్నారు. అనంతరం మండల రెవెన్యూ, మండల ప్రజా పరిషత్, సచివాలయం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రామాంజనేయ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సురేష్, విఆర్ఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే కోతుల గుట్ట వద్ద ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ బాబు, డాక్టర్ తేజ, డాక్టర్ శ్రీనివాస రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొని ప్రతిజ్ఞ నిర్వహించారు. అలాగే స్థానిక అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి కరుణాకర్ వ్యర్థాల వలన కలిగే అనర్థాలను అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ నిర్వహించారు. అటవీశాఖ ఎఫ్ బి ఓ దుర్గా భవాని గీసిన చిత్రం ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు అనిల్ కుమార్, సాయి వెంకటరమణ, ఎఫ్ బి ఓ లు జంపన్న, సుబ్బయ్య, రమేష్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో మలేరియా నివారణ చర్యలు ప్రారంభం

కూనవరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



కూనవరం మండలంలో మలేరియా నివారణ చర్యలు ప్రారంభమయ్యాయి. అల్లూరి జిల్లా కూనవరం మండలంలో మలేరియా ప్రబలుతోంది.. ఈ నేపథ్యంలో మారుమూల గ్రామాలైన పాలగూడెం, మెట్ట రామవరంలలో మలేరియా నివారణ చర్యల్లో భాగంగా దోమల మందును పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నుండి ప్రారంభించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. రాబోయే సీజన్ ను దృష్టిలో ఉంచుకొని ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అలాగే మండలంలో ముందస్తుగా కొన్ని గ్రామాలను గుర్తించడం జరిగిందని, వీటిలో బోదునూరు, కూళ్లపాడు, కన్నాపురం, రామచంద్రాపురం, పైడిగూడెం, భైరవపట్నం గ్రామాల్లో దోమల మందును పిచికారి చేయడం జరుగుతుందని పోలవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజీవ్ తెలిపారు. వైద్యాధికారితో పాటు హెల్త్ సూపర్వైజర్ డి. శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు రామకృష్ణ, ఏఎన్ఎం దివ్యభారతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నాటు సారా నిర్మూలనే లక్ష్యం : ఎక్సైజ్ సీఐ సంతోష్ కుమార్

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ప్రారంభించిన నవోదయం టు పాయింట్ జీరో కార్యక్రమంలో భాగంగా జనవరి 2025 నుండి ఇప్పటివరకు అరకు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉన్న డుంబ్రిగుడ, అనంతగిరి, అరకు వ్యాలీ మండలాల్లో 65 నాటు సారా కేసుల్లో 750 లీటర్లు, ఒక ఆటో వాహనం సీజ్ చేసి 40250 లీటర్ల బెల్లపు పిలుపును ధ్వంసం చేసి 43 మందిని అరెస్టు చేసి రెమెంటుకు తరలించడం జరిగిందని అరకు సర్కిల్ ఎక్సైజ్ సీఐ సంతోష్ కుమార్ శనివారం పత్రికా ప్రకటనలు విడుదల చేశారు. నాటు సార విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పూర్తి సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14405 సంప్రదించాలని ఆయన కోరారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు..

ఎటపాక, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని పురుషోత్తపట్నం,నెల్లి పాక గ్రామాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నెల్లి పాక ఫారెస్ట్ రేంజర్ అధికారి యం.వి.యస్ వి మూర్తి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని అన్నారు. స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకున్నారు అని,ప్రతి నెల మూడవ శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఎక్కడ పడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు.అందుచేత ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరు ముందుకు రావాలి అని అన్నారు. అలాగే ఈ వేస్టేజ్ రీసైక్లింగ్ కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను అందరిచేత చేయించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ -వ్యర్థాలు.. ఆరోగ్య అనార్థాలు

### అవగాహన లోపంతో ఆరోగ్యానికి తీవ్ర నష్టం : అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



చింతపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త.

ఎలక్ట్రానిక్ -వ్యర్థాలపై అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి, అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించిన ప్పుడే ఈ వ్యర్థాలను అదుపు చేయవచ్చునని, అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ – వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం మండల కేంద్రమైన చింతపల్లిలో శనివారం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ గౌడ్ తో కలిసి పర్యటించిన ఆయన మండల కేంద్ర మైన చింతపల్లిలో ఏర్పాటు చేసిన ఈ – వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమంలో స్టాల్ ను జాయింట్ కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. భూకంపాలు , వరదలు, వచ్చినప్పుడు జరిగే ప్రమాదాల కంటే ఈ వ్యర్థాలు వలన సంభవించే హానికరమే ఎక్కువగా ఉందన్నారు. దీని ప్రభావంతో ప్రజలు అనారోగ్య%శీ% నకు గురవ్వడమే కాకుండా చివరకు చనిపోయే అవకాశం లేకపోలేదని, పరిశోధనలు తెలుపుతున్నా యన్నారు. రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ నగరాల్లో పేద ప్రజలు ఈ – వ్యర్థాల బారిన పడి ఆరోగ్యాలను పాడు చేసుకోవడమే కాకుండా చివరకు ప్రాణాలను సైతం కోల్పోవలసి వస్తుందన్నారు.. అవగాహన లోపంతోనే ఈ వ్యర్థాల బారిన పడి, అనేక ఇబ్బందులకు గురవుతున్న వారిలో పేద ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారన్నారు., ఈ వ్యర్థాల వలన కలిగే నష్టాలపై గ్రామాలలోని ప్రతి గృహనికి అవగాహన పెంచేందుకు ప్రజాప్రతినిధులు ,అధికారులు సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ వ్యర్థాల వలనజరుగుతున్న నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసినప్పుడే ఇది సాధ్యపడు తుందన్నారు. ఈ వ్యర్థాలను అరికట్టడమనేది ఏ ఒక్కరితోనో సాధ్యమయ్యే పరిస్థితి లేదన్నారు. వ్యర్థాలను పూర్తిస్థాయిలో నిర్మూలించ డానికి అధికారులకు ప్రజల నుండి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ప్రతినిత్యం గృహాలలో వినియోగించే విద్యుత్ బల్బులు, బ్యాటరీలు, పాడైన టీవీలు, సెల్ ఫోన్ న్ ఇతరత్రా వాటి వల్ల చాలా ప్రమాదం పొంచి ఉందని, అప్రమత్తంగా ఉండకపోతే క్యాన్సర్ బారిన పడి మరణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. సహజంగా ఏజెన్సీలో క్యాన్సర్ బారిన పడినవారు ఉండరని, అయితే తాజా సర్వేలు జిల్లా వ్యాప్తంగా 1200 మంది పైచిలుకు క్యాన్సర్ బారిన పడినట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. ఈ వ్యర్థాలపై ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండి వాటి నుండి అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి అభిషేక్ గౌడ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడో శనివారము జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు ఇందులో భాగంగా ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయో గించ కుండా ఉండేలా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డేశ్వరి మాట్లాడుతూ పాడేరు లో జరిగే మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు ప్రభుత్వం తరపున ఏ విధంగా సహాయ సహకారాలు అందించుతున్నారో ,అదే మాదిరిగా చింతపల్లిలో ఈనెల 24 తారీకు నుండి ప్రారంభమయ్యే శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పండగ ను కూడా ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చింతపల్లి మండల అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి స్థానిక సర్పంచ్ దురియ పుష్పలత లు మాట్లాడారు. మండలంలో నెలకొన్న మంచినీటి సమస్య, పారిశుధ్య కార్మికుల కోసం కలెక్టర్కు మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిందిగా వారు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ని కోరారు.ఈ కార్యక్రమానికి జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో యుఎస్పి శ్రీనివాసరావు సిడిపిఓ జివి రమణ, మండల విద్యాశాఖ అధికారులు పి.బి.వి ప్రసాద్, బోడం నాయుడు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తోపాటు తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు బుజ్జి బాబు, బాలకృష్ణ , కూటమి పార్టీలకు చెందిన నాయ కులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సచివాలయంల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఈ వ్యర్థాలపై ర్యాలీని నిర్వహించారు.

## యూనిక్ హాస్పిటల్ వారి సేవలు అభినందనీయం



హుకుంపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

యూనిక్ హాస్పిటల్ వారి సేవలు అభినందనీయమని మాజీ మంత్రి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరుగుతున్న వారపు సంతలో యూనిక్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జరుగు సంతలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గిరిజనులకు అమూల్యమైన సేవలు అందిస్తున్న యూనిక్ ఆసుపత్రి సిబ్బంది సేవలు ఎంతో గొప్ప వన్నారు. వారానికి ఒక్కసారి జరుగు వారపు సంతకు గిరిజనులు తాము పండించిన పంటలు తీసుకుని వచ్చి వాటితో వచ్చిన డబ్బులతో తమకు కావలసిన సరుకులు కొనుక్కుంటారన్నారు. చాలీచాలని కూలి డబ్బులతో తమ పొట్టకూటి కోసం ఖర్చు చేస్తున్నారు తప్ప, తమ ఆరోగ్యం గురించి డబ్బులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అలాంటి పేద గిరిజనులకు ఈ వైద్య శిబిరం ఎంతో వరం లాగ ఉపయోగపడుతుందన్నారు. సుదూర ప్రాంతాలలో ఉన్న గిరిజనులు ఆసుపత్రి కి వెళ్లాలంటే ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన విషయమని , అంతగా రవాణా సౌకర్యం లేని గ్రామాలు కూడా ఉన్నాయని వారు ఆసుపత్రికి వెళ్లాలంటే ఒక రోజు ప్రయాణం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి సమయంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజారోగ్యంపై సంతల్లో ప్రచారం జరగవలసిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. వారు సంతల్లో నిర్వహిస్తున్న యూనిక్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని , ఇటువంటి చక్కటి అవకాశాలను వినియోగించుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాకూరి సర్పంచ్ బాకూరి వెంకటరమణ రాజు, టిడిపి సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తులసీరావు, మండల కార్యదర్శి సిరగం సూర్యకాంతం, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి, తామర సత్యనారాయణ, జ్ఞాన ప్రకాష్, మండల మీసాలధ్యక్షులు చప్పలి శంకర్రావు, ఎంపీటీసీ కొమ్మరమ మాజీ సర్పంచ్ మద్దిరత్నాలమ్మ మహిళా నాయకులు సత్యవతి, మాజీ సర్పంచ్ వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా పాంగి. మల్లికార్జునరావు ఎంపికపై మండల కాంగ్రెస్ నాయకుల హర్షం

### మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

### -ముంచంగిపుట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు





ముంచంగిపుట్టు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలంలో నూతనంగా ఎన్నికైన జాతీయ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున రావు కు ముంచంగి పుట్టు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినం దనలు తెలియజేస్తూ పాంగి మల్లికార్జునరావును మండల పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముంచంగిపుట్టు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ హర్షం వ్యక్తం చేశారు. మల్లికార్జున రావు అభినందనలు తెలియజే సారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు గుర్తించి నమ్మకంతో తనకు మండల బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు శతకం బుల్లి బాబు, అరకు అసెంబ్లీ ఇన్చార్జి గంగాధర్ స్వామిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ముంచంగిపుట్టు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముందు ముందు అనేక పార్టీ కార్యక్రమాలు విస్తృతం చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి అభివృద్ధికి కార్యకర్తలు అందరూ సహకరించి బలపరిచి నట్టు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంగి ప్రసాద్ బోడ్డ రాజు రమేష్ కామేశ్వరరావు మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## లాగరాయి గ్రామం కోయవీధిలో త్రాగునీటి ఇబ్బందులు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



లాగరాయి గ్రామ రామాలయం కింద కోయ వీధిలో త్రాగునీటి ఇబ్బందులు పడుతున్నట్లు బోడి అమరేష్ గాంధీ, పొట్లబోయిన శాంతి తెలిపారు. జలజీవన్ మిషన్ లో ఈవీధికి వేసిన కొళాయిలు ఒక నెలరోజులు మాత్రమే పని చేసి ఆగిపోయాయని అన్నారు. వీధిలో ఉన్న ఒక చేతి పంపు వద్ద నీటి కోసం ఉదయం నుండే బారులు తీరి నీటిని పట్టుకోవాల్సి వస్తోందని మహిళలు అన్నారు. సర్పంచ్ గనిలక్ష్మిని ప్రభాతవార్తతో ఫోన్లో మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు నీటి సమస్యపై నిధులను వెచ్చించామని అన్నారు. అవిధికి రూ.22 లక్షలతో నూతన త్రాగునీటి పథకం మంజూరైనదని తెలిపారు. ప్రస్తుతం నీటి సమస్య ను పరిష్కారించడానికి ఎస్టిమేషన్లు వేయించామన్నారు. ఈవిషయంపై పంచాయితీ కార్యదర్శి వరహాలును ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా సర్పంచ్ సమాచారంతో వెళ్లి చూడటం జరిగిందన్నారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కారిస్తామన్నారు.

## చింతపల్లిలో షటిల్ టోర్నమెంట్ ప్రారంభం :గిరిజన సంక్షేమ మాజీ మంత్రి బాలరాజు



చింతపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త.

గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి లో షటిల్ టోర్నమెంట్ ను గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు స్థానిక సీఐ వినోద్ బాబు తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే తన ముఖ్య ఉద్దేశమని, షటిల్ టోర్నమెంట్ శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా గుండె సంబంధిత ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. టోర్నమెంట్లో క్రీడాకారులు నైపుణ్యాలను పరీక్షించుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ పోటీలలో విజయం సాధించిన జట్లకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయభారతి తో కలిసి విజేతలకు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దురియ హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, పోతురాజు బాలయ్య, ఎస్ఐ లు వెంకటేశ్వరరావు, వెంకటరమణ, ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కోరాబు బాలం పడాల్, ఎంపిటిసి సభ్యురాలు ధారలక్ష్మి, చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి సత్యనారాయణ (సతీష్) ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న గడ్డ బ్రిడ్జి దగ్గర మహేంద్ర సుప్రో వాహనం దగ్ధం



చింతపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త

చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళ్తున్న మహేంద్ర సుప్రోవిక్స్ (టాటా మ్యాజిక్) ఏపీ 39 టిఎన్ 9664 గల వాహనం దగ్ధమైన సంఘటన మండలంలోని చిన్నగడ్డ గ్రామ సమీపన చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం రేవు పోలవరం ప్రాంతానికి చెందిన మహేంద్ర సుప్రో పాసింజర్ వాహనం చింతపల్లి ప్రాంతానికి వచ్చి తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళుతుండగా చిన్నగడ్డ గ్రామ సమీపన మలుపు వద్ద వాహనం క్రింద భాగం నుండి పొగలు రావడంతో వాహనం నడుపుతున్న వ్యక్తి గమనించాడు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ వాహనాన్ని చాకచక్యంగా నిలుపుదల చేసి డ్రైవర్ ప్రాణాలను రక్షించుకున్నాడు. మంటలు చెలరేగిన సమయంలో వాహనంలో ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మంటలు ఎగిసి పడడంతో చింతపల్లి నర్సీపట్నం ప్రధాన రహదారిలో వాహనాలు సుమారు రెండు గంటల పాటు రాకపోకలకునిలిచిపోయాయి. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పరిసరాల పరిశుభ్రత... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడొద్దు.. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్



రాజవొమ్మంగి, ఏప్రిల్ 19, ప్రభాత వార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అస్సలు వినియోగించవద్దని మండల ప్రత్యేకాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ అన్నారు. శనివారం జడ్డంగి, రాజవొమ్మంగి గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. జడ్డంగిలో ర్యాలీని నిర్వహించారు. ఈ వ్యర్థాలు భవిష్యత్తుకు మీ పాత పరికరాలు అవసరం లేదని, రీ సైకిల్ చేయడానికి ఉపయోగపడతాయని అంబేద్కర్ అన్నారు. మానవహారాన్ని నిర్వహించి, దుకాణాలు వద్ద నిరూపయోగ ఎలక్ట్రికల్ వస్తువులను సేకరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అంబేద్కర్, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, సర్పంచులు కొంగర మురళీ కృష్ణ, గొల్లపూడి రమణి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ, సి. డి. పి. ఓ ఎల్. దేవమణి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, సింగిరెడ్డి రవి, హెచ్. యం. రాజు, యానాపు పద్మ, దబ్బకోట చిన్నతల్లి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుబ్బయ్యమ్మ, పంచాయితీ కార్యదర్శులు నాగేశ్వరరావు, సంధ్యారాణి, వాసంశెట్టి గంగాధర్, ఐసి డి. ఎస్ సూపర్ వైజర్ అమ్మిరాజు, వీఆర్వో నానాజీ, సచివాలయ ఉద్యోగులు ఆనంద్ కుమార్, ప్రసన్న, దుర్గాదేవి, రమణ, ప్రవీణ్, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణు, సతీష్, అంగన్వాడీ వర్కర్లు, ఆశలు, విద్యార్థినులు పాల్గొన్నారు. జడ్డంగిపి హెచ్.సిలో డా.నాగార్జున ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ను చేశారు. జడ్డంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్. యం. వి. శైలజ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. హెచ్. యం. వి.శైలజ, వార్డెన్ కారం సత్యనారాయణమ్మ.- సత్యవతి, వెంకటరత్నం, వినయ, లక్ష్మమ్మ, శ్రీదేవి, జోత్స్న,విష్ణు, నూకరత్నం, పద్మ, దుర్గాదేవి, సత్యనారాయణ రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు

## ప్రాణం తీసిన ఈత సరదా..



### ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్స్య గెడ్డలో మునిగి మృత్యువాత పడ్డ గిరిజన యువకుడు

### -నడుమూరు గ్రామంలో అలముకున్న విషాదఛాయలు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని ఏనుగు రాయి పంచాయతీ నడుమూరు గ్రామంలో ఈత సరదా ఓ నిండు గిరిజన యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది. స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొడుతూ ఆనందంగా గడుపుదా మనుకుంటే మృత్యువు మత్స్య గెడ్డ రూపంలో ఓ నిండు గిరిజన యువకుడి ప్రాణాన్ని బలి తీసుకుంది. దీంతో ముంచంగిపుట్టు మండలం నడుమూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై జె రామకృష్ణ స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలో గల ఏనుగు రాయి పంచాయతీ నడుమూరు గ్రామానికి చెందిన సిరగం. వంశీకృష్ణ (18) తన స్నేహితులు కవెర్ల. భూపతి రాజు, సిరగం. మణికంఠ, సిరగం .సిద్ధార్థ, కవెర్ల. జగదీష్ వర్మ, సిమిలియ. శ్రీనులతో కలిసి శనివారం మధ్యాహ్నం ఎండ వేడి అధికంగా ఉండ దంతో కుమ్మిగూడా గ్రామ సమీపంలో గల మత్స్య గెడ్డలో సరదాగా స్నేహితులతో కలిసి ఈత కొడదామని గెడ్డకు వెళ్లారు. అందరూ కలిసి ఈత కొడుతుండగా వంశీకృష్ణ మాత్రం ప్రమాదవశాత్తు గెడ్డలో మునిగిపోయాడు. దీనిని గమనించిన తోటి స్నేహితులు వంశీ కృష్ణ మునిగిపోయిన ప్రాంతంలో తీవ్రంగా గాలించారు. ఫలితం లేకపోవడంతో జరిగిన సంఘటనపై వెంటనే నడుమూరు గ్రామం లో ఉన్నవారికి సమాచారం అందించారు. దీంతో నడుమూరు, ఏనుగు రాయి, గాదెల బూరుగు, రాజుల పుట్టు, కుమ్మిగూడా, గ్రామా లకు చెందిన గిరిజనులు గిరిజన యువకులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని నాటు పడవ సహాయంతో మత్స్య గడ్డలో వంశీ కృష్ణ మునిగిపోయిన ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. గంట తర్వాత ఎట్టకేలకు వంశీకృష్ణ మృతదేహాన్ని బయటకు తీశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జే రామకృష్ణ సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. జరిగిన సంఘ టనపై స్థానికులను ఈతకు వెళ్లిన స్నేహితులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక సిహెచ్ సికి తరలించారు. ఇంటర్ పూర్తి చేసి డాక్టర్ చదివిద్దాము అనుకున్న తమ రెండవ కుమారుడు వంశీ ఇలా బుచ్చి మత పడడంతో మృతుడు వంశీ తల్లిదండ్రులు జానకమ్మ నాగరాజులు, బంధువులు మృతదేహం వద్ద గుండెలు అవిశేలా రోదించడం స్థానికులను అక్కడ ఉన్న వారిని కలచివేసింది. పోస్టుమార్టం అనంతరం వంశీ మృతదేహాన్ని నడుమూరు గ్రామానికి తరలించారు. ఈ విష యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు. సంఘటన జరిగిన కుమ్మిగూడా మత్స్య గెడ్డ వద్దా ఇప్పటివరకు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని ఆ ప్రాంతమంతా ఊబి ఉండే ప్రాంతమని స్థానికులు చెబుతున్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత

### మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు



పాయకరావుపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో జయ ప్రకాశరావు,ఈఒపిఆర్డి సిహెచ్ శేఖర్, పంచాయతీ ఈవో శివరాంల ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ,దుర్గ కాలనీలలో శనివారం ఆయన టిడిపి నాయకులతో కలిసి వీధులలో స్వచ్ఛంద పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ నివాసిత ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం మనందరిపై వున్నదని మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూటూరు శ్రీనివాసరావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విలియం కేరి ఎంపీటీసీలు కసింకోట సత్తిబాబు, వేములపూడి అప్పారావు, ఆ పార్టీ నాయకులు జూరెడ్డి ప్రసాద్,గంపల చినరాజు,అంజురి దుర్గాప్రసాద్,సురా సుబ్రహ్మణ్యం,ఎల్లపు అప్పారావు,వార్డ్ సభ్యులు పల్లా ప్రసాద్, పంచాయతీ సిబ్బంది కుమార్ స్వామి సహా సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ షెడ్లకు పరిహారం ఇస్తే.. పదేళ్ల క్రితం నిర్మించిన వాటికి పరిహారం ఇవ్వండి : వీసం డిమాండ్



నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఏపిఐఐసి నిర్వాశితుల కోసం ఏపిఐఐసివారు మండలంలోని పెద బోదిగల్లం లో కొనుగోలు చేసిన భూముల్లో కొద్దిరోజుల క్రితం ఆ ప్రాంతానికి చెందిన అధికార పార్టీ వారు ఏర్పాటు చేసుకున్న షెడ్లులకు ఏపిఐఐసి అధికారులు లక్షలాది రూపాయలు నష్టపరిహారం చెల్లించారని ఇది చాలా దారుణం అని రాష్ట్ర కాపు కార్పోరేషన్ మాజీ డైరక్టర్, వైఎస్సార్సీపి సీనియర్ నేత వీసం రామకృష్ణ విమర్శించారు. శనివారం ఆయన నక్కపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ షెడ్డులకు అధికారులు నష్టపరిహారం చెల్లించిన భూములు లో ఉన్న షెడ్లు రెవిన్యూ పరంగా వివాదాంలో ఉన్నాయని వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించాలని అన్నారు. ఇటీవలే తామంతా కలసి సదరు భూముల సమస్యను ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చి పరిష్కరించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈభూములకు సంబందించి పంచాయతీ జరిగిన సమయంలో భూముల్లో ఎటువంటి షెడ్లు నిర్మించలేదని చెప్పారు. తాజాగా ఏర్పాటు చేసిన షెడ్లకు అధికారులు సంబంధిత అధికార పార్టీ నాయకులకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తారు ప్రశ్నించారు. ముగ్గురు రైతులకు సుమారు రూ.23 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించడం దారుణమన్నారు. ఈ విషయంపై థర్డ్ పార్టీ విచారణ జరపాలని వీసం డిమాండ్ చేశారు. షెడ్లకు నష్టపరిహారం చెల్లింపుల వ్యవహారంలో తాము కోర్టును, లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామన్నారు. నష్టపరిహారం పొందిన రైతు అధికార పార్టీకి చెందిన వారు కావడంతో నష్టపరిహారం ఇవ్వడం సరైనది కాదని ఆరోపించారు. ఈ విషయాన్ని ముగ్గురు పేరున రూ.23 లక్షలు నష్టపరిహారం చెల్లించినట్లు తహసీల్దార్ ప్రకటించడం దారుణమన్నారు. చందనాడ, తమ్మయ్యపేట, గ్రామాల్లో ఏపిఐఐసి వారు సేకరించిన భూముల్లో రైతులు పదేళ్ల క్రితంనుంచే ఇటువంటి షెడ్లు వేసుకున్నా రని వీరి ఎందుకు పరిహారం చెల్లించలేదని ప్రశ్నించారు. అలా చెల్లించినట్లయితే వీరికి కూడా చెల్లించాలని వీసం అధికారులకు సూచించారు. తక్షణమే ఏపీఐఐసీ మండలంలోని బల్క్ డ్రగ్స్ గాని మిగతా పారిశ్రామిక వాడకు సంబంధించి సేకరించిన భూముల్లో ఉన్న షెడ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులంతా గత 10 ఏళ్లనుంచి అధికారులు చుట్టు తిరుగుతున్నా ఒక్క పైసా కూడా పరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. . పునరావాసం కోసం సేకరిస్తున్న భూముల్లో రాత్రికి రాత్రే వేసిన షెడ్లకు లక్షలాది రూపాయల నష్టపరిహారం చెల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. నిర్వాశితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో కూడా పక్షపాతం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై తాము న్యాయపోరాటం చేస్తామన్నారు.

## నర్సరీలో మొక్కలు సంరక్షణలో జాగ్రత్తలను పాటించాలి.. రవీంద్ర దామ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న రీత్యా అటవీ నర్సరీలో మొక్కలు సంరక్షణలో జాగ్రత్తలను పాటించాలని డి. ఎఫ్. ఓ రవీంద్ర ద్వామా సిబ్బందికి సూచించారు. శనివారం రాజవొమ్మంగి రేంజ్ పాపంపేట అటవీ నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొక్కలకు నీటి సంరక్షణను పరిశీలించారు. రాబోయే సీజన్ కు మొక్కలు పెంపకానికి సిద్ధం చేయాలన్నారు. అటవీ క్షేత్రాధికారిణి ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్ అర్జునుడు, బీట్ ఆఫీసర్ బాపిరాజు,సిబ్బంది పాల్గొన్నారు.


వార్త CLASSIFIEDS వార్త

FOR SALE

★ 2 BHK, 750 sqft, దక్షిణ ముఖం, ఇటీవలే పునరుద్ధరించబడింది, TW Parking Only. కృష్ణరాయపురం Main Road నుండి 100 మీటర్ల దూరం. ఫోన్: 9985711731.

(Ro.No. 48791)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



यूनियन बैंक / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రావికమతం బ్రాంచ్, డి.నెం.1, మెయిన్ రోడ్డు, రావికమతం, అనకాపల్లి-531025.
ఫోన్: 08934-226688, ఇ-మెయిల్ : ubin0819182@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు:
1 శ్రీ సానుబిల్లి అప్పలనాయుడు, తండ్రి: యస్. అప్పలస్వామి, హెచ్. నెం: 5-99, దాసరయ్యపాలెం, రావికమతం మండలం, గుడివాడ, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్-531025 (ఋణగ్రహీత).
2 శ్రీ సానుబిల్లి గణేష్, తండ్రి: యస్. అప్పలనాయుడు, హెచ్. నెం: 5-99, దాసరయ్యపాలెం, రావికమతం మండలం, గుడివాడ, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్-531025 (సహ-ఋణగ్రహీత).
3 శ్రీ. సానుబిల్లి సూర్యనారాయణ, తండ్రి: యస్. అప్పలనాయుడు, డి. నెం: 44-16-7/9, చిన్నవీధి, అన్నపూర్ణమ్మ పేట, రాజమండ్రి అర్బన్, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533101 (సహ-ఋణగ్రహీత).

డియర్ సార్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి వసూలు కొరకు శ్రీ సానుబిల్లి అప్పలనాయుడు కు చెందిన ఆస్తి అమ్మకం.

బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రావికమతం బ్రాంచ్, డోర్ నెం.1, మెయిన్ రోడ్డు, రావికమతం, అనకాపల్లి జిల్లా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది 13.12.2024న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్-2002 యొక్క 6 / 8 వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి గారు ఆస్తిని తేది 29.03.2025న స్వాధీన పరుచుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వ్డు ధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు & వ్యయాలు చెల్లించినచో, ఆస్తి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు & సదరు చట్టం 13(8) సెక్షన్ మేరకు మీ తనఖా ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా (ప్రస్తుతం అనకాపల్లి జిల్లా), చోడవరం ఎస్ఆర్ఓ, మూరుపాక గ్రామం మరియు గ్రామ పంచాయతీ, దాసరయ్యపాలెం, సర్వే నెం. 40-17 నందు ఎ. 0.10 సెంట్లులో నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు: తూర్పు: మారిన రాజు యొక్క భూమి, దక్షిణం: రాజబాబు యొక్క భూమి, పడమర: కరణం తాతలు యొక్క భూమి, ఉత్తరం: ఆర్ & బి రోడ్డు.

తేది: 07.04.2025
ప్రదేశం: రావికమతం

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



కెనరా బ్యాంక్ Canara Bank
మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ (13844)
డి.నెం.49-52-5/4, శ్రీ కన్య టవర్స్, శంకరమఠం రోడ్డు, శాంతిపురం, విశాఖపట్నం-530016. ✆ 9440905181

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సర్ఫేసీ చట్టం-2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: M/s. ఇంటిగ్రిటీ మైనింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఆఫీస్ చిరునామా: డి.నెం. 9-1-252/10, ఫ్లాట్ నెం.17, 5వ అంతస్తు, బాలాజీ టవర్స్, ఆశీలమెట్ట జంక్షన్, రామాటాకీస్ రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003. ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు: (1). శ్రీమతి గరికపాటి శ్వేత, భర్త: కోయ ప్రవీణ్, నివాసం 2-10-768, బ్యాంక్ కాలనీ, సుబేదారి, హనుమకొండ, వరంగల్, తెలంగాణ-506001. (2). శ్రీ. ఉదయ్ భాస్కర్ కొండవీటి, తండ్రి: కొండవీటి వి యస్ ఎస్ పి చౌదరి, 8-1-299/23, వెటర్నరీ కాలనీ, GNITS కళాశాల దగ్గర, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ-500008.

హామీదారు(లు): (1). శ్రీమతి గరికపాటి శ్వేత, భర్త: కోయ ప్రవీణ్, నివాసం 2-10-768, బ్యాంక్ కాలనీ, సుబేదారి, హనుమకొండ, వరంగల్, తెలంగాణ-506001. (2). శ్రీ. ఉదయ్ భాస్కర్ కొండవీటి, తండ్రి: కొండవీటి వి యస్ ఎస్ పి చౌదరి, 8-1-299/23, వెటర్నరీ కాలనీ, GNITS కళాశాల దగ్గర, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ-500008. (3). శ్రీమతి కొండవీటి సుశీల, భర్త: కొండవీటి వి యస్ ఎస్ పి చౌదరి, 8-1-299/23, వెటర్నరీ కాలనీ, GNITS కళాశాల దగ్గర, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ-500008. (4). శ్రీమతి అల్లూరి ఇందిర, భర్త: లేటు ఎ. గంగ రాజు, హెచ్.నెం. 9-4-86/63, సాలార్‌జంగ్ కాలనీ, టోలిచౌకి, హైదరాబాద్, తెలంగాణ-500008. (5). శ్రీ అల్లూరి సతీష్, తండ్రి: అల్లూరి గంగ రాజు, నివాసం 9-4-84/73, కాకతీయ నగర్, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ-500008. (6). శ్రీమతి పి వి పద్మ కుమారి, భర్త: పి. శేషగిరి రావు, ఫ్లాట్ నెం. 002, గ్రౌండ్ ఫ్లోర్, సుందర్ ఎన్‌క్లేవ్, సైంటిఫిక్ నర్సరీ దగ్గర, 1వ ఎ మెయిన్ రోడ్, 14వ క్రాస్, డాలర్స్ కాలనీ, ఆర్ఎంవి ఎక్స్‌టెన్షన్ II స్టేజ్, బెంగళూరు, కర్ణాటక- 560094. (7). శ్రీ. పి రాజా గణేష్ రాయుడు, తండ్రి: పి. శేషగిరి రావు, #3, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం 001, సుందర్ ఎన్‌క్లేవ్, 1వ ఎ మెయిన్ రోడ్, 14వ క్రాస్, డాలర్స్ కాలనీ, ఆర్ఎంవి ఎక్స్‌టెన్షన్ II స్టేజ్, బెంగళూరు, కర్ణాటక-560094. (8). శ్రీమతి పి లక్ష్మీ ప్రియాంక, తండ్రి: పి.శేషగిరి రావు, #3, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం 001, సుందర్ ఎన్‌క్లేవ్, 1వ ఎ మెయిన్ రోడ్, 14వ క్రాస్, డాలర్స్ కాలనీ, ఆర్ఎంవి ఎక్స్‌టెన్షన్ II స్టేజ్, బెంగళూరు, కర్ణాటక-560094.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ: M/s. ఇంటిగ్రిటీ మైనింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్స్ శ్రీమతి గరికపాటి శ్వేత, భర్త: కోయ ప్రవీణ్, నివాసం 2-10-768, బ్యాంక్ కాలనీ, సుబేదారి, హనుమకొండ, వరంగల్, తెలంగాణ-506001, శ్రీ. ఉదయ్ భాస్కర్ కొండవీటి, తండ్రి: కొండవీటి వి యస్ ఎస్ పి చౌదరి, 8-1-299/23, వెటర్నరీ కాలనీ, GNITS కళాశాలదగ్గర, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ-500008 మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ.10,82,19,745.19 (అక్షరాల పది కోట్ల ఎనభై రెండు లక్షలు పంతొమ్మిది వేల ఏడు వందల నలభై ఐదు రూపాయలు మరియు పంతొమ్మిది పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 26.05.2021 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 09-08-2021, 27-08-2021 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) మరియు ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు చెల్లించవలసిన బకాయి రూ. 12,73,28,583.32/- (అక్షరాల పన్నెండు కోట్ల డబ్బై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై మూడు రూపాయలు మరియు ముప్పై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసీ చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థిరాస్తి వివరములు:

1. విశాఖపట్నం, గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, షీలానగర్ దగ్గర, శ్రీ సాయిబాలాజీ నగర్, నరవ గ్రామము, సర్వే నెం. 7/4ఎస్ 4 పార్ట్, వుడా యల్‌పి నెం.1/2008, టిడి నెం.3072 నందు 800 చ॥గ॥ లేదా 668.90 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.72, 73, 74 & 75 భూమి యావత్తు. హద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.71, 76; పడమర: 33 అడుగుల వెడల్పుగల రోడ్డు; ఉత్తరం : ప్రస్తుతంవున్న రోడ్డు. కొలతలు: తూర్పు: 60 అ॥ లేదా 18.28 మీ॥; దక్షిణం: 120 అ॥ లేదా 36.57 మీ॥; పడమర: 60 అ॥ లేదా 18.28 మీ॥; ఉత్తరం: 120 అ॥ లేదా 36.57 మీ॥. ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 200 చ॥గ॥, మొత్తం 800 చ॥గ॥లు శ్రీమతి గరికపాటి శ్వేత, భర్త : కె.ప్రవీణ్ పేరునగల ఆస్తి.

2. ఐటెం నెం.1: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మండలం, తూరంగి గ్రామపంచాయితీ మరియు గ్రామం, ఎస్ నెం. 97/3 నందు ఎ. 0.99 సెంట్లు మరియు ఎస్ నెం. 98/1 నందు ఎ. 0.74 మరియు ఎస్ నెం. 97/7 నందు ఎ. 0.06 సెంట్లు కలిపి మొత్తం ఎ. 1.79 సెంట్లు, కొలతల ప్రకారం ఎ. 1.87 సెంట్లను ఇంటి స్థలాలుగా వేసిన దానిలో ప్లాట్ నెం. 4 నందు 337 ½ చ॥గ॥లు దారి, నీరు, వినియోగం మొదలగు అనుషంగిక హక్కులతో. హద్దులు: తూర్పు: వై అనసూయమ్మ యొక్క భూమి – 45 అ॥లు, పడమర: ప్లాట్ నెం.3 – 45 అ॥లు, దక్షిణం: 20 అ॥ల వెడల్పు రోడ్డు – 67.6 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.2 – 67.6 అ॥లు. ఈ ఆస్తి శ్రీ పోతన శేషగిరిరావు పేరున గలదు. ఐటెం నెం.2: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మండలం, తూరంగి గ్రామపంచాయితీ మరియు గ్రామం, ఎస్ నెం. 97/3 నందు ఎ. 0.99 సెంట్లు మరియు ఎస్ నెం. 98/1 నందు ఎ. 0.74 మరియు ఎస్ నెం. 97/7 నందు ఎ. 0.06 సెంట్లు కలిపి మొత్తం ఎ. 1.79 సెంట్లు, కొలతల ప్రకారం ఎ. 1.87 సెంట్లను ఇంటి స్థలాలుగా వేసిన దానిలో ప్లాట్ నెం. 3 నందు 337 ½ చ॥గ॥లు దారి, నీరు, వినియోగం మొదలగు అనుషంగిక హక్కులతో. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.4 – 45 అ॥లు, పడమర: 25 అ॥ల వెడల్పు ప్రతిపాదిత రోడ్డు– 45 అ॥లు, దక్షిణం: 20 అ॥ల వెడల్పు రోడ్డు – 67.6 అ॥లు, ఉత్తరం: సంగీత విద్యాసాగర్‌కు అమ్మిన ప్లాట్ నెం.1 స్థలం – 67.6 అ॥లు. ఈ ఆస్తి శ్రీ పోతన శేషగిరిరావు పేరున గలదు.

3. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, విశాఖపట్నం జిల్లా, వాల్తేర్ వార్డు, టి.యస్.నెం.1035, టిపి నెం.200/59, ఫ్లాట్ నెం.17, డి.నెం.9-1-252/11 నందు బాలాజీ టవర్స్, 5వ అంతస్తులో (బాల్కనీలు మరియు కామన్ ఏరియాలు కలుపుకొని 1190 చ॥అ॥లు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు కలిగిన) తూర్పువైపున ఫ్లాట్ మరియు 610 చ॥గ॥ మొత్తం విస్తీర్ణములోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 22 చ॥గ॥ లేదా 18.39 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలముతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.24 పార్ట్ మరియు ఫ్లాట్ నెం.25 పార్ట్; దక్షిణం: ఫ్లాట్ నెం.18; పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు; ఉత్తరం: ప్లాట్ నెం.17 లో మిగిలిన 40 చ॥గ॥ అమ్మకందారుకి చెందిన పార్ట్. కొలతలు: తూర్పు నుండి పడమరకు 90 అ॥ లేదా 27.432 మీ॥; ఉత్తరం నుండి దక్షిణంకు 61 అ॥ లేదా 18.592 మీ॥. బాలాజీ టవర్స్ 5వ అంతస్తులో తూర్పువైపున రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశము; దక్షిణం: ఖాళీ ప్రదేశము; పడమర: మెట్లు; ఉత్తరం: ఖాళీ ప్రదేశము. ఈ ఆస్తి మెస్సర్స్ ఇంటిగ్రిటీ మైనింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున గలదు.

తేది: 16.04.2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## మట్టి నమూనా ఈ నెలాఖరులకు పూర్తి చేయాలి: ఎడిశ్యాం సుందర్



బొబ్బిలి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ఈరోజు నారాయణప్పావలస గ్రామంలో 2025 సంవత్సరానికి సంబంధించి మట్టి నమూనాల సేకరణ చేయడం జరిగినది. బొబ్బిలి మండలం సంబంధించి 1442 మట్టి నమూనాలు టార్గెట్ ఇవ్వడం జరిగినది. దీనిలో భాగంగా ప్రతి రైతు సేవ కేంద్ర పరిధిలో గల గ్రామాలకు నిర్దేశిత టార్గెట్లో ఇస్తూ ప్రతి రైతు సేవా కేంద్ర పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ మట్టి నమూనాల సేకరణను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశిస్తూ ఏ విధంగా మట్టి నమూనాల సేకరించాలని ఈరోజు నారాయణ పవలస గ్రామములో కొత్తకోట కృష్ణమూర్తి పొలములో చూపించడం జరిగినది. రైతు, కాసింతర వలస గ్రామ వ్యవసాయ సహాయకురాలు గొర్రెలే వరలక్ష్మి పాల్గొనడం జరిగినది.

## పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

గరివిడి ఏప్రిల్,19 ప్రభాతవార్త



పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఆవిష్కృతమవుతుందని చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.సత్యవాణి అన్నారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్ర వాతావరణానికి బాధ్యతగా ప్రయత్నించాలని కోరారు. కొండపాలెం(గరివిడి) మేజర్ పంచాయతీలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్రా..స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ర్యాలీని ప్రారంభించిన ఆర్డీఓ మాట్లాడుతూ పరిశుభ్ర సమాజానికి అందరూ ముందుకు రావాలని కోరారు. గరివిడిలో శనివారం స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమ ర్యాలీ బ్రహ్మాండంగా సాగింది. గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, తహశీల్దార్ చింత బంగార్రాజు, ఎంపిడివో సుబ్రహ్మణ్యం, ఈ ఓ ఆర్‌డిఎల్.పుష్పాంజలి, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, పంచాయతీ కార్యనిర్వహణాధికారి ఎస్.నాగమణి,పి.కుమార్, టీడీపీ నాయకులు సారేపాక సురేష్,సీరపు శ్రీను, పాల్గొన్నారు.

## మండలంలో పాంచాలి, విశ్వనాధపురం గ్రామాల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర



పాచిపెంట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

మండలంలో విశ్వనాధపురం పాంచాలి గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ఎంపీడీవో పాత్రో, తహసిల్దార్ రవి అలాగే ఏవో కే తిరుపతిరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. విశ్వనాధపురంలో స్వచ్ఛందర కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెత్తను చెత్తకుండీలో వేసి అనారోగ్యం పాలు కావద్దని ఎవరి ఇంటి ముందు వారు పరిశుభ్రము ఉంచుకోవాలని కోరారు. పాంచాలి సర్పంచ్ యుగంధర్ మాట్లాడుతూఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఈ వ్యర్థాలు వలన వాతావరణంతో పాటు తాగే నీరు కలుషితం అవుతుందని వీటి వ్యర్థాలను జాగ్రత్తగా రీసైకిల్ చేసుకుంటే ఎంతో ప్రయోజన కరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## ప్రమాద సమయంలో జాగ్రత్తలు పాటించాలి..

చీపురుపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



ఆసుపత్రులలో ప్రమాదాలు సంభవించే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపైన చీపురుపల్లి అగ్నిమాపక శాఖ అధికారి డి.హేమ సుందర్ రావు ఆసుపత్రి సిబ్బం దికి వివరించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చీపురుపల్లి పట్టణంలోని బాపూజీ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తూ ఆసుపత్రి సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. చీపురుపల్లి అగ్నిమాపక కేంద్ర అధికారి డి, హేమ సుందర్ రావు స్టేషన్ సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..



### మండల ప్రత్యేక అధికారి హేమ సుందర్రావు..

చీపురుపల్లి ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ప్లాస్టిక్ ఎలక్ట్రికల్ వ్యర్థాలను నివారిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చీపురుపల్లి మండలం ప్రత్యేక అధికారి డిడిఓ హేమసుందర్ రావు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద " స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడం పైన ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసి డెమో నిర్వహించి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎం.రాజారావు, ఎంపీడీవో సురేష్, పంచాయతీ కార్యదర్శి వై ఝాన్సీ రాణి, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ వేణుగోపాలరావు, పంచాయతీ సూపర్వైజర్ ఎన్, రామ్మోహన్రావు, గ్రామ పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం, ఏప్రిల్19, ప్రభాతవార్త



ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వి నియోగం చేసుకొని ఆ పిల్లలను తల్లిదండ్రులు ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. స్థానిక డివిఎంఎం పాఠశాల వద్ద సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అటువంటి పిల్లలకు అపారమైన శక్తి ఉంటుందని దానిని గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాల అధిరోహించే అవకాశం ఉంటుందని అన్నారు. టిడిపి నాయకులు జయబాబు, గొట్టాపు వెంకట్ నాయుడు, కౌన్సిలర్లు సమగ్ర శిక్ష ఏపీసి తేజస్వి రావు, ఎంఈఓ విమల కుమారి, జిల్లా కోఆర్డినేటర్ భానుమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం ఎంపీడీఓ



లక్కవరపుకోట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

మండలంలోని ప్రతి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు. అన్ని గ్రామ పంచాయితీలలో ఈ చెక్ అనే థీమ్‌తో స్వచ్ఛత కార్యక్రమాలు (స్వచ్ఛత ప్రతిజ్ఞ, ర్యాలీ, మానవహారం, ఈ వేస్ట్ వలన కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది అన్నారు మాస్ క్లీన్నెస్ డ్రైవ్ ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఎంపీడీఓఓ, మండల విస్తరణాదికారి కొట్యాడ గ్రామ సర్పంచ్ కొట్యాడ దేవి కొట్యాడ మహేష్ పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకర్ తనూజకి ఘన సత్కారం

మెరకముడిదాం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవ త్సర పరీక్షల్లో రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్న గర్భాం గ్రామానికి చెందిన తాడ్డి తనూజ ను శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ పార్లమెంటు సభ్యులు బొత్స ఝాన్సీ లక్ష్మి, చీపురుపల్లి సర్పంచ్ ప్రతినిధి బెల్లాన శ్రీదేవి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకట్రావు, విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరివూరి రమణ రాజు, ఎంపీపీ ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.వి. సూర్యనారాయణ రాజు సత్కరించారు. తనూజ చదువుపరంగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తా మని నాయకులు హామీ ఇచ్చారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు తనూజను అభినందించారు.

## వార్డులు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలి : కొత్త కమీషనర్

సాలూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఉన్న వార్డులన్నీ పరిశుభ్రంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు శానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య కార్మికులకు చెపుతూ వార్డుల పరిశీణ యాక్షన్ లోకి దిగారు. శనివారం ఉదయం మున్సిపల్ సిబ్బందితో పలు వార్డులు సందర్శించి పారిశుద్ధ్య లోపం ఉన్న వీధులను పరిశీలించారు. కొద్ది రోజులలో శ్యామలాంబ పండగ జరగబోవు ఏరియా శ్యామలంబ గుడి స్ట్రీట్ అలాగే శివాజీ బొమ్మ సెంటర్ ఇంకా సినిమాను ఉన్న నాయుడువీధిని ప్రత్యేకంగా పర్యవేక్షించారు. పండగలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ స్టేఫ్ కు దిశా నిర్దేశం చేశారు. సానిటరీ ఇన్స్పెక్టర్ రాజీవ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్యాన అప్పారావు, కౌన్సిలర్ గుల్లిపల్లి నాగ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలను పరిశీలించిన ఏం ఈఓ



తెర్లాం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

మండలంలో శనివారం మండల విద్యాశాఖధికారి జె. త్రినాద్ రావు సహిత విద్యా కార్యక్రమం లోగృహాధారిత విద్య"లో భాగంగానందిగాం గ్రామంలో ప్రత్యేక అవస రాల గల పిల్లలను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రాయబారి ప్రకాష్‌ను ఇంటికి వెళ్ళి విద్యార్థి శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, విద్యా సంబంధమైన కౌశలాల పురోగతి గూర్చి పరిశీలించడం జరిగింది. సహిత విద్యా ఉపాధ్యాయులు అల్లు.సూర్యారావు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్.లింగాలవలసలో పోషణ పక్వాడ..

గజపతినగరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



మండలంలోని యస్.లింగాలవలస గ్రామంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా ఐసీడీఎస్ సీడీపీఒ నాగమణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రమకుమారి పర్యవేక్షణలో సెక్టర్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలకు అన్నప్రాసనలు జరిపారు. అంగన్వాడీ కార్యకర్తలు సుభాషిణి,పైడిరాజు,సుజాత,చంద్ర,ఊర్మిళ ,జయలక్ష్మి ,వైద్య సిబ్బంది కళావతి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి.



### ఎ.పి.మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నియోజక వర్గ ఇన్ చార్జ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం స్థానిక రామతీర్థం జంక్షన్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యం బాగుంటుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని అన్నారు ఇల్లల్లో పేరుకుపోతున్న చెత్తను మహిళలు రోడ్లపైన, కాలువల్లోనూ వేయకుండా నేరుగా ప్రతి రోజు ఉదయం వీదుల్లోనికి వచ్చే పారిశుద్య కార్మికులకు అందజేయాలని అన్నారు తాసిల్దార్ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్‌తో పాటు డిప్యూటీ తాసిల్దారు లు రవిశంకర్, వివిఆర్ జగన్నాధ రావు, శంకర్రావు, సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

దత్తిరాజేరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతతోని స్వర్ణాంధ్ర ప్రదేశ్ నిర్మాణం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి సుల్తానా రిక్షానా బేగం అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి, ఇతర అధికారులతో కలిసి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. వై వి రాజేంద్రప్రసాద్ సిడిపిఓ నాగమణి పంచాయతీ అధికారి వాణిశ్రీ ఏపీఎం అప్పలనాయుడు సాక్షర భారత్ కోఆర్డినేటర్ గోవింద్ మండల సిబ్బంది పాల్గొన్నారు.



## మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్ట్

తెర్లాం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండలంలో నందబలగ గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న గ్రామానికి చెందిన బమ్మిడి నారాయణ రావును శనివారం అరెస్ట్ చేసారు. 25 మద్యం బాటిళ్ల తో పట్టుకొని అరెస్ట్ చేసి కోర్ట్ కు తరలించినట్లు ఎస్ ఐ సాగర్ బాబు తెలిపారు.

## పిల్లలకు పోషక ఆహార పదార్థాలను అందించాలి..

నెల్లిమర్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



పిల్లలకు పోషక ఆహార పదార్థాలను అందించే విషయంలో తల్లులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ.త్రినాద అన్నారు.పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా నగర పంచాయితీలోని జరజాపు పేటలో శనివారం చిన్నారులకు, తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సూపర్ వైజర్ త్రినాదతో పాటు ఎఎన్ఎం అక్షయమ్మ, అంగన్వాడీ బోదకులు శ్రీదేవి. పుష్ప, లక్ష్మి ఆశ వర్కర్లు, కిశోర బాలికలు, తల్లులు హాజరయ్యారు.

## గిరిజన పేద రైతుల భూపట్టాలు కోసం : సీపీఎం



సాలూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

గతంలో సర్వే చేసి భూపట్టాలు ఇవ్వని గిరిజన పేద రైతులకు వెంటనే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు డి మాండ్ చేశారు. శనివారం మండలంలో ఉన్న కొత్తూరు గ్రామం సందర్శించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అన్యక్రాంతమైన ప్రభుత్వ భూమిని గుర్తించి పేద గిరిజనులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గంగయ్య, జోగయ్య,తిరుపతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నర్సిపురం గ్రామంలో సభ్యత్వం కార్డులు పంపిణీ : గొట్టాపు వెంకటరమణ

పార్వతీపురం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని గొట్టాపు వెంకట రమణ అన్నారు. శనివారం నర్సాపురం గ్రామంలో 54 బూత్ టీడీపీ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులను అందజేయడం జరిగింది. వెంకటరమణ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సభ్యత్వ నమోదు కార్డు వల్ల కార్యకర్తలకు మేలు చేస్తుందని అన్నారు. కార్యకర్తలు కష్టంలో ఉన్నప్పుడు పార్టీ సభ్యత కార్డు భరోసాని ఇస్తుందని అన్నారు. టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## అర్జున్ సన్ఆఫ్ వైజయంతి మూవీలో సబ్ ఇన్స్పెక్టర్ రోల్ వేసిన కొత్తవలస యువకుడు విశ్వనాధ హరికుమార్



కొత్తవలస, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా కొత్తవలస మండలం తుమికాపల్లి గ్రామానికి చెందిన విశ్వనాధ హరికుమార్ చిలుకూరి ప్రదీప్ దర్శకత్వంలో నందమూరి కళ్యాణ్ రామ్ నటించిన అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి సినిమాలో సబ్ ఇన్స్పెక్టర్ రోల్ వేసిన కొత్తవలస సేవకుడు విశ్వనాధ హరి కుమార్ గతంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో రిపోర్టర్లు వేశారని, దేవరా సినిమాలో పెళ్ళికొడుకుగా నటించానని అలాగే ఒక చిన్న మూవీలో ఎమ్మెల్యే పాత్ర కూడా పోషించారు అని అన్నారు. అలాగే 35 షార్ట్ ఫిలింలు ఒక యాడ్ షూట్ ఈటీవీ జెమినీ సీరియల్స్ లో కూడా నటించానని అన్నారు... పాత్ర ఏదైనా నటించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.. నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన డైరెక్టర్ ప్రదీప్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర.... స్వర్ణాంధ్రపై అవగాహన

బాడంగి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా మండల్ పరిషద్ కార్యాలయంలో జిల్లా పరిషత్ హైస్కూల్, మార్కెట్‌లో గ్రామపంచాయతీ కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర.... స్వర్ణాంధ్ర నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, స్వయం సహాయ బృంద సభ్యులు,ఉపాధిహామీ వేతన దారులు,అలాగే క్షేత్ర స్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు. ప్లెడ్జ్, మానవహారం నిర్వహించి ఈ కార్యక్రమంపై ప్రజలలో అవగాహన కల్పించాం... ఇలాంటి కార్యక్రమాలు మండలంలో ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్‌పై అవగాహన కల్పించి వారి దైనందిన జీవితంలో ఈ విధానాన్ని అనుసరించి విధంగా చూడాలని కోరడమైనది.

## కొండపేట పాఠశాలను మూసేయవద్దు

నెల్లిమర్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని కొండపేటలో దశాబ్దాల కాలం నుంచి ఉన్న ఎన్ జె ఎం ప్రాథమిక పాఠశాలను మూసేయకుండా కొనసాగించాలని ఆ పాఠశాల ఎస్ఎంసి కమిటి చైర్మన్ ఎం. మోనిషా, ఉపాధ్యక్షుడు టి.సూరిబాబు కోరారు. ఈ మేరకు వారువినతి పత్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారికి, అమరావతిలోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్కు, విశాఖపట్నం రీజనల్ జాయింట్ డైరెక్టర్కు మండల విద్యాశాఖాధికారికి పంపించారు. వినతి పత్రం ప్రతిని ఇక్కడి విలేకర్లకు అందజేశారు. పాఠశాలలో కేవలం 13 మంది మాత్రమే విద్యార్థులు ఉన్న సాకు చూపించి వచ్చే .విద్యాసంవత్సరం నుంచి మూసివేతకు విద్యాశాఖాదికారులు ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలను మూత వేయాలనే ఆలోచనను విరమించుకోవాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

పార్వతీపురం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా కొమరాడ వైద్యాధికారి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పరిసరాలను శుభ్రపరిచారు. డాక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలలో మూడో శని వారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తమ హాస్పిటల్ పరిసరాలను శుభ్రం చేసుకోవడం జరుగు తుందని అన్నారు.



## గరుగుబిల్లిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

మెరకముడిదాం,ఏప్రిల్ 19, ప్రభాతవార్త

మండలంలో గరుగుబిల్లి గ్రామంలో సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ని నిషేధించాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి గ్రామ పారిశుధ్యానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ చిరంజీవి నాయుడు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వరపల శంకర్రావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.వెంకటరమణ సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డకు ఆరోగ్యం

దత్తరాజేరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్య వంతంగా ఉంటారని గజపతినగరం సిడిపిఓ నాగమణి అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ శకుంతల పర్యవేక్షణలో పోషణ పక్వాడ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వై.వి రాజేంద్రప్రసాద్ సిడిపిఓ పాల్గొన్నారు.పౌష్టికాహార స్టాల్స్ ఏర్పాటు చేసి గర్భిణీలకు సీమంతం ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పెనుముప్పు

గరివిడి ఏప్రిల్,19 ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పెనుముప్పు చోటుచేసుకుంటుందని, ప్రతీ ఒక్కరూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పట్ల అప్రమ త్తంగా ఉండాలని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.జాషువా జయప్రసాద్ అన్నారు. జెఎన్‌టియు జి.వి సూచనలు మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు,ఆరోగ్యం,..పర్యావరణంపై వాటి ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు అవంతీస్ సెయింట్ థెరిస్సా కళాశాలలో జరిగింది. సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్య పరిరక్షణకు వ్యర్థాలు కి దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ,పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్,ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్త ఆర్.శివ ,వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతో ఆరోగ్యకర జీవనం



గజపతినగరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

మన పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆహ్లాదకర, ఆరోగ్యకర జీవనం సాగించవచ్చని ఎంపీడీవో బి.కళ్యాణి అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో బి. కళ్యాణి ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్డు జంక్షన్, మార్కెట్ జంక్షన్‌లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ఎంఈఓ కార్యాలయం వద్ద మండల విద్యాశాఖ అధికారిని ఎస్. విమలమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈఓపిఆర్డి సిహెచ్ సుగుణాకర్ రావు, వెలుగు ఏపీఎం ఎల్. సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, గజపతినగరం, పురిటిపెంట ఈవోలు జనార్దన్ రావు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



## బాల్య వివాహాలపై అవగాహన

కురుపాం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

బాల్య వివాహాలు చేయటం వలన వారి జీవితంలో ఎంతో నష్టపోతున్నారు. పోతారని మరి పిల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శంకరరావు అన్నారు శనివారం మరిపెల్లిలో అంగన్‌వాడి కార్యకర్తలకు,ఆశ వర్కర్‌లకు, పంచాయితీ ప్రజలకు బాల్య వివాహాలపై ఆయన అవగాహన కల్పించారు. శనకర రావు. ప్రభుత్వ ఆదేశాలకనుగునంగా నెలలో 3వ శనివారం నిర్వహించుకునే స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది కార్యక్రమం నిర్వహించారు.

## అందరు ఆరోగ్యంగా ఉండాలి : ఆర్‌డీవో మోహన్ రావు

రామభద్రపురం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



రామభద్రపురంలో స్వచ్ఛంధ్ర –స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ వేస్ట్ చెక్ ముఖ్యాంశంగా ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ, స్లోగన్స్‌తో గ్రామం అంతా ర్యాలీ చేయటం జరిగింది. సర్పంచ్ ఆర్డీఓ, ఎండిఓ, ఎమ్మార్వో, ఎంఈఓ, హెచ్ఎం, ఈఓ, సచివాలయ, అంగన్వాడి, శానిటేషన్ సిబ్బంది, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, ప్రజలు, హాజరు అయ్యి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయుట జరిగినది.

## ఐయుకేయఫ్ జాతీయ అధ్యక్షునిగా మమ్ముల తిరుపతి



రామభద్రపురం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని భూశాయవలస గ్రామానికి చెందిన మమ్ముల తిరుపతిరావును ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ సెంతూర్ పాండియన్ నియామక పత్రం అందజేశారు. ఈ మేరకు తమిళనాడు రాష్ట్రం మధురైలోని జేపి ఇండోర్ స్టేడియంలో 14వ తేదీ సోమవారం ఉదయం జరిగిన డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలతో పాటు జరిగిన జాతీయ కమిటీ సదస్సులో ఆయనను జాతీయ అధ్యక్షునిగా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సెంతూర్ పాండియన్ ప్రతిపాతించగా తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు బలపరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అమరా సర్వదేవుళ్ళు,కార్యాలయ కార్యదర్శి చాగంటి నరసింహారావు, కోశాధికారి డాక్టర్ వై.రోజా,యూత్ వింగ్ అధ్యక్షురాలు చిక్కాల స్వాతిశ్రీ, ఉపాధ్యక్షురాలు పి.సునీత,సుబ్రహ్మణ్యం, స్మైల్స్,ఈశ్వర ప్రసాద్,లోగిస గణేష్,నరేంద్రకుమార్, ఆంజనేయులు, భవానీ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి నోచుకోలేని సోపేరు నూతన గ్రామ సచివాలయం

రాజాం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ప్రజల వద్దకు సేవలు అందించే క్రమంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది ఆ గ్రామాల్లో ఉన్న ప్రజలు ఏ ఒక్కపని జరగాలన్న అదే విధంగా ఆధార్, కుల, ఆదాయ, వ్యవసాయానికి సంబంధించిన పత్రాలు మిగతా ఇతరత్రా సేవలు కొరకు సచివాలయాలకు వెళ్లవల్సిందే తప్ప మరి ఎక్కడ పని జరగవు. అలాంటి సచివాలయాన్ని రాజాం మండలం సోపేరు గ్రామం. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏదో ఒక మూల ఏర్పాటు చేశారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం శాశ్వత సచివాలయ సొంత భవనాలకు నిధులు కేటాయించి కొత్త సచివాలయాలు నిర్మాణం చేపట్టారు. అదే క్రమంలో సోపేరు గ్రామంలో నూతనంగా సచివాలయాన్ని కొత్త హంగులతో నిర్మాణం చేపడితే ఇంత వరకు ఆ సచివాలయం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ఆ గ్రామ సచివాలయ పరిధిలో సోపేరుతో పాటు కొఠారిపురం, నందబలగ గ్రామాలు ఉన్నాయి. అదే విధంగా సుమారు 3వేల జనాభా కలిగి ఉండడం విశేషం. ఈ విధంగా ఇంత మంది జనాభా కలిగిన పంచాయతీలో నూతనంగా నిర్మాణం చేపట్టిన సచివాలయాన్ని ప్రారంభోత్సవం చేయకుండా వదిలేయడంతో పంచాయతీ పరిధిలో ఉన్న విద్యార్థులు, వ్యవసాయదారులు, కూలీలు చాలా అవస్థలు పడవల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రభుత్వాలు మా గ్రామ ప్రజల తలరాతలు మారలేదంటూ స్థానికులు ప్రభుత్వ అధికారులు తీరుపై మండి పడుతున్నారు. తక్షణమే స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి నూతనంగా నిర్మాణం చేపట్టిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభోత్సవం చేయవల్సిందిగా మూడు గ్రామాలకు చెందిన ప్రజలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తల్లిదండ్రులు సహకరిస్తే పాఠశాలలు బలోపేతం



కవిటి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కవిటి మండలం బి.గొనపపుట్టుగ ఉన్నత పాఠశాల తల్లిదండ్రులు సమావేశం శనివారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి హెచ్ఎం బాబూరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, గ్రామస్తులు, యువత సహకరిస్తే గ్రామీణ ప్రాంత పాఠశాలలు బలోపేతం అవుతాయని దీనికి తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ బద్రి ప్రకాష్ మాట్లాడుతూ గ్రామస్తులు అందరం సంఘటితంగా గ్రామాల్లో పర్యటనలు చేసి పాఠశాలలో చేర్పించి బలోపేతం చేద్దామని అన్నారు. మాజీ ఎంపీటీసీ, మాజీ చైర్మన్ సర్వేశ్వరరావు మాట్లాడుతూ మనందరం సంఘటితంగా ముందుకు వెళ్తే పాఠశాలలో సునాయాసంగా బలోపేతం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల అభివృద్ధి కమిటీ వంటలను పరిశీలించి వారికి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గ్రామస్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రియా కృష్ణారావు, విద్యాకమిటీ చైర్మన్ బడగల జోగారావు, బెందాళం కృష్ణారావు, పూడి రామారావు, జగ్గు సీతారాం, రామారావు, విజయలక్ష్మితో పాటు గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక మండపం నిర్మాణానికి భూమిపూజ

కంచిలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ సిర్తలి స్మశానవాటికలో ప్రజల సౌకర్యార్ధం సర్పంచ్ పైల రేఖా లక్ష్మీనారాయణ సమక్షంలో 15వ ఆర్థిక సంఘం, పంచాయతీ నిధులు సుమారు 4 లక్షల వ్యయంతో స్మశాన వాటిక మండపం నిర్మాణం కొరకు ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, ఎంపీటీసీ బుడ్డెపు విశ్వనాధంరెడ్డి, పురుషోత్తపురం సర్పంచ్ ప్రతినిధి పైల మోహన్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాయ నూకయ్య, కొల్లూరు పంచాయతీ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు పైల గణేష్, సీనియర్ నాయకులు గేదెల దాలయ్యరెడ్డి, గ్రామ పెద్దారెడ్డి, పైల మాధవరెడ్డి, వార్డు మెంబర్ బొనికల మోహిని, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## లచ్చన్న అడుగుజాడల్లో నడవాలి



కంచిలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

సర్దార్ గౌతు లచ్చన్న అడుగుజాడల్లో నడవాలని కంచిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య అన్నారు. శనివారం గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా మఠం కంచిలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారితో గౌతు లచ్చన్న వీరోచిత పోరాటాలు చేసి జైలు జీవితం కూడా గడిపారని అన్నారు. బ్రిటిష్ వారికి వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు సర్దార్ గౌతు లచ్చన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ పట్నాయక్, కుర్రాయి కురయ్య, మురళీమోహన్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివి



నరసన్నపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ప్రతిపక్ష నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయమని, నియోజకవర్గ శ్రీశయన సంఘం నాయకులు టీవీ చంద్ర మోహనదేవ్ అన్నారు. శనివారం గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా స్థానిక జ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలలో లచ్చన్న చిత్రపటానికి శ్రీశయన సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రమోహనదేవ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో రాజకీయరంగంలో ఎనలేని సేవలు అందించిన లచ్చన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కల్లుగీత సంఘం, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు గౌతు లచ్చన్న పేరు పెట్టాలని, లచ్చన్న జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశయన సంఘం నాయకులు దంత త్రినాధరావు, దొంకాన అనిరినాయుడు, వంజల రమారాజు, కోల రాము, బతకల గోపి, సరిపల్లి మధు, దొంకాన మణి తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ 2 ప్రారంభం

గార, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అభిమానుల అభిరుచుల ఆధారంగా బ్రిటానియా 50-50 దాని అత్యంత ప్రియమైన 4వ అంపైర్ ప్రచారం యొక్క సీజన్ 2తో తిరిగి వచ్చిందని బ్రిటానియా మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ్ గుప్తా తెలిపారు. ఆయనే ఈసారి ఈ సీజన్ 2 బ్రాండ్ న్యూ డిజిటల్ హోమ్ 50-50 క్రికెట్ డాట్ ఇన్‌కు మారుతుందన్నారు. ఇది అభిమానులు క్రికెట్ వినోదాన్ని ఆస్వాదించడం మరియు వారి అంతర్ దృష్టిని పరీక్షించగల ఉత్తేజకరమైన వేదిక అని చెప్పారు. స్పాంగ్ రూపొందించిన బ్రిటానియా 50-50 నాల్గవ అంపైర్ సీజన్ 2 అభిమానులు ప్రత్యేకమైన మ్యాచ్ పరిస్థితులను చూసి తర్వాత ఏమి జరుగుతుందో అంచనా వేసేటప్పుడు అంపైర్ స్థానంలోకి అడుగు పెట్టటానికి వీలు కల్పిస్తుందన్నారు.

## అగ్రస్థానంలో నిలిపిన ఇండియా

ఎచ్చెర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

స్కోడా కైలాక్ శ్రేణి విజయవంతంగా ప్రారంభించిన తర్వాత స్కోడా ఆటో ఇండియా ఇప్పుడు మరొక కొత్త కారును ప్రకటించింది. లగ్జరీ 4 క్రాస్ ఫోర్ ఎస్‌యూవీ సరికొత్త తరం, కోడి యాక్‌ను ప్రారంభించడంతో భారతదేశంలో, అంతర్జాతీయంగా తన రెండవ తరంలో బ్రాండ్ న్యూ కోడియాక్ లగ్జరీ, రిఫైన్మెంట్, ఆఫ్‌రోడ్ సామర్థ్యం, అన్‌రోడ్ డైనమిక్స్, ఏడు సీట్ల బహుముఖ ప్రజ్ఞ సిగ్నేచర్ బ్లెండ్‌తో భారతదేశానికి వచ్చిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా తెలిపారు. మార్కెట్లో కైలాక్ లాంచ్ ద్వారా కుషాక్, స్లావియా మద్దతుతో భారతదేశంలో మా అతిపెద్ద నెలవారీ అమ్మకాలను నమోదు చేశామన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి

### - రణస్థలం ఫైర్ ఆఫీసర్ అశోక్

రణస్థలం, ఏప్రిల్ 19ప్రభాతవార్త



ప్రతీఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని రణస్థలం అగ్నిమాపక అధికారి పైల అశోక్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రణస్థలం అగ్నిమాపక సిబ్బంది శనివారం పైడిభీమవరం గ్లోబల్ స్పెషాలిటీ హాస్పటల్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. అగ్ని ప్రమాదాలపై ప్రతీఒక్కరికీ అవగాహన ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రత ప్రతీఒక్కరి బాధ్యత : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సూచించారు. మండల కేంద్రం జెఆర్‌పురంలో నిర్వహించిన శానిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం నిర్మించగలమని అందుకు ప్రతీఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన పారిశుధ్య కార్మికుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, డీజీఎం ఆనందరావు, రౌతు శ్రీనివాసరావు, గొర్లె లక్ష్మణరావు, కొప్పెశెట్టి లక్ష్మణరావు, మండపాక కనకారావు, జనసేన వీరమహిళ గుగ్గిలాపు స్వప్న, మాతా అప్పారావు, దన్నాన వంశీ, దన్నాన చిరంజీవి, దన్నాన మహేష్ పాల్గొన్నారు.

## ప్రతీ రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

### డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డెప్యూటీ మేనేజర్ హరిబాబు

రణస్థలం, ఏప్రిల్ 19ప్రభాతవార్త



ప్రతీ రైతు భూసార పరీక్షలు చేయించుకోవడం వలన రసాయన ఎరువులపై అనవసరమైన ఖర్చులు తగ్గించుకోవచ్చునని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డెప్యూటీ మేనేజర్ హరిబాబు తెలిపారు. శనివారం సంచాం గ్రామంలో మీసాల హేమలరావు పొలంలో భూసార పరీక్షల కోసం మట్టి నమూనా సేకరణ విధానంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్తలు ఎస్‌పి నారాయణరావు, డి శ్రీనివాసరావు, రైతులు గొర్లె రవికుమార్ పాల్గొన్నారు.

## సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



రణస్థలం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

జనసేన పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ విశ్వక్‌సేన్ సూచించారు. మండల కేంద్రం జెఆర్‌పురంలో వారు పార్టీ శ్రేణులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలో జనసేన పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు. అలాగే పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాలని వారు సూచించారు. అనంతరం వారు పార్టీ క్రీయాశీలక సభ్యత్వ పత్రాలను పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళబత్తుల పైడిరాజు, బొంతు విజయ్‌కృష్ణ, దాసరి బలరాం, దన్నాన చిరంజీవి, బి దుర్గారావు, తమ్మినేని శ్రీను, వీరమహిళ గుగ్గిలాపు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

సంతకవిటి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



మండలంలో గుల్ల సీతారాంపురం గ్రామంలో శనివారం స్వర్ణాంధ్రప్రదేశ్-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా గ్రామంలోని సీతారామస్వామి గుడి పరిసరాలు చుట్టూ పరిశుభ్రం జరిగింది, ఈ వేస్ట్‌పై ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. చెత్తా చెదారాం ఎక్కడ బడితే అక్కడ పారవేయకుండా చూడాలన్నారు. అక్కడక్కడ చెత్త కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి అల్లు సోమేశ్వరరావు, తహశీల్దార్, ఎంపీడీఓ, విస్తరణ అధికారి మండల స్థాయి సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఎల్రక్టానిక్స్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు



రేగిడి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు అని స్థానిక ఎంపీడీఓ శ్యామలకుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా అధికారులకు, సిబ్బందికి, క్లాప్ మిత్రలకు ఈ-వ్యర్థాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని వివిధ శాఖలలో వృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించారు. మండలంలో ప్రతి గ్రామంలో ఇంటింటా పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను, పరికరాలను క్లాప్ మిత్రల ద్వారా సేకరిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నివారణపై ప్రతిజ్ఞ, మానవహారం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ చిన్నారావు, ఎంఈఓ ఎరకయ్య, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ పద్మ, ఏపీఓ హరనాథ్, ఏపీఎం గోవిందరావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్ర పాఠశాలకు మైక్‌సెట్, టెంట్ హౌస్ వితరణ

సంతబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గన్నవరపు గోవిందరావు తన తల్లిదండ్రులైన గన్నవరపు మల్లేసు, తవిటమ్మల జ్ఞాపకార్థం ఖరీదైన రెండు టెంట్స్ హౌస్ (షామియానా)లను బహుకరించారు. అలాగే బోరుభద్ర ఉన్నత పాఠశాలలో చదువుకుని ఉన్నతస్థాయిలో స్థిరపడిన శ్రీకృష్ణాపురంకు చెందిన పూర్వ విద్యార్థులు అత్యాధునిక సౌండ్ సిస్టమ్‌ను పాఠశాలకు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ పెద్దలు బుసకల లక్ష్మీకాంతం, ఆరంగి రామారావు, అప్పిని వెంకటేష్, వసంతరావులు మాట్లాడుతూ విద్యాపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న పాఠశాలలో అన్ని మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యాకమిటీ చైర్మన్ గన్నవరపు గోవిందరావు మాట్లాడుతూ ఉత్తమ విద్యకు, అత్యుత్తమ ఫలితాలకు వేదికగా బోరుభద్ర ఉన్నత పాఠశాల నిలబడడం గర్వకారణమన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన సహాయ గణాంక అధికారి బాడాన శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బాడాన ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ద్వారా బడి రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. దాతలైన గన్నవరపు గోవిందరావు, బాడాన శ్రీనివాసరావు, బాడాన ఉదయ్‌కుమార్‌లను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ముద్దపు రమణ మూర్తి, లక్ష్మణరావు, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకరరావు, వెంకటరెడ్డి, కె.త్రినాధ రావు, బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, శంకరరావు, గోపాలరెడ్డి, త్రివేణి పాల్గొన్నారు.

## యేసు రాకను కీర్తిస్తూ రన్ ఫర్ జీసస్



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

యేసుక్రీస్తు పునరుత్పాదం రాకను కీర్తిస్తూ రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రా బాపిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఫాస్టర్ ఫెలోషిప్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ సండేకు మధ్య రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి సురంగిరాజా మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ఫాస్టర్ జాన్సన్ జెండా ఊపి ప్రారంభించారు. ఫాస్టర్స్ ఫెడరిజం స్టేట్ కోఆర్డినేటర్ ప్రత్తి అన్వేష్, ఫెలోషిప్ అధ్యక్షులు ఏలియా, ప్రభుదాస్, ఎంపాల్, సాలెం, పి.విజయ్‌కుమార్, బిమ్మో బెహరా, మూర్తి, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఈ-వ్యర్థాలను అందజేయండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



ఎలక్ట్రానిక్ దుకాణాలు పాడైన వస్తువులను మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని కమిషనర్ ఎన్.రమేష్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం ఈ చెక్ ఈ వేస్ట్ అనే కార్యక్రమంలో భాగంగా ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌ను ప్రారంభించారు. అన్ని ఎలక్ట్రానిక్ దుకాణాలకు వెళ్లి అవగాహన కల్పించారు. పాడైన మొబైల్ ఫోన్లు, టీవీలు, చార్జర్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు మున్సిపల్ లైబ్రరీ వద్ద అందజేయాలని చెప్పారు. వీటిని రీసైక్లింగ్ చేసి కొత్త తయారీకి వినియోగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, కౌన్సిలర్ కాళ్ల దిలీప్, సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## నేడు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఇచ్ఛాపురంలో పర్యటన



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదివారం ఇచ్ఛాపురంలో పర్యటించనున్నారు. బెల్లుపడ శ్రీరామ తారక మంత్ర యజ్ఞంలో పాల్గొంటారు. 11వ వార్డులో ఎంపీ నిధులతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జరుగుతున్న వివాహ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం 3వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ప్రజావేదిక మరియు సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

## జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

జలుమూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ నగరాలు, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఈ-చెక్ అనే థీమ్‌తో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఉపాధిహామీ వేతనదారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ర్యాలీగా వెళ్లి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా నరసన్నపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఇండ్లు, హాస్పిటల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల నుంచి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు, టీవీలు, రేడియో, మొబైల్ ఫోన్లు, వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు, సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు తదితర వస్తువులను పర్యావరణ హితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వానగోపి, జెడ్పీటిసి ప్రతినిధి మెండ రాంబాబు, ఎమ్మార్వో జె.రామారావు, ఎంపీడీఓ కె.అప్పలనాయుడు, అడిషనల్ డిఎంహెచ్ఓ తాడేల శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్ ప్రసన్నలక్ష్మి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్‌నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు మొయ్యి శ్రీనివాసరావు, పి.వెంకటరావు, జలుమూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తర్ర బలరాం, సర్పంచ్‌లు బగ్గు గోవిందరావు, పంచరెడ్డి రామచంద్రరావు, దుంగస్వామి బాబు, సీనియర్ టీడీపీ నాయకులు బాలకుమార్, గురువిల్లి ఝాన్సీరాణి, దాలయ్య, ఈఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎంఈఓ బమ్మిడి మాధవరావు, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు, ఏఓ కె.సురేష్, కూటమి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు మెలుకవులు తెలుసుకోవాలి



### అగ్నిమాపక అధికారి పీఆర్‌రెడ్డి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు దాని నుంచి రోగులకు బయట పడేందుకు ఆసుపత్రి సిబ్బంది మెలుకవులు తెలుసుకోవాలని స్థానిక అగ్నిమాపక అధికారి పీఆర్ రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ సిబ్బంది, నర్సులతో పాటు అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఆసుపత్రిలో మంటలు వ్యాపిస్తే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, తదితర అంశాలు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న అన్ని గదులకు వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని, ప్రతి వార్డుకు కనీసం రెండేసి అగ్ని నిరోధక గ్యాస్ సిలెండర్లను ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె.రమణ, డి.బాలకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన పేడాడ

ఆముదాలవలస, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సరుబుజ్జిలి మండల కేంద్రంలో జనసేన పార్టీ తరపున ప్రజల దాహార్తిని తీర్చేందుకు పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో గిడుగు రామ్మూర్తి స్ఫూర్తితో జనసేన మండల అధ్యక్షులు పైడి మురళిమోహన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పేడాడ మాట్లాడుతూ తీవ్రమైన వేసవి దృష్ట్యా ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి ఇటువంటి చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణామమని అన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మండల అధ్యక్షులు పైడి మురళిమోహన్ మాట్లాడుతూ ముందుగా ఈ చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన మండలంలోని జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చలివేంద్రం ద్వారా నిత్యం ప్రజలకు నాణ్యమైన మజ్జిగ మరియు మినరల్ వాటర్ సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరగొట్టపు బాలమురళి, కీర్తి సుశీల, తులగాపు ధనుంజయ్, పేడాడ రమణ, మిన్నారావు, తోట అప్పలరాజు, భార్గవ్, రాంబాబు, ప్రసాద్, కళ్యాణ్, సురేష్, నరేష్, నారాయణ, శివ, యశ్వంత్, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## పాతపొన్నుటూరులో గ్రామస్తులతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ

కొత్తూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



విద్యార్థులతో పాటు గ్రామస్తులను కలుపుకుని స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించి, అందరిచే ప్రతిజ్ఞ గావించమని పాతపొన్నుటూరు ఎంపీయుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రం వలన వాతావరణ కాలుష్య నివారణ కాగలుగునని, ప్రాణ వాయువు పెంపొందునని, కాబట్టి విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ఉపాధ్యాయులు అందవరప రాజేష్ మాట్లాడుతూ పుట్టినరోజు వంటి శుభకార్యక్రమాలలో మొక్కలు నాటే సత్సాంప్రదాయం అందరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు కుదమ తిరుమలరావు చెట్టే చెలిమి కలిమి బలిమి అంటూ స్వీయగీతాన్ని ఆలపించారు. ఉపాధ్యాయులు బూడిద సంతోష్‌కుమార్ భూమమ్మా ధాత్రమ్మా అంటూ నేలతల్లి విలువ చాటుతూ స్వీయ కవితను వినిపించారు. ఉపాధ్యాయులు పైసక్కి చంద్రశేఖరం ర్యాలీలో పలు నినాదాలు పలికారు. ఉపాధ్యాయని ఇసై సౌజన్యవతి, ఉపాధ్యాయులు బొమ్మాళి నాగేశ్వరరావు, స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమ విశిష్టతను వివరించి అందరికీ అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీ

సంతబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త




మండల కేంద్రం సంతబొమ్మాళిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. అలాగే మన ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని, పాడైనా ఎలక్ట్రికల్ వస్తువులు ఇంట్లో ఉంచరాదని వివరించారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద అధికారులు, స్థానికులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా సంతబొమ్మాళి గ్రామ పంచాయతీలో ఈ వేస్ట్ కలెక్షన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించడమైంది. ఈ ర్యాలీలో మండల ప్రత్యేక అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కె.కాంతారావు, మెండ అప్పారావు, గ్రామపెద్దలు, సచివాలయం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# 23న పదోతరగతి ఫలితాలు విడుదల

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** **ఆంధ్రప్రదేశ్** లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఈ నెల 23వ తేదీన విడుదల చేసేందుకు పాఠశాల విద్యా శాఖ పూర్వరంగాన్ని సిద్ధం చేసుకుంది 2024-25 విద్యాసంవత్సరానికి టెన్త్ పబ్లిక్ పరీక్షలకు 6 లక్షల 19 వేల 275 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంగ్లిష్ మీడియంకి సంబంధించి 5 లక్షల 64 వేల 64 మంది, తెలుగు మీడియం వాళ్లు 51 వేల 69 మంది పరీక్షలు రాశారు. టెన్త్ పరీక్షా ఫలితాలను మనమిత్ర వాట్సప్ నంబర్‌లోనూ (9552300009) విద్యార్థులు పొందేందు అవకాశం కల్పించారు..ఇక ఇప్పటికే పదో తరగతి పరీక్ష ఫలితాలు రాకున్నప్పటికి ఫస్ట్ ఇయర్ ప్రవేశాల ప్రక్రియను సైతం ప్రభుత్వం నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది.దాంతో ఇంటర్‌లో ప్రవేశానికి ఏప్రిల్ 1వ తేదీ నుంచే దరఖాస్తులు ఇస్తున్నారు.

## గేదెలను ఢీకొని పట్టాలు తప్పిన గూడ్స్

### - ఆగిన రైళ్ల రాకపోకలు



**బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** మండలంలోని వెందోడు రైల్వేస్టేషన్ పరిధిలోని జయంపు పిగిలాం కొత్తపాలెం గ్రామం వద్ద గూడ్స్ రైలుపట్టాలు తప్పింది. రైల్వే ట్రాక్ పై పది గేదలు వరకు అడ్డం రావడంతో వాటిని ఢీకొని పట్టాలు తప్పింది. తిరుపతి నుండి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు గేదెల అడ్డం రావడంతో ఒక చక్రం పట్టాల కింద దిగింది. తెల్లవారుజామున ఈ ఘటన జరిగినట్లు రైల్వే అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో గంటల పాటు రైళ్ల రాకపోకలునిలిచి పోయాయి. రేణిగుంట నుండి హుటాహుటిన క్రేన్‌ను తీసుకొచ్చి గూడ్స్ బోగిని పట్టాపై పెట్టి పంపి వేశారు. గంటసేపటికి వెంకటగిరి గూడూరు మార్గంలో రైళ్ల రాకపోకలు యధావిధిగా జరిగాయి.

## సిఎంగా, విపక్షనేతగా చంద్రబాబు చేసిన ప్రసంగాల సంకలనాల ఆవిష్కరణ

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి జయప్రద ఫౌండేషన్ ప్రచురించిన 2 పుస్తకాలను సభాపతి అయ్యన్నపాత్రుడు ఈ నెల 20న శా సనసభ కమిటీ హాల్‌లో ఆవిష్కరించనున్నారు. మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, సీనియర్ పాత్రికేయులు విక్రమ్ పూల వీటిని రూపొందించారు. చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు పేరుతో ప్రచురించిన రెండు సంపుటాలను ఆవిష్కరిస్తారు.

## దుర్గమ్మ ఆలయంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి అనుగుణంగా పరిసరాలు స్వచ్ఛంగా వుంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి పలువిభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఇఒ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది, అధికారులకు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలు ప్రదేశాలు శుభ్రం చేశారు.

**- దుర్గమ్మకు సంగీతార్చన:**

దుర్గమ్మ ఆలయంలో శనివారం కళావేదికపై భక్తనారద గాన సభ బృందం గాత్ర కచేరిని అద్భుతంగా చేశారు. రెండు గంటలపాటు డా ఆకురాతి కోదండ రామయ్య పలు అమ్మవారి కీర్తనలతో భక్తులను భక్తిసాగరంలో ఓలలాడించారు. దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటోలను అందించారు.

# ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

## హోంమంత్రి వంగలపూడి అనిత..



**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి జిల్లాకో సైబర్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మహిళా పోలీసుల ద్వారా అవగాహన పెంచి నేరాల పట్ల ప్రతి కుటుంబాన్ని జాగృతి చేస్తామని తెలిపారు.శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పోక్సో కేసులను వేగంగా దర్యాప్తు చేసి శిక్షపడేలా చేస్తున్నామన్నారు.ఏళ్లకేళ్లు దాటినా శిక్షపడని స్థాయి నుంచి 4,5నెలల్లోనే శిక్షపడేలా కృషి.చేస్తున్నామన్నారు.ప్రాసిక్యూషన్ విభాగం అందిస్తోన్న సహకారం వల్లే ఇదిసాధ్యమవుతోందన్నారు..పోలీస్ శాఖ, న్యాయ విభాగాల సమన్వయంతో వేగంగా శిక్ష అమలు చేయడం సాధ్యమవుతుంగదన్నారు.చార్జ్ షీట్ ఫైల్ అయ్యాక ఆధారాలను సేకరిస్తేనే శిక్షపడడం సాధ్యమవుతుందన్నారు.గత ఐదేళ్లలో సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్, బాడీ వార్న్ కెమెరా వ్యవస్థల విధ్వంసం చేసారన్నారు.రూ.1012 కోట్లు ఖర్చు పెట్టి కూటమి ప్రభుత్వం పునరుద్ధరణ చేసిందన్నారు.సీసీ కెమెరాల ద్వారా 70 శాతం కేసులలో నిందితులను పట్టుకోవడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వ కల్పించిన .టెక్నాలజీ వసతుల ద్వారా పోలీసుల్లో కొత్త ఉత్తేజం నెలకుందన్నారు...నిందితులను పసిగట్టడంలో సీసీలది కీలక పాత్ర అన్నారు.ప్రతి జిల్లా ఎస్పీ పరిధిలో 510వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా లక్ష్యం నిర్దేశించామన్నారు.ఇళ్లు, దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా సీసీలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలని కోరుతున్నామన్నారు.నేర విచారణ, బాధితులకు న్యాయం చేయడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం ఉందన్నారు. డ్రోన్ వస్తే పేకాట రాయుళ్ళు, తాగుబోతులు,మోసగాళ్లు భయపడి పారిపోయే పరిస్థితిలో పోలీసులు పని చేస్తున్నారు. కోటప్పకొండలో డ్రోన్ వల్లే ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా నిఘా సాధ్యమైంది..బాపట్లలో 16 కిలోమీటర్ల పరిధిలో తీరం, బీచ్ ల నేపథ్యంలో పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా వీకెండ్ లో పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు.గజఈతగాళ్లను గుర్తించి ఎస్డీఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి రెస్క్యూలో మరిన్ని మెళకువలు నేర్పిస్తామన్నారు.జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా వచ్చిన ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలో 10 చోట్ల కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తాం..మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకుల అసభ్యకర వ్యాఖ్యలు, విమర్శల తీరు వారి సంస్కారానికి నిదర్శనమన్నారు.. పోలీస్ విభాగంలోని సాంకేతిక బృందాలకు మరింత నైపుణ్యమందించి పటిష్టంగా మారుస్తామన్నారు. .ప్రైవేట్ బృందాల సహకారంత తీసుకుని సైబర్ నేరాలను నియంత్రిస్తాం.. 95 బ్యాచ్ సీఐలను డీఎస్పీ లుగా ప్రమోట్ చేసే విషయంలో కోర్టు నుంచి ఇటీవల ఊరట లభించిందన్నారు.

సూపర్ న్యూమరీ పోస్టులపైన కూడా దృష్టి పెడతామన్నారు.గత ఐదేళ్లలో పోలీసు రిక్రుట్ మెంట్ జరగలేదున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి సమస్యలను అధిగమించి 6వేల మంది నియామకం చేపడుతున్నామన్నారు., ఏ శాఖకు చెందిన వారో కూడా చెప్పకుండా ఐదేళ్లు పోలీసుల సేవలు వినియోగించుకున్నారు, వాటిని సరిచేస్తామన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

### - లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విఆర్ఓ, తాసిల్దార్‌లు



**సదుం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** రీ సర్వేలో తప్పుగా పడిన భూమికి నెంబర్లు సరిదిద్దమని అడిగితే లంచం డిమాండ్ చేసిన వీఆర్వోను తాసిల్దార్ను ఏసీబీ అధికారులు శనివారం మధ్యాహ్నం దాడులు చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ ఏ ఎస్ పి జెస్సీ ప్రశాంతి డిఎస్పి విమల కుమారిల వివరాల మేరకు సదుం మండలం అమ్మగారి పల్లె పంచాయతీకి చెందిన షఫీ ఉల్లాకు సంబంధించి 2023లో జరిగిన రీ సర్వేలో ఐదు ఎకరాల 60 సెంట్లు పొలం ఐదు ఎకరాల 83 సెంట్లుగా నమోదయినట్లు దానిని సరి చేయమని పలుమార్లు విఆర్ఓ చుట్టూ తిరిగినట్లు చెప్పారు. దాంతోపాటు ఆ భూమి సెటిల్మెంట్ అయితే అసైన్మెంట్ భూమిగా నమోదయింది దీనిని మార్చాలని పలుమార్లు రైతు విజ్ఞప్తి చేసినారు.అయితే తనకు ఒకటిన్నర లక్ష డబ్బు ఇస్తే చేసి పెడతానని వీఆర్వో మహబూబ్ బాషా, ఇన్చార్జి తాసిల్దార్ మారహుస్సేన్ లు డిమాండ్ చేసినట్లు దానితో రైతు విసిగిపోయి ఏసీబీని ఆశ్రయించారు. ఈ మేరకు శనివారం తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతు డబ్బులు అందజేస్తుండగా ఏసీబీ వాళ్ళు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇరువురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఏసీబీ దాడులు విషయం తెలుసుకున్న పలు రైతులు తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి తాము కూడా వీఆర్ఓలకు, డిటికు పలుమార్లు డబ్బులు అందజేశామని ఫోన్ ఫే ద్వారా వేశామని అయితే తమ సమస్యలు పరిష్కరించలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై ఏసీబీ అధికారులు సత్వరమే తమకు ఫిర్యాదు చేస్తే పరిష్కరించే వారిమని చెప్పారు.

## అకాల వర్షాలతో అరటి తోటలు ధ్వంసం

**ఏప్రిల్ 19 ప్రభాతవార్త అర్బన్, రాజంపేట :** అకాల వర్షాలతో అన్నమయ్యజిల్లాలో సాగుచేసిన అరటి తోటలు ధ్వంసం అయ్యాయి. శుక్రవారం రాత్రి ఈదురుగాళ్లు ,వర్షం తాకిడికి రాజంపేట, పుల్లంపేట మండలాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. రాజంపేట మండలంలోని మిట్టమీద పల్లె, కొల్లావారిపల్లె, మేకవారిపల్లె, పోలి,వరదయ్యగారి, మండల కేంద్రమైన పుల్లంపేట గ్రామాలలో అరటి తోటలు నేలకూలాయి. ప్రాథమిక సమాచారం మేరకు 250 ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నట్లు తెలిసిందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవీంద్రబాబు తెలిపారు. అంత ఇష్టం సుమారు ఐదు కోట్ల దాకా పంట నష్టం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.116 మంది రైతులు పంటను నష్టపోయారని తెలిపారు. ఇప్పటికే ఆయా మండలాలలో స్థానిక ఉద్యానవన శాఖ అధికారులు సర్వే చేపట్టారని తెలిపారు. ఇదిలా ఉండగా దెబ్బతిన్న అరటి తోటలను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు జగన్మోహన్ రాజు శనివారం పరిశీలించారు. పంట నష్టం విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్లి ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని,టీడీపి గ్రామీణ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, పలు రైతులు పాల్గొన్నారు.



మేకవారిపల్లెలో దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలిస్తున్న టిడిపి అధ్యక్షుడు జగన్మోహాన్ రాజు

## చేనేత వాస్తకళల రంగ సలహాదారుగా సుచిత్ర ఎల్ల

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:**చేనేత హస్తకళల అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ఎండీ సుచిత్ర ఎల్ల నియమితులయ్యారు. ఈ రోజు ఆమె కార్యాలయంలో అధికారులను సంస్థ గురించి సమాచారాన్ని అడిగి తెలుసు కున్నారు. విజయ వాడలోని ఆప్కో కార్యాలయంలో ఆమె నిన్న బాధ్యతలు స్వీకరించారు. ఎంతో ప్రాధాన్యం కలిగిన రంగానికి తనను సలహాదారుగా నియమించినందుకు ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రంగం అభివృద్ధికి తన ఆలోచనలు లక్ష్యాలను వెల్లడించారు. రాష్ట్రంలో చేనేత రంగం అంటే కేవలం దారాఉ వస్త్రాలు మాత్రమే కాదు .దాని వెనుక అద్భుత నైపుణ్యాలు, వారసత్వం ఉన్నాయి అని పేర్కొన్నారు. ప్రతి హ్యాండ్లూమ్ క్లస్టర్ పరిధిని విస్తరించడం ఆధునిక పోకడలకు అనుగుణంగా డిజైన్లు రూపొందించేలా చూడటం ప్రపంచవ్యాప్తంగా ఆ రంగాల్లో వస్తున్న మార్పులపై చేనేత కళాకారులకు అవగాహన కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడం లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం ఆమె ఆప్కో ఉద్యోగులతో సమావేశమయ్యారు.

లేపాక్షి షోరూమ్‌కు చేరుకుని హస్త కళాఖండాన్ని పరిశీలించారు. ఆమె వెంట చేనేత , హస్తకళల విభాగం కమిషనర్ రేఖారాణి ఉన్నారు. సుచిత్ర ఎల్ల రెండేళ్లపాటు సలహాదారుగా కొనసాగుతారు. భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు, ఎండీగా ఆమె విజయవంతమైన పారిశ్రామికవేత్తగా నిలిచారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా ఉన్న ఆమె, భారత పరిశ్రమల సమాఖ్య దక్షిణ భారత విభాగం ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు.



చేనేత వాస్తకళల అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర ఎల్ల

## శివయ్య సేవలో సమంత - రాహుకేతు దోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త** ప్రముఖ చలనచిత్ర కథానాయిక,నిర్మాత సమంత కుటుంబసభ్యులతో శనివారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ఇప్పటి వరకు చలన చిత్రనటిగా ఉన్న సమంత తొలి సినిమా నిర్మాత అయ్యారు. ఆమె నిర్మించిన శుభం సినిమా విజయవంతం కావాలని వాయులింగేశ్వరుని పూజించుకున్నారు. ఆమె శ్రీకాళహస్తీశ్వరాలయం వద్దకు రాగా ఇక్కడి సిబ్బందిని తాను రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ప్రోటోకాల్ ఎఇఒ సతీష్‌మాలిక్, పిఆర్ఓ రవిలు ఆమెకు ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లు(రూ.5000)లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని సన్నిధిలో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. శనివారం శనీశ్వరునికి నిర్వహిస్తున్న ప్రత్యేకాభిషేకాల్లో సమంత పాల్గొన్నారు.

## రైతులకు 50 వేల కొత్త కనెక్షన్లు

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు 50 వేల కొత్త కనెక్షన్లను ప్రభుత్వం ఇవ్వనుంది. వాటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని డిస్కంలను ఆదేశించింది. వాటికోసం సుమారు 450 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. కనెక్షన్ల మంజూరు కోసం అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు ఇతర మెటరియల్‌ను డిస్కంలు సమకూర్చు కుంటున్నాయి. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కనెక్షన్లను పూర్తి చేయాలనికూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కొక్క రైతుకు 5 హార్స్‌పవర్ మోటారును వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ లెక్కన ఒక 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ముగ్గురు రైతులకు కనెక్షన్ ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఒక్కో కనెక్షన్‌ను సగటున 5 స్తంభాలను వినియోగించాలి. వాటిలో మూడు స్తంభాలు వాటికి అవసరమైన మెటీరియల్‌ను డిస్కం ఉచితంగా అందించాలి. అంతకుమించి అవసరమైతే మాత్రం ఖర్చును రైతు భరించాలి. దానికి అవసరమైన కండక్టర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు , ఇతర మెటీరియల్, లేబర్ ఖర్చులు కలిపి సుమారు రూ.2.5 లక్షల వరకు అవుతుంది. అంటే ఒక్కొక్క రైతుకు ఇచ్చే కనెక్షన్‌కు ప్రభుత్వం సగటున రూ.85 వేల వరకు ఖర్చు చేయాలి. ఏజెన్సీ ఏరియా, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం దగ్గర ప్రతి రైతుకు ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వాల్సి వస్తుంది. అలాంటి చోట కనెక్షన్‌కు రూ.2.5 లక్షల చొప్పున ఖర్చు అవుతుంది.

## మెగా డిఎస్సీ అభ్యర్థుల వయోపరిమితి పెంపు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మెగా డీఎస్సీ అభ్యర్థులకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మంచికబురు తెలిపింది. అభ్యర్థుల వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు అధికారికంగా ఉత్తర్వులు అందుబాటులోకి తీసుకుని వచ్చిం ది.42 ఏళ్ల నుంచి 44 సంవత్సరాలకు పెంచు తూ ఉత్తర్వులిచ్చింది. వయోపరిమితి పెంపు ఈ మెగా డీఎస్సీకి మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. కటాఫ్ తేదీని 2024 జులై 1గా నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. స్థానికులతోనే 80 శాతం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుంది.

# తిరుమల సమాచారం

## సిఆర్ఒ సమగ్ర పునర్వ్యవస్థీకరణ

### -2047 మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా అభివృద్ధి



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని దశాబ్ధాల క్రిందట అప్పటి అవసరాలకు, భక్తుల సంఖ్యకు తగ్గట్లు నిర్మించిన గదుల కేటాయింపు కేంద్రీయ విచారణ కార్యాలయం(సిఆర్ఒ)భవనాలను సమగ్ర పునర్వ్యవస్థీకరణ చేయనున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామల రావు తెలిపారు. రోజురోజుకూ పెరిగిపోతున్న భక్తుల సంఖ్యతో తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారన్నారు. రద్దీ సమయంలో సామాన్యభక్తులు, ఇతరత్రా సిఫార్సు లేఖలతో వచ్చే భక్తులు అధిక సంఖ్యలో ఉండటంతో సిఆర్ఒ భవనాలను 2047 విజన్ అనుగుణంగా మాస్టర్‌ప్లాన్ అమలుచేయనున్నామన్నారు. శనివారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ఆర్కిటెక్ డాక్టర్ జి,కార్తీక్, టిటిడి సిఇ సత్యనారాయణ, టిటిడి పట్టణప్రణాళిక డిజైన్ నిపుణుడు రాముడు, తిరుమల ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, వివిఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి ఆయన అన్నమయ్యభవనంలో కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై సమీక్షించారు. తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా కేంద్రీయ విచారణ కార్యాలయంలో మెరుగైన వసతులు కల్పించాలని యోచిస్తున్నామన్నారు. సిఆర్ఒ వద్ద ఉన్న భక్తులకు వసతి, దర్శన టిక్కెట్లు, ఇతర అవసరమైన సేవలను అందించే ప్రధాన కేంద్రంగా పనిచేస్తోందని, భక్తుల రాకపోకలను సులభతరం చేయడం, ఆధ్యాత్మిక మహత్యాన్ని, పర్యావరణానికి అనుగుణమైన నగర ప్రణాళికా సూత్రాలను సమన్వయం చేస్తున్నామన్నారు. ప్రత్యేక క్యూలైన్లు ,భక్తులు వేచివుండే ప్రాంతాలు, ప్రస్తుత భవనాల పునరుద్ధరణ వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. సిఆర్ఒ భవనాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, అలాగే వచ్చే కొన్ని దశాబ్ధాల అవసరాలను దృష్టిలో ఉంచుకోవడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ఇఒ స్పష్టం చేశారు.

## ఎస్వీ సర్వశ్రేయ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్టులలో ఎస్వీ సర్వశ్రేయట్రస్ట్‌కు దాత విరాళమందించాడు. బెంగుళూరుకు చెందిన బిఎంకె నగేశ్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలసి 10లక్షలు రూపాయలు డిడిని విరాళంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరికి అందించారు.

## వెంకన్న సేవలో సినీనటులు



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సినీనటులు శుభం చిత్ర బృందంతో కలసి నటిసమంత, డ్రాగన్ చిత్ర బృందంతో కాయాదులోహార్ శనివారం వేకువజామున సుప్రభాతసేవలో స్వామివారిని దర్శించుకున్నారు. అందరికీ మంచి జరగాలని వేడుకున్నామన్నారు. ఆలయ అదికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన సమంతతో అభిమానులు సెల్ఫీలు దిగేందుకు, చూడటానికి ఉత్సాహం చూపారు.

## తిరుమలను పరిశుభ్రంగా ఉంచుదాం

### - ఘాట్‌రోడ్లపై చెత్త విసరకుండా డస్ట్‌బిన్‌లు

### - స్వచ్ఛతిరుమల పరిశుభ్రంలో టిటిడి అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం,ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్ర క్షేత్రాలలో తిరుమల ఒకటని, తిరుమలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. భక్తులు తిరుమలలో, తిరుపతికి తిరుగుప్రయాణంలో ఘాట్‌రోడ్లలో చెత్త విసరడం, వ్యర్థాలు, ఇతరత్రా వినియోగంలోలేని వస్తువులను విసరడం మానుకోవాలని ఆయన కోరారు. రోడ్లపై చెత్తవిసరకుండా డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేస్తామన్నారు . రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛాంధ్ర,స్వచ్ఛ తిరుమల మూడవ శనివారం కార్యక్రమం చేపట్టారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్‌రోడ్డు, నడకమార్గాలను టిటిడి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలసి అదనపు ఇఒ చౌదరి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రం తిరుమలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భక్తులు తాము ప్రయాణించే వాహనాలనుండి చెత్తను పడేయరాదని విజ్ఞప్తి చేశారు. తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, మంచినీటి సీసాలను తీసుకువచ్చి రోడ్లపక్కన పడేస్తున్నారన్నారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్తపోగైందన్నారు.

400మంది సిబ్బందితో కలసి పోలీసులు, విజిలెన్స్, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ స్వచ్ఛతిరుమలలో పాల్గొన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచడంలో 6వేలమంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారన్నారు.వారి కృషిని అభినందించారు. స్వచ్ఛతిరుమల కార్యక్రమానికి సహకరించాలని చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్, వివిఎస్ఒ సదాలక్ష్మి, పిఆర్ఒ నీలిమ ,శ్రీవారిసేవకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కృష్ణాజలాల వివాదంపై జూన్ 23న విచారణ

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజలాల వివాదంపై జూన్ 23న సుప్రీంలో విచారణ జరుగనున్నది. కృష్ణా జలాల పంపకానికి సంబంధించి పలు కేసులను రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసింది. ఆ కేసుల్లో ఈ విచారణ జరుగున్నది. బ్రిజేష్ ట్రిబ్యునల్‌లో ప్రస్తుతం ఏపీ.టీజీ రాష్ట్రాలు తమ వాదనలు విన్పిస్తున్నాయి. ప్రస్తుతం ట్రిబ్యునల్ సభ్యులు తెలంగాణా వాదనలు వింటున్నారు. ఆ తరువాత ఏపీ వాదనలు ట్రిబ్యునల్ వింటుంది.మే మొదటి వారంలో ఈ వాదనలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో 811 టిఎంసిల నీటి కేటాయింపుల అంశంపై బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్రం కోరుతోంది. ఈ తీర్పు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసిలు, తెలంగాణాకు 299 టిఎంసిల నీటిని పంపిణీ చేశారు. దీనికి సంబంధించిన దాఖలు చేసిన కేసుకు సుప్రీంకోర్టు 1230వ నెంబర్‌ను కేటాయించింది. ఆ కేసు జూన్ 23న విచారణకు రానుంది. ఈ కేసులో ఇప్పటికే ముకుల్ రోహిత్గీ, జయదీప్ గుప్తా, ఉమాపతి, ఎపి ఎజి తదితరులు వాదనలు వినిపిస్తున్నారు. మే నెలలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అదనంగా మరో ముగ్గురు న్యాయవాదులను నియమించాల్సి ఉంటుందని జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. త్వరలో నియామకాలు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాల్సి వచ్చినప్పుడు తాము వాదనలు వినిపిస్తామని చెప్పారు.

దీనిపై ఇప్పటికే 666 నెంబరుతో కేసు నడుస్తోందని పేర్కొన్నారు. ఈ కేసు మే 7, 8, 9 తేదీల్లో విచారణ జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరిపారని, వాటి ప్రకారం నీటిని వాడుకోవాల్సి ఉందని వివరించారు. విభజన సమయంలోనూ 66:34 రేషియోలో కేటాయింపులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే విద్యుత్ ప్రాజెక్టులన్నీ తెలంగాణా పరిధిలో ఉండటంతో 50 : 50 పద్ధతిని ముందుకు తెచ్చారని, దీన్ని రాష్ట్రం అంగీకరించడం లేదని వివరించారు. కొన్ని సందర్భాల్లో విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని విడుదల చేస్తున్నారని, దీనిపైనా తాము ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. రాష్ట్ర విభజన అంశం అనేది రాజకీయమైందని, జలాల వివాదం వల్ల జరగలేదనే అంశాన్ని తాము సుప్రీం కోర్టుకూ తెలిపామని అధికారులు స్పష్టం చేశారు. క్యాచ్‌మెంట్ తమకు ఉందని తెలంగాణా చెబుతున్నా, నీటి కేటాయింపుల సమయంలో అన్నిటినీ పరిగణనలోకి తీసుకునే ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు జరిపారనే విషయాన్ని తాము న్యాయస్థానం ముందుంచామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బ్రిజేష్ ట్రిబ్యునల్ విచారణ జూన్‌తో ముగియనుంది. అదే సమయంలో సుప్రీం కోర్టులోనూ కేసు విచారణకు రానుంది. ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పు ఏదైనా సుప్రీం కోర్టులో కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే న్యాయవాదులను ప్రభుత్వం నియమిస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణా మాత్రం జలాల పున:పంపిణీ అంశాన్ని కూడా ముందుకు తెచ్చింది. దీనిపై రాష్ట్రం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ట్రిబ్యునల్‌కు వాదనలు వినిపిస్తున్నామని, పిటీషన్ కూడా దాఖలు చేశామనీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పునర్విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు, తక్కువ నీరు ఉన్నప్పుడు ఎలా వినియోగించుకోవాలనే అంశంపై విచారణ జరుగుతోంది.

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు

## రేణిగుంటలో అత్యధికంగా 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో ఎండలు మంటలు పుట్టిస్తున్నాయి,ఇంట్లోంచి బయటకు అడుగుపెట్టాలంటనే జనం భయపడుతున్నారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా బిపి, షుగర్, గుండె జబ్బులున్న వ్యక్తులు ఎండలో తిరగొద్దని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండల చేయరాదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ, ఖర్చీఫ్ కట్టుకోవాలని, గొడుగు ఉపయోగించాలన్నారు. చెవుల్లోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అకస్మాత్తుగా పిడుగులతో పడే వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంటలో అత్యదికంగా 42.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. శనివారం ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 42.6 డిగ్రీలు,వైఎస్ఆర్ జిల్లా అట్లూరులో 42.3, పల్నాడు జిల్లా కాకాని 41.6డిగ్రీ అన్నమయ్య జిల్లా కంబాల కుంటలో 41.5 డిగ్రీలు. చిత్తూరు జిల్లా నగరిలో 41.4డిగ్రీలు, నెల్లూరు జిల్లా జలదంకిలో 41.3 డిగ్రీలు, నంద్యాల జిల్లా పాలములపాడులో 41.2డిగ్రీలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. 12 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు 19 మండలాల్లో వడగాడ్పులు ఈనెల 20న విజయనగరం జిల్లాల్లో 10మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 2 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. వడగాడ్పులు వీచే జిల్లాలో శ్రీకాకుళంలో 1, విజయనగరంలో 9, మన్యంలో 8, అల్లూరిలో 1 మండలంలోవడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. పాటు ఇతర ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని, రికార్డు సమయంలో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించామని అధికారులు తెలిపారు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మహారాష్ట్ర అధికారులను ప్రాజెక్ట్ సిఈ కే నరసింహామూర్తి శాలువా కప్పి సత్కరించారు.

మహారాష్ట్ర అధికారులకు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం గురించి సిఈ కే నరసింహామూర్తి,

ఈఈ డి శ్రీనివాస్, ఏఈఈలు పద్మకుమార్, అనీల్ కుమార్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర, డి జీ ఎం మురళి పమ్మి వివరించారు.



# వజ్ర సంకల్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

**( చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా)**

**ప్రభాతవార్తప్రతినిధి- విజయవాడ** రాజకీయాలంటేనే పరమపద శోపనం(ల్యాడర్)గా వర్ణిస్తారు.ఎన్ని నిచ్చెన్న మెట్లు ఎక్కినా చివరి క్షణంలో పాము కాటువేస్తే,మళ్ళీ మొదటి చదరం నుంచే ఆట ప్రారంభించాలి.రాజకీయాలో పడిలేవడం అసాధ్యమనేది రాజకీయ విజ్ఞుల అనుభవ అనంతర ఉవాచ.ఇందుకు నిదర్శనంగా కాంగ్రెస్ పార్టీని చెబుతారు.ఎదురే లేదనుకున్న పార్టీ ఇప్పుడు కనీసం 100 ఎంపీలు గెలుచుకోలేని స్థితిలో ఉంది.ల్యాడరింగ్ క్రీడలో లాజిక్ తెలియక పైకి ఎగబాకలేక కిందకు జారుతుంది.ఇందుకు భిన్నంగా పార్టీ పెట్టిన వాడితోనే కాలగతిలో కలిసిపోతుందనుకున్న తెలుగుదేశం పార్టీకి కీలక రథసారధిగా నిలిచారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. రాజకీయాన్ని వృత్తి .ప్రవృత్తిగా చేసుకుని నాయకుడిగా అంచలంచెల ఎదిగిన నేత ఆయన.సీఎంగా దగ్గర,దగ్గర 15ఏళ్ళు పనిచేసినా, చేస్తున్నా ఆయనతో విశిష్ట వ్యక్తిత్వం.ఎంతటి క్లిష్ట పరిస్థితులైన సమర్ధవంతంగా ఎదుర్కొనే స్థిర నాయకత్వ పటిమ.చలింపులేని స్వాభావం ఆయనను ఏపీ ప్రజల్లో ఒక మహానేతగానే నిలిపాంయి. 1978లో క్రియాశీలక రాజకీయాల్లో కాంగ్రెస్‌నేతగా అడుగుపెట్టి ఎంఎల్ఏగా. మంత్రిగా. సినిమాటోగ్రఫీ సంస్థ చైర్మన్ ఆయన కీలక భూమికలను పోషించారు. అప్పటి కాంగ్రెస్ వ్యతిరేక భావజాలం ఎక్కువగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రచురణ మాధ్యమాల అధినేతలు ఆలోచనలో భాగం రూపుదిద్దుకున్న ప్రాంతీయ రాజకీయ పార్టీ రూపకల్పన వ్యూహం.ఆ నాటి అత్యంత జనాదరణ కలిగిన చలనచిత్ర నటుడు ఎన్టీ రామారావు నేతృత్వంలో ప్రజల మధ్యకు వచ్చింది. ఈ పార్టీ పెట్టిన కొద్దినెలలకు జనాదరణ దిశలో దూసుకుని పోతున్నా, పార్టీని పెట్టింది తనకు స్వయానా పిల్లను ఇచ్చిన మామగారు అయినప్పటికి కాంగ్రెస్‌ను వదలిపెట్టలేదు చంద్రబాబు. ఎన్నికల్లో తన మామగారు పెట్టిన పార్టీ అభ్యర్ధి చేతిలో ఒడిపోయినా, భంగపడలేదు చంద్రబాబు.అయితే అనంతర పరిణామాల్లో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అమెరికా వెళ్ళిన తరుణంలో అదే ప్రభుత్వంలో రెండవ స్ధానంలో ఉన్న నాటి ఆర్ధిక మంత్రి నాదెండ్ల భాస్కరరావు ఊహించని దెబ్బ కొట్టారు.కాంగ్రెస్ మద్దతులో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు.ఆ తరుణంలో అమెరికా నుంచి హడావిడిగా వచ్చిన ఎన్టీఆర్‌కు మద్దతుగా జనాన్ని జాగృతం చేయడంలో చంద్రబాబు పరోక్షంగా ఎంతో కృషి చేసారు.పార్టీకి సైదాంతికంగా ఉపిరి పోసిన శక్తుల సహకారంతోనే తిరిగి ఎన్టీఆర్‌ను గద్దె నెక్కించడంలో చంద్రబాబు అత్యంత చాతుర్యం ప్రదర్శించారు. నిజానికి క్యాంపు రాజకీయాలు నడపటంలో నాటి బిజెపి ఎంఎల్ఏ, నేటి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి సహకారంతో ఆయన చేసిన మంత్రాంగం తిరిగి నెల తిరగకుండా రామారావును ముఖ్యమంత్రిని చేసింది. అనంతరం మధ్యంతర ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మేజార్టీతో అధికారంలోకి వచ్చింది.పార్టీ ప్రధాన కార్యదర్శిగా చంద్రబాబు తిప్పిన చక్రం ఎంఎల్ఏల్లో ఆయన చాణక్యం పట్ల ఓ బలీయమైన నమ్మకం కలిగించింది.1989లో టీడీపీ ఓటమి పాలైన సందర్భంలో రామారావు అసెంబ్లీలో అడుగుపెట్టడానికి సముఖత చూపని తరుణంలో విపక్షం పక్షాన ఆయన గళంలో అసెంబ్లీలో మారుమ్రోగింది.1994లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వంలో ఆయనది రెండవ స్ధానం,బాబు ఆర్ధిక మంత్రిత్వశాఖను నిర్వహించే వారు. చిత్రంగా 1995నాటికి నందమూరి తారక రామారావు ద్వితీయ కళత్రం నందమూరి(వీరగంధం) లక్ష్మీపార్వతి ప్రభుత్వానికి కళ తప్పిస్తున్నారనే నేపథ్యంలో చంద్రబాబు రాజకీయంగా ఇది వ్యూహాత్మకమనే అభినందన నడుమ ఎన్టీఆర్‌ను పక్కకు తప్పించి ముఖ్యమంత్రి అయ్యారు.జనం కిక్కురుమనలేదు.కారణం పార్టీ వ్యూహకర్తలను మెప్పించి,ఆయన మామను గద్దెదించారు.చిత్రంగా రామారావు కుటుంబసభ్యులు దాదాపు అందరు ఆయనకు అండగా నిలిచారు.ఆయన పరిపాలనలో అనుసరించి వినూత్న విధానాలు ఆయనకు మంచి గుర్తింపును తీసుకుని వచ్చాయి.రామారావు పెట్టి మద్యం నిషేధాన్ని ఎత్తివేసినా ఈ విషయంలో పెద్ద ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన వ్యూహకర్తలు నోరుమెదపలేదు. కిలో బియ్యం రూ.రెండును ఎత్తివేసినా ప్రజలు ఆయనను వ్యతిరేకించలేదు.చంద్రబాబు సైతం చంద్రబాబు సైద్ధాంతికంగా రామారావును ఓన్ చేసుకున్నారనే దిశలో ప్రజలు ఆయనను విశ్వసించారు.రామారావు విషయంలో ఆయన ఏ నాడు,ఆయన అప్రతిష్టతకు గురిచేసే ప్రయత్నం అధికారంలో ఉన్నా చేయలేదు. అప్పటికి,ఇప్పటికి ఆయన పార్టీలో ఎన్టీఆర్‌కే ప్రాధాన్యతను ఇస్తారు. ప్రజలు చంద్రబాబునే రామారావు రాజకీయ వారసునిగా ఆదరించేంతగా ఆయన వ్యవహరిస్తున్నారు. 1999లో తన పాలన పటిమ. వ్యూహాత్మక ఎత్తుగడలతోనే ఆయన తిరిగి అధికారంలోకి వచ్చారు.(ఆ సమయంలో ఆయన బిజెపితో పొత్తుపెట్టుకున్నారు.ఆయనకు వ్యతిరేకంగా లక్ష్మీపార్వతి పార్టీ పెట్టినా, రామారావును గద్దె దించిన అంశాన్ని ప్రచారంలో పెట్టినా చంద్రబాబు అత్యధిక మేజార్టీతో అధికారంలోకి వచ్చారు.2004,2009లో ఆయన పార్టీ ఓటమి పాలైనప్పటికి ఆయన విపక్షనేత సమర్దవంతంగా వ్యవహరించారు.

# పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు శనివారం పోలవరం ప్రాజెక్ట్ , పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. మహారాష్ట్ర జలవనరుల శాఖ కార్యదర్శి సంజయ్ బెల్సారే, గోదావరి నది నిర్వహణ ఔరంగాబాద్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ తీర్మన్వర్, జలవనరులవిభాగం పుణె చీఫ్ ఇంజనీర్ హనుమంత్ గుణాలే,సీడీఓ నాసిక్ విభాగం చీఫ్ ఇంజనీర్ ఆశీష్ డియోగడే పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమలను సందర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ లో స్పిల్ వే, స్పిల్ వే గేట్లు, ఫిష్ లేడర్, ఎగువ, దిగువ కాఫర్ డామ్స్, డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రాంతం, పోలవరం జల విద్యుత్తు కేంద్రం తదితరాలను వీరు ఆసాంతం పరిశీలించారు.డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, దాని నిర్మాణానికి ఉపయోగించే యంత్రాలు, మెటీరియల్ వివరాలను వారు తెలుసుకున్నారు.

పోలవరం ప్రాజెక్టులో ఫిష్ లేడర్ ప్రత్యేకతను ఏపీ జలవనరుల శాఖ అధికారులు ప్రత్యేకంగా వివరించారు. గోదావరి నదికి వరద సమయంలో పులస చేప వరదకు ఎదురీదుతూ వస్తుందని, ప్రత్యేకంగా ఆ చేపల కోసమే ఫిష్ లేడర్ నిర్మించామని, దేశంలో మరెక్కడా ఇలాంటి నిర్మాణం లేదని మన అధికారులు మహారాష్ట్ర అధికారులకు వివరించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి మహారాష్ట్ర అధికారులు పట్టిసీమ ఎత్తిపోతల పథకం సందర్శించారు. అక్కడ పంప్ హౌస్, ఫోర్ బే లను పరిశీలించారు. గోదావరి నది కి వరద వచ్చే సమయం లో ఆ నీటిని పట్టిసీమ ద్వారా తరలించించారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలలు

## - జగ్గయ్యపేట గురుకుల పాఠశాలలో మెగా నేత్ర వైద్యశిబిరం



జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండెపు దశరధజనార్ధన్, వేదికపై ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన, విద్యావిషయాల్లో బోధనలు, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించే రీతిలో శిక్షణలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఎన్‌డిఏ ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జయప్రద ఫౌండేషన్ చైర్మన్, మాజీఎంఎల్‌సి తొండెపు దశరధజనార్ధన్, టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. జయప్రద ఫౌండేషన్ సేవా సంస్థ ద్వారా స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల సంయుక్త పాఠశాల, కళాశాలలో శనివారం ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. శిబిరంలో దంత, జనరల్ మెడిసిన్, రక్త పరీక్షలను కూడా నిర్వహించి బాలికలు 468 మందికి ఉచితంగా మందులు, టూత్ పేస్టులు అందజేశారు. అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆదర్శాన్ని అందిస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో ఆర్తులను ఆదుకునే సేవా కార్యక్రమాలు కొనసాగించటం అభినందనీయమని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ ఒక సేవా సంస్థ ద్వారా అద్భుతంగా సేవలు నిరంతరంగా కొనసాగించటం ప్రశంసనీయమని జనార్ధన్‌ను ప్రశంసించారు. కాగా కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె లక్ష్మీ సుజాత, జయప్రద ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కట్లా వెంకటనరసింహారావు, ట్రస్టు ఆపరేటివ్ ఆఫీసర్ చాముండేశ్వరి, వెలమాటి చంద్రమౌళి, వైవిఎస్ రెడ్డి, డాక్టర్ సుదీప్తి, స్థానిక నేతలు గద్దె రాజ్యలక్ష్మి ,, కానూరు కిషోర్, యానాల గోపీచంద్, గింజుపల్లి రమేష్, అమ్మనబోయిన రాణి, నెట్టెం శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోన దుర్గాపురంలో జనసేన పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుకు చెందిన భూమిలో శనివారం చేపట్టిన ఆక్రమణల తొలగింపు వివాదాస్పదం అయ్యింది. ఇటీవల ఎఫ్‌లైన్‌కు దరఖాస్త చేసుకోగా దాదాపు 24 మంది 20 సెంట్ల భూమిని ఆక్రమించినట్లు తేలటంతో వారిని ఖాళీ చేయాలని ఉదయభాను కోరగా వారు నెల రోజుల గడువు కోరారు. గడువు ముగిసినా వారిలో స్పందన లేకపోవటంతో శనివారం ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టటంతో నివాసితులు అడ్డుపడ్డారు. తాము నాలుగు దశాబ్ధాలుగా ఇక్కడ నివాసాలు ఏర్పాటుచేసుకున్నామని ఇప్పుడు వెళ్ళిపోమంటే ఎక్కడికి పోవాలంటూ ప్రశ్నించారు. ఈవివాదం జరుగుతున్న సమాచారం తెలుసుకుని రెవిన్యూ సిబ్బంది, పోలీసులు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అక్కడకు చేరుకున్నారు.

# గోమాతల మొర వినేదెవరు?

## గోశాలలో భారంగా సంరక్షణ

**తిరుపతి,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** సకలదేవతాస్వరూపాలుగా భావించి గోమాతలను పూజించే హిందూ సాంప్రదాయంగా అనాదిగా వస్తోంది.ఇప్పుడు ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని ఎస్వీ గోశాలలో గత కొంతకాలంగా నెలకొన్న అక్రమాలతో,గోవుల మరణాలతో గోమాతల మొర వినేదెవరనేది?ఇప్పుడు గోసంరక్షకులు, శ్రీవారి భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. గోశాలలో 3వేల వరకు పలు రకాల గోవులు ఉన్నాయి. వీటిల్లో 550వరకు నాణ్యమైన,ఉన్నతజాతి దేశవాళీ ఆవులు సాహివాల్, గిర్,కాంకీర్ జాతుల ఆవులు గుజరాత్,పంజాబ్, రాజస్థాన్ నుండి గోశాలకు తీసుకువచ్చారు. గోప్రేమికులు దాతలుగా వీటిని విరాళాల రూపంలో అందించారు. ఈ గోవుల నుండి రోజువారీగా 1,500లీటర్ల పాలు సేకరించి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి కైంకర్యాలకు వినియోగిస్తున్నారు. గోశాలలో గోవుల సంరక్షణకు 250మంది వరకు సిబ్బంది సేవలందిస్తున్నారు.అయితే ఇక్కడ గోవులకు ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం మూడుపూటలా పచ్చిగడ్డి, దాణా, పౌష్టికాహారమైన దాణా అందిస్తున్నారు. గోశాలలోనే దాణా తయారుచేసే యంత్రాలను నెలకొల్పారు. గతంలోనూ గోశాలలో వయోభారం, వ్యాధుల బారినపడి ప్రతినెలా గోవులు మరణించిన ఘటనలు ఉన్నాయి. అప్పట్లోనూ ఈ ఉదంతం వెలుగుచూడలేదు.పైగా దేశవాళీ ఆవుల పేరుతో గత ఐదేళ్ళలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ట్రస్ట్‌బోర్డు పెద్దలు కూడా స్వదేశీ ఆవులను తీసుకువచ్చి గోశాలలో సంరక్షణ చేస్తున్నారు. గత ఐదేళ్ళలోనూ ఆవులు మృతి చెందాయనేది ఇటీవల టిటిడి ఇఒ శ్యామలరావు, గోశాల మేనేజర్ మీడియాకు అధికారికంగా లెక్కలు వెల్లడించారు. 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండటం, టిటిడి ట్రస్ట్‌భోర్డు చైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్‌నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్‌నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15,సెప్టెంబర్‌లో 21గోవులు, అక్టోబర్‌లో 19గోవులు, నవంబర్‌లో 13,డిసెంబర్‌లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాదుల కారణంతో 191 గోవులు మృతి చెందాయని వివరణ ఇచ్చారు. ఏటా 5వేలకోట్ల రూపాయలుపైగా వార్షిక బడ్జెట్ ఆదాయం ఉన్న టిటిడి ధార్మికసంస్థలో ప్రత్యేకంగా తిరుపతి,తిరుమలలోని గోశాలలో దేశీయగోవులు, ఇతర రకాల గోవుల సంరక్షణ భారంగా మారిందా?అనే అనుమానాలు కూడా ఇప్పుడు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ కారణంగానే గోవులు మరణిస్తున్నా వాటికి అవసరమైన వైద్యం, మందులు ఎందుకు అందుబాటులో లేకపోతోందా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. టిటిడి గోవుల సంరక్షణకు ప్రత్యేకంగా ఎస్వీ గోసంరక్షణట్రస్ట్ కూడా నిర్వహిస్తోంది. ఈట్రస్ట్‌కు గోప్రేమికులు, దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. దీనిద్వారా వచ్చే వడ్డీతో గోవుల సంరక్షణ మరింత సులభమే అవుతుంది. అయితే ఎస్వీ గోశాలలో గోవుల సంరక్షణలో లోపాలు ఏమిటన్నది ఇప్పుడు అందరిలోనూ నెలకొన్న అనుమానాలు. గోశాలలో ఉన్న గోవులు,దేశీయ జాతి ఆవులు ఆరోగ్యంగానే ఉన్నాయా?అనే సంశయం నెలకొంది. గోవులకు అందిస్తున్న దాణా కూడా నాసిరకంగా ఉందనేది విమర్శలు. గత ఐదేళ్లలో కాలంచెల్లిన మందులు,పాచిపట్టిన నీరు, పురుగులుపడ్డదాణా అందించారని ఇటీవల టిటిడి ఇఒ శ్యామలరావు సంచలన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. గత ఐదేళ్ళలో చనిపోయిన గోవుల వివరాలను కూడా నమోదు చేయలేదని, టిటిడి విజిలెన్స్ నివేదికల్లో నమోదైనా ఎలాంటి తీసుకోలేదు.

# జెఇఇ మెయిన్-2025లో కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థుల అఖండ విజయం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన జెఈఈ మెయిన్-2025 పోటీ పరీక్షా ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీలలో మొదటి 100 లోపు 9 ర్యాంకులు సాధించారని స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్ హేమంత్ అభిరామ్ ఆలిండియా 18వ ర్యాంకు, వై జశ్వంత్ చౌదరి 22వ ర్యాంకు, ఎల్ చెర్విత 22వ ర్యాంకు సాధించారని ప్రకటించింది. మొదటి 100లోపు వివిశ కేటగిరిల్లో 18, 22, 22, 26, 31, 34, 53, 60, 74 వంటి 9 ర్యాంకులు సాధించారని.. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.




# కూతురి మామతో తల్లి పరార్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** కూతురు మామగారితో కలిసి ఒక మహిళ పారి పోయింది. ఇంట్లోని నగలు, నగదు, ఇతర విలువైన వస్తు వులను వెంట తీసుకెళ్లింది. భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. పారిపోయిన వారికోసం వెతుకు తున్నారు.

# శ్రీచైతన్య సెన్సేషనల్ హ్యాట్రిక్ రికార్డ్

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో రెండు ఫస్ట్ ర్యాంకులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** జెఈఈ మెయిన్-2025 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్ సృష్టించింది. ఒక్క తెలుగు రాష్ట్రాల నుండే 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో ఫస్ట్ ర్యాంక్ వంగా అజయ్ రెడ్డితోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో దేవ్‌దుత్త మజ్జి, ఫస్ట్ ర్యాంక్, తోష్నివాల్ శివేన్ 9వ ర్యాంక్, శక్షం జిందాల్ 10వ ర్యాంక్‌తోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 10 లోపు 4 ర్యాంకులు, 100 లోపు 27 ర్యాంకులు, 1000 లోపు 150 పైగా ర్యాంకులు, ఆల్ కేటగిరిలో 10లోపు 10 ర్యాంకులూ సాధించి రికార్డ్ సృష్టించింది శ్రీచైతన్య. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల నుండి ఒకే సంవత్సరం జెఈఈ మెయిన్‌లో 300కి 300 మార్కులతో హాట్రిక్ రికార్డులు. గత మూడు సంవత్సరాలలో తెలుగు రాష్ట్రాల నుండి వరుసగా జెఈఈ మెయిన్‌లో 300కి 300 మార్కులు సాధిస్తూ హాట్రిక్ రికార్డ్ సృష్టించిన ఘనత ఒక్క శ్రీచైతన్యకే సాధ్యమయిందని, ఒకే సంవత్సరం మూడు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఓపెన్ కేటగిరిలో మూడు ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో హాట్రిక్ రికార్డుల ఘనత కూడా శ్రీచైతన్యదే అని, ఇంతటి ఘన విజయాలకు కారణమైన శ్రీచైతన్య అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్ ఆన్లైన్ యాప్, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# 21 నుండి రైతు మహోత్సవం

## వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** తెలంగాణలో రైతు మహోత్సవాన్ని నిర్వహించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నట్టు వ్యవసాయశాఖ సంచాలకుడు డాక్టర్ బీ గోపీ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ఆయన వీటి వివరాలను తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని స్థానిక జీజీ కాలేజీ గ్రౌండ్స్‌లో 21న జరిగే మహోత్సవాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో సుమారు 150 స్టాల్స్ ఏర్పాటుచేయనున్నట్టు వెల్లడించారు. తెలంగాణతో పాటు, ఇతర రాష్ట్రాల రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ఈ రైతు మహోత్సవ ప్రదర్శనలో ఉంచనున్నట్టు వెల్లడించారు.

# వేరుశనగ కొనుగోళ్లలో దళారుల హావా

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**రాష్ట్రంలో రైతులు కష్టించి పండించిన వేరుశనగ పంట దళారుల పాలవుతోంది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి స్టాక్ చేసుకున్న కొందరు వ్యాపారులు తిరిగి వారి పేరిటే దర్జాగా పంటను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వేరుశనగ రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించేందుకు తెలంగాణ సర్కార్ నాఫెడ్ ద్వారా మార్క్ఫెడ్ను రంగంలోకి దించింది. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. క్వింటాల్కు రూ.6,783 కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో రైతుల కంటే ఎక్కువగా వ్యాపారులు వేరుశనగ అమ్ముకొని లాభపడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వేరుశనగ పంటను రైతుల పేరు మీద తిరిగి అమ్ముకుంటున్నారు. దాదాపు 90 శాతం మంది రైతులు వేరుశనగను మార్కెట్లో అమ్ముకోగా, ఆలస్యంగా సాగు చేసిన రైతులు మాత్రమే కొనుగోలు కేంద్రాలకు పంటను తెచ్చారు. క్వాలిటీ బాగా లేదని రైతులకు ధర తగ్గిస్తున్న కొనుగోలు కేంద్రం నిర్వహకులు, దళారులు తెస్తున్న వేరుశనగకు మాత్రం ఫుల్ రేట్ చెల్లిస్తున్నారనే అరోపణలు ఉన్నాయి.


# వేరుశనగ కొనుగోళ్లలో దళారుల హావా

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**రాష్ట్రంలో రైతులు కష్టించి పండించిన వేరుశనగ పంట దళారుల పాలవుతోంది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి స్టాక్ చేసుకున్న కొందరు వ్యాపారులు తిరిగి వారి పేరిటే దర్జాగా పంటను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వేరుశనగ రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించేందుకు తెలంగాణ సర్కార్ నాఫెడ్ ద్వారా మార్క్ఫెడ్ను రంగంలోకి దించింది. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. క్వింటాల్కు రూ.6,783 కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో రైతుల కంటే ఎక్కువగా వ్యాపారులు వేరుశనగ అమ్ముకొని లాభపడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వేరుశనగ పంటను రైతుల పేరు మీద తిరిగి అమ్ముకుంటున్నారు.


# ఓపెన్ కేటగిరీలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్

## టాప్ 20లో ఆరు ర్యాంకులు నారాయణకే సొంతం



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన జెఇఇమెయిన్- 2025 ఫలితాలలో టాప్ ర్యాంకులతో నారాయణ విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 9 వంటి 10లోపు 2 అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూరనారాయణ, పి శరణినారాయణ, రమా నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో బణి బ్రత మాజీ 1వ ర్యాంకు, టి శివేన్ వికాస్ 9వ ర్యాంక్, సౌరవ్ 12వ ర్యాంక్, ఆర్చిస్మాన్ నంది 13వ ర్యాంక్, సన్నధ్య షరాఫ్ 19వ ర్యాంక్, ఆయుష్ సింఘాల్ 20వ ర్యాంక్ కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 9, 12, 13, 19, 20, 21, 22, 24, 25, 26, 36, 36, 45, 47, 59, 60, 67, 67, 80, 81, 84, 86, 87, 95 25 25 1000 5 165 ర్యాంకులతో నారాయణ విజయప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించినట్లు తెలిపారు. ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 2, 2, 2, 4, 4, 7, 7, 7, 7, 9, 9, 10 వంటి 10 లోపు 13 ర్యాంకులతో పాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100 లోపు 94 ర్యాంకులు, 1000 లోపు 750 ర్యాంకులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమా నారాయణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాల్లో ఓపెన్ కేటగిరీలో 3 సార్లు (2020, 2021, 2025) అలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ కమిట్‌మెంట్‌కి ఈ రికార్డులే నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన వారు 24 మంది ఉండగా, వారిలో 8 మంది (33శాతం) నారాయణ విద్యార్థులు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ జేఈఈ మెయిన్ కలలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, పోటీరారని మరోసారి నిరూపించామన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 14.75 లక్షల మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్ష రాయగా, వారిలో సామాజిక వర్గాల వారీగా, రిజర్వేషన్లకు అనుగుణంగా కేవలం 2.50 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత కల్పిస్తారని తెలిపారు. ఈ పరీక్షా ఫలితాలలో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. మరో డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 300/300 మార్కులు సాధించిన విద్యార్థులు వారిలో ఒకరు తెలుగు రాష్ట్రాలకు చెందిన నారాయణ విద్యార్థి కావటం ఎంతో గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, చండీగఢ్, తమిళనాడు, గుజరాత్, వెస్ట్ బెంగాల్, ఉత్తరప్రదేశ్) నారాయణ విద్యార్థులే టాపర్స్‌గా నిలవటం నారాయణ ఘనతకు నిదర్శనంగా పేర్కొన్నారు

### చేనేత చీరెలో మెరవనున్న అందగత్తెలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19: చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మిస్ వరల్డ్ పోటీదారులు చేనేత వస్త్రాలు ధరించేలా ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలలో చేనేత థీమ్ ప్రత్యేకంగా నిలువనున్నట్లు సమాచారం.

20-04pg10exHMNWJQER.qxd:20-04pg10exHMNWJQER.qxd 1/1/02 8:39 AM Page 1



# ఆరెంజ్ ఆర్మీకి కఠిన పరీక్ష

## 7 మ్యాచ్‌లకే సీన్ రివర్స్
## ప్లే ఆఫ్స్‌కు పెరిగిన గ్యాప్
## హ్యాట్రిక్ ఫెల్యూర్స్‌తో సన్‌రైజర్స్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025, 18వ సీజనులో ఇకపై హైదరాబాద్ జట్టు కఠినమైన మ్యాచ్‌లను ఎదుర్కోనుంది. మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే మొత్తంగా ఏడు మ్యాచ్‌ల విజయంతో సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్స్ బర్త్‌కి ఢోకా లేనట్లే. ఇప్పటి వరకూ ఏడు మ్యాచ్‌లు ఆడిన సన్ రైజర్స్ వాటిలో కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ ప్రస్తుత ఐపీఎల్‌లో హ్యాట్రిక్ ఓటములను చవిచూడటంతో పేల వమైన నికర రన్ రేట్ 1.217తో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది.

దీంతో హైదరాబాద్ ప్లే ఆఫ్ ఆశలు సజీవంగా ఉన్నా మిగతా మ్యాచ్‌ల పరిస్థితి చూస్తే కఠిన పరీక్ష తప్పదు. కనీసం మిగిలిన ఐదు మ్యాచ్‌లలో విజయాలు సన్‌రైజర్స్‌కు అవసరం. మొత్తంగా ఆరు గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి నట్లే. అయితే, మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే 7 విజయాలతో బర్త్‌కి ఢోకా లేనట్లే. మూడు కంటే ఎక్కువ ఓటములు ఎదురైతే మాత్రం బ్యాగ్‌లు సర్దుకోవాల్సిందే. సన్ రైజర్స్ హైదరాబాద్ తమ మిగిలిన 5 లీగ్ మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే, 18 పాయింట్లతో ఈసీజన్‌ను ముగిస్తుంది. ప్లే ఆఫ్ స్థానాన్ని దక్కిం చుకోవాలంటే ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచే అవకాశాలు ఉంటాయి. మొత్తంగా 6మ్యాచ్‌లను గెలవ డం ద్వారా సీజన్‌ను 16 పాయింట్లతో ముగిస్తుంది. దీంతో అర్హత సాధించడానికి బలమైన అవకాశం లభిస్తుంది. అదే 14 పాయింట్లు సాధిస్తే సన్ రైజర్స విధి నెట్ రన్ రేట్‌తో పాటు, ఇతర జట్లపై ఆధారపడి ఉంటుంది. టాప్ 4లోకి ప్రవేశించాలనే హైదరాబాద్ ఆశలు నిజం కావాలంటే, ప్రస్తుత నెట్ రన్ రేట్ 1.217 ను మెరుగుపరచడం కీలకం. ఆరెంజ ఆర్మీ మిగిలిన మ్యాచ్‌లలో ఆధిపత్యం చెలాయించి 12 పాయింట్లతో సీజన్ ముగించినా, నెట్ రన్ రేట్ బాగుంటే మాత్రం హైదరాబాద్ జట్టు సేఫ్ జోన్‌లో ఉన్నట్లే. ఇప్పటి నుంచి హైదరాబాద్ మూడు మ్యాచ్‌ల కంటే ఎక్కువ ఓడిపోతే ప్లే ఆఫ్ పోటీ నుంచి తప్పుకుంటారు. అత్యంత పోటీతత్వం ఉన్న ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అర్హత సాధించడానికి 10 పాయింట్లు సరిపోవు. సన్ రైజర్స్ జట్టు ఢిల్లీ క్యాపిటల్, కోల్‌కత్తా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ జట్లకు సొంత మైదానంలో ఆతిథ్యం ఇవ్వనుంది. ఇవన్నీ గెలవాల్సిన మ్యాచ్‌లే.

రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడి యంలో కావ్యమారన్ స్టాండ్స్‌లోఉండటం వల్ల జట్టులో ధైర్యం, ప్రదర్శన పెరుగుతుందని అశించినా, లాభం లేకపోయింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్‌లతో జరిగే కఠినమైన మ్యాచ్‌లు సన్ రైజర్స్ బ్యాటింగ్ లోతును పరీక్షి స్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వీటిలో రెండింటిలో గెలిస్తే ఈక్వేషన్ మారిపోతుంది. పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ వంటి స్టార్ ప్లేయర్లతోపాటు కీలకమైన భారత ఆటగాళ్ళు మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు ఇస్తేనే వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటాయి.

## ఉప్పల్ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగింపు


**హైదరాబాద్ (ఉప్పల్), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సిఏకు అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించారు. గతంలో హెచ్‌సిఏ అధ్యక్షునిగా అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవాలని నిర్ణయించడంతో హెచ్‌సిఏకు అనుబంధంగా ఉన్న లార్డ్స్ క్రికెట్ క్లబ్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను అంబుడ్స్‌మన్ విచారణ జరిపింది. ఈ సందర్భంగా తన పేరును తానే పెట్టుకోవాలన్న నిర్ణయం చెల్లదని అంబుడ్స్‌మెన్ తెలిపింది. ఈ నిర్ణయంలో విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయని అంబుడ్స్‌మెన్ తీర్పు ఇచ్చింది. వెంటనే నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సిఏను అదేశిసించింది. టిక్కెట్లపై ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండోద్దని అంబుడ్స్‌మన్ తేల్చి చెప్పింది. ఉప్పల్ స్టేడియంలో నార్త్ పెవిలియన్ టెర్రస్ స్టాండ్‌కు గతంలో మహ్మద్ అజారుద్దీన్ పేరు పెట్టారు. 2019లో హెచ్‌సిఏ అధ్యక్షునిగా ఉన్న సమయంలో తన పేరుతో స్టాండ్ నిర్మించారు. డిసెంబర్ 7వ తేది 2019లో మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రారంభించారు.

## ఇండియన్ ఉమెన్ లీగ్‌లో.. ఛాంపియన్‌గా ఈస్ట్ బెంగాల్ క్లబ్

**న్యూఢిల్లీ:** అఖిల బారత ఫుట్‌బాల్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ ఉమెన్ లీగ్ (ఐడబ్ల్యూఎల్)-2024-2025 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టు తొలిసారి ఛాంపియన్‌గా అవతరించింది. ఈస్ బెంగాల్ జట్టుకు తొలిసారి టైటిల్ దక్కడంలో తెలంగాణ అమ్మాయి గగులోతు సౌమ్య కీలక పాత్ర పోసించింది. మిడ్‌ఫిల్డర్ పొజిషన్‌లో సౌమ్య మొత్తం 9 గోల్స్ సాధించి, 2024-25 సీజన్‌లోనే అత్యధిక గోల్స్ చేసిన ప్లేయర్ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఈస్ట్ బెంగాల్‌కు చెందిన ఫాజిలా ఇక్వాపుట్ (ఉగాండా) 24 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా, ఈస్ట్ బెంగాల్‌కే చెందిన ఎల్షాదాయ్ అచెమ్‌ఫోంగ్ (ఘనా) 10 గోల్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో విదేశీ క్రీడాకారిణులు ఉన్నారు. కాగా ఈ ఏడాది జనవరి 10వ తేదీన మొదలైన ఈ ఉమెన్ లీగ్ ఈ నెల 18తో ముగిసింది. మొత్తం ఇందులో ఎనిమిది జట్లు డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్దతిలో ఒక్కో జట్టుతో రెండు సార్లు చొప్పున తలపడ్డాయి. ఈ నేపథ్యంలో ఈస్ట్ బెంగాల్ జట్టు నిర్ణీత 14 మ్యాచ్‌లు ఆడి 37 పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.